RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 45 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, జూన్, 2, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## జూన్ 5న రాష్ట్ర కేబినెట్ భేటీ..!

### కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సీఎం రేవంత్ రెడ్డి కీలక సమీక్ష




హైదరాబాద్, జూన్,1, తెలంగాణ పత్రిక: రాష్ట్రానికి సంబం ధించిన పలు కీలక అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారి ంచారు. బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో ఆయన వివిధ శాఖల పనితీరును, ప్రభుత్వ పథకాల అమలును సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సమావేశంలోనే, జూన్ 5వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కేబినెట్ భేటీలో పలు ముఖ్యమైన అంశాలు చర్చకు రానున్నాయి.

## నేటి నుంచి అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్‌తో

# రిజిస్ట్రేషన్‌లు

### - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, జూన్,1,తెలంగాణ పత్రిక: రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం తోపాటు కృత్రిమ మేధ (ఏఐ) సేవలను ఉపయోగించుకొని ప్రజలకు మరింత సులువైన సమర్ధవంతమైన సేవలను అందించబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను ఇప్పటివరకు ప్రయోగాత్మకంగా రెండు విడతల్లో 47చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలుచేయగా తాజాగా జూన్ 2వ తేదీ నుంచి మిగిలిన 97 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్టాంప్స్‌రిజిస్ట్రేషన్ అధికా రులతో నేడు ఆయన సమీక్షించారు. ఈ సందర్భ ంగా మంత్రి మాట్లాడుతూ ఆస్తుల క్రయ విక్రయదా రులకు సమయం ఆదా అయ్యేలా పారదర్శకంగా అవినీతి రహితంగా మెరుగైన సేవలు అందించే దుకుచేపట్టిన స్లాట్ బుకింగ్ విధానంవల్లతాము అనుకున్న విధంగానే సత్ఫలితాలు వచ్చాయని, 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు.



## వైద్యుడి సలహాతో కొన్నిరోజులు తీసుకున్నా..

### - గతేడాది విస్తృతంగా డ్రగ్స్ వాడారన్న వార్తలను ఖండించిన మస్క్


ఢిల్లీ: 2024 ఎన్నికల ప్రచార సమయంలో తాను కీటమైన్‌తో పాటు ఇతర మత్తుపదార్థాలు విస్తృతంగా ఉపయోగించాన ంటూ వచ్చిన వార్తలను ప్రముఖ వ్యాపారవేత్త ఎలాన్ మస్క్ తీవ్రంగా ఖండించారు. ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సలహాదారుగా వ్యవహరించిన ఎలాన్ మస్క్, శక్తివంతమైన అనస్థీషియా డ్రగ్ అయిన కీటమైన్‌ను అధిక మోతాదులో తీసుకో వడంవల్ల మూత్రాశయ సమస్యలతో బాధపడుతున్నారని శు క్రవారం 'న్యూయార్క్ టైమ్స్' ఒక కథనాన్ని ప్రచురించింది.

## అస్సాంలో భారీ వర్షాలు ఎనిమిది మంది మృతి..



అస్సాం: అస్సాంలో భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. వరదలు, కొండ చరియలు విరిగిపడటం వలన ఎనిమి ది మంది ప్రాణాలు కోల్పోయా రని అధికారులు ఆదివారం ధృవీకరిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు, రైలు సేవలకు అంతరాయం కలిగింది. ఈ వరదల కారణంగా 15కి పైగా జిల్లా ల్లో 78,000 మందికి పైగా ప్రజలు ప్రభావితమయ్యారు. బ్రహ్మపుత్ర, బరాక్ సహా పది ప్రధాన నదులు ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నా యని కేంద్ర జల సంఘం హెచ్చరికలు జారి చేసింది. ఈ మేరకు రాష్ట్రానికి 'ఆరెంజ్ బులెటిన్' జారీ చేసింది.

## తిరుమల శ్రీవారిమెట్టు మార్గంలో చిరుత కలకలం..!



తిరుమల: ఆదివారం ( జూన్ 1 ) తిరుమల శ్రీవారిమెట్టు మార్గంలో చిరుత సంచారం కలకలం రేపింది... శ్రీవారిమెట్టు మార్గంలోని 500వ మెట్టు దగ్గర పొదల్లో సేదతీరుతూ కనిపించింది చిరుత. దీంతో నడకమార్గంలో వెళుతున్న భక్తులు భయ భ్రాంతులకు లోనయ్యారు. చిరుత సంచారం గురించి సెక్యూరిటీకి సమాచారం అందించారు భక్తులు. ఘటనాస్థలికి చేరుకున్న సెక్యూరిటీ సిబ్బం ది సైరన్ మోతతో చిరుతను తరిమేశారు. శ్రీవారిమెట్టు సెక్యూరిటీ చెక్ పాయింట్ దగ్గర అరగంట పాటు భక్తులను నిలిపేశారు అధికారు లు. అరగంట శ్రమించిన సెక్యూరిటీ సిబ్బంది సైరన్ మోతతో చిరుతను తరిమేసారు. అనంత రం భక్తులను బృందాలుగా పంపుతున్నారు అధికా రులు. వేసవి సెలవులు ముగిసే సమయం దగ్గర పడటంతో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది.

## కొత్త వేరియంట్ల తీవ్రత తక్కువే

### *ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8.1 సబ్ వేరియంట్లను పర్యవేక్షణలో ఉంచిన డబ్ల్యూహెచ్ఓ*

ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ వ్యాప్తి మళ్లీ పెరుగుతు న్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హెచ్ఓ) ఇటీవల స్పందించింది. ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8.1 సబ్ వేరియంట్లను 'పర్యవేక్షణలో ఉన్న వేరియంట్లు'గా వర్గీకరించినట్లు డబ్ల్యూహెచ్ఓ మే 23న ఒక ప్రకటనలో పేర్కొంది. పలు దేశాల్లో వేగంగా వ్యాప్తి చెందుతున్న ఎన్‌బీ.1.8.1 వేరియంట్ కారణంగా ఇన్ఫెక్షన్లు, ఆసుపత్రుల్లో చేరేవారి సంఖ్య ఏకకాలంలో పెరుగుతున్నప్పటికీ, ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఇతర వేరియంట్లతో పోలిస్తే ఇది తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తుందనడానికి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. ఇప్పటికే ఆమోదం పొందిన కొవిడ్ వ్యాక్సిన్లు ఈ కొత్త వేరియంట్ లక్షణాలను, ప్రభావాన్ని తగ్గిం చడంలో సమర్థవంతంగా పనిచేస్తాయని భావిస్తున్నట్లు డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. మరోవైపు, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) వెల్లడించిన సమాచారం ప్రకారం, దేశంలోని పశ్చిమ, దక్షిణ ప్రాంతాల్లో జరిపిన జీనోమ్ సీక్వెన్సింగ్ నమూనాల ద్వారా ఈ కొత్త వేరియంట్లు ఒమిక్రాన్ జాతికి చెందిన ఉప రకాలుగా నిర్ధారణ అయ్యాయి. 2022లో ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ వేగంగా వ్యాప్తి చెందడానికి ఒమిక్రాన్ వేరియంటే కారణమన్న సంగతి తెలిసిందే.

## జూన్ నెలాఖరులో పంచాయతీ

# ఎన్నికల షెడ్యూల్..!




### - జులైలో పది రోజుల గ్యాప్‌లో అన్ని ఎలక్షన్స్ పూర్తి చేసేలా ప్రభుత్వం ఏర్పాట్లు
### - బీసీ డెడికేటెడ్ కమిషన్ రికమండ్ చేసిన రిజర్వేషన్ల ప్రకారం ముందుకు
### - వచ్చే నెల మొదటి వారంలో కేబినెట్ భేటీలో తుది నిర్ణయం

హైదరాబాద్, జూన్,1,తెలంగాణ పత్రిక: రాష్ట్రంలో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి జూన్ నెలాఖరులో షెడ్యూల్ ప్రకటిం చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టు తెలిసింది. అయితే, ఈ రెండు ఎన్నికలను కూడా పది రోజుల గ్యాప్ లోనే పూర్తిచేయా లని భావిస్తున్నది. ఒకవేళ సర్పంచ్ ఎన్నికలు ముందు జరిగితే.. ఆ తర్వాత పది రోజుల్లో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించను న్నారు. లేదంటే ఎంపీటీసీ తర్వాత సర్పంచ్ ఎన్నికలు చేపట్టనున్నారు. ఎంపీటీసీ ఎన్నికలు పార్టీ గుర్తులతో జరగనుండగా, సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు. గతంలో కాం గ్రెస్ ప్రభుత్వం ముందుగా ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించి, ఆ తర్వాత సర్ప ంచ్ ఎన్నికలకు వెళ్లిన సంప్రదాయాన్ని ఈ సారి కూడా పాటించాలని భావిస్తోంది.

అయితే, ముందుగా ఎంపీటీసీ ఎన్నికలు జరిగితే.. ఏ పార్టీ ఎన్ని స్థానాలు గెలుచుకుం దో తెలు స్తుంది. మిశ్రమ ఫలితాలు వస్తే అధి కార పార్టీకి ఇబ్బందిగా మారి, సర్పం చ్ ఎన్నికలపై ప్రభావం చూపే అవకా శం ఉంది. ఈ విషయంపై కొందరు ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేస్తుండగా.. అధికారులు మాత్రం ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వ హించడానికి సమ్మతి తెలుపుతున్నారు.

ఈ నేపథ్యంలో, జూన్ చివరి నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించి, జులైలో పూర్తి చేసేందు కు ఏర్పా ట్లు జరుగుతున్నాయి.

జూన్ మొదటి వారంలో రాష్ట్ర కేబినెట్? సమావేశం జరగనున్నట్టు తెలిసింది. ఈ సమా వేశంలోనే రిజర్వేషన్లకు సంబంధించి బీసీ డెడికేటెడ్? కమిషన్? రిపోర్ట్ కు ఆమో దం తెలపనున్నట్టు సమాచారం. ఈ సందర్భ ంగానే ఎన్నికల నిర్వహ ణపై చర్చించి, నిర్ణ యం తీసుకో నున్నట్టు తెలుస్తోంది.

## గురుకుల కార్యదర్శిని సస్పెండ్ చేయాలి..!



### - దళిత విద్యార్థులను అవమానించిన గురుకుల కార్యదర్శి అలుగు వర్షిణిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలి
### - డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 01 (తెలంగాణ పత్రిక): దళిత విద్యార్థులు పాష్ (క్లాస్) సొసైటి నుండి రాలేదని.. వారు ఉపయోగించే బాత్ రూమ్ లను (విద్యార్థులే) పిల్లలే క్లినింగ్ చేసుకొవాలని అవమానపరిచి, తన అగ్రకుల స్వభావాన్ని చాటిన గురుకుల కార్యదర్శి అలుగు వర్షిణిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదివారం దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం అయన దుబ్బాకలో మాట్లాడుతూ ఇటివల ప్రిన్సిపాల్ ల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థుల ను కులం పేరుతో అవమానపర్చ డమే కాకుండా.. బానిసల కంటే హీనంగా అవమా నపర్చడం తగదన్నారు. తన క్లీనింగ్ ఆదేశాలను ప్రశ్నించే తల్లిదండ్రులు, పిల్లలపై చర్యలు తీసుకొవాలని హూకుం జారిచేయడం సిగ్గు చేటన్నారు. ముందుగా తన కార్యాలయంలో తన బాత్ రూమ్ లను క్లిన్ చేసుకొని ఆదర్శంగా నిలవాలన్నారు. తన వాఖ్యాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే గురుకుల బోధనలో, అహరంలో నాణ్యత కరువైనదన్నారు. దళిత విద్యార్థులను అవమాన పరిచిన కార్యదర్శి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు లేరనే సాకుతో 12 గురుకుల కళాశాలలను మూసి వేయడాన్ని ఉ పసంహరించు కొవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర నాయ కులు దుబాషి సంజీవ్, స్వామి, సిద్దిపేట జిల్లా డిబిఎఫ్ ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టర్కీలో పోలీసుల అదుపులో భారత యూట్యూబర్..!

### - టర్కీ మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసిన భారతీయ యూట్యూబర్
### - 'మాలిక్ స్వాష్‌బక్లర్' పేరుతో వీడియోలు పోస్ట్ చేసిన మాలిక్ ఎస్‌డీ ఖాన్

టర్కీ మహిళలను కించపరుస్తూ, వారిపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినందుకు గాను ఓ భారతీయ కంటెంట్ క్రియేటర్‌ను టర్కీ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తో ంది.'మాలిక్ స్వాష్‌బక్లర్' పేరుతో తన యూ ట్యూబ్ ఛానెల్‌లో వీడియోలు పోస్ట్ చేసే మా లిక్ ఎస్‌డీ ఖాన్ అనే యువకుడు తన వ్యాఖ్య లతో చిక్కుల్లో పడ్డాడు. స్థానిక మహిళలను ఉద్దేశించి అతడు చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపడంతో ఈ పరిణామం చోటు చేసుకుంది. మాలిక్ తన యూట్యూబ్ ఛానెల్ లో పోస్ట్ చేసిన కొన్ని వీడియోలలో టర్కీ మహిళల పట్ల లైంగికంగఅసభ్యకరమైన భాష ను ఉపయోగించాడు. హిందీలో మాట్లాడుతు న్నందున స్థానికులకు తన మాటలు అర్థం కావని భావించిన మాలిక్, మహిళలను ఉ ద్దేశించి అత్యాచార బెదిరింపులకు కూడా పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. ఈ వివాదం ముదరడంతో మాలిక్ తన యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను తొలగించినప్పటికీ, అతడు మాట్లాడిన వీడియోలకు సంబంధిం చిన కొన్ని క్లిప్‌లు సోషల్ మీడియాలో ఇప్ప టికే వైరల్ అవుతున్నాయి. ఒక వీడియో క్లిప్ లో,మాలిక్ ఒక మహిళను ఉద్దేశించి "మాల్" (అభ్యంతరకరమైన పదం) అని వ్యాఖ్యానిం చడం కనిపించింది. మరో వీడియోలో, తన టర్కిష్ గైడ్‌పై రాత్రి సమయంలో లైంగిక దాడి చేయాలా అని ప్రేక్షకులను అడగడం గమనార్హం. ఇంకో వీడియోలో, మాలిక్ ఒక టర్కీ దుకాణంలోకి ప్రవేశించి,అక్కడ భారతీ య జెండా ఎందుకు ప్రదర్శించడం లేదని ప్రశ్నిస్తూ, దుకాణదారుడిపై అసభ్య పదజాల ంతో దూషణలకు దిగినట్లు తెలుస్తోంది. మాలిక్ హిందీలో మాట్లాడినప్పటికీ, ఆ భాష అర్థమైన కొందరు టర్కీ సోషల్ మీడియా వినియోగదారులు ఈ వీడియోలను గుర్తించి, వాటిపై ఫిర్యాదు చేశారు. దీంతో నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ ఫిర్యా దుల నేపథ్యంలో, 'టర్కీ టుడే' అనే స్థానిక మీడియా కథనం ప్రకారం, టర్కీ పోలీసులు మాలిక్ స్వాష్‌బక్లర్‌ను నిర్బంధించారు. అయితే, ఈ యూట్యూబర్ అరెస్ట్‌కు సంబంధించి గానీ, దర్యాప్తు వివరాలపై గానీ టర్కీ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

# ఘనంగా గురుశిష్యుల ఆత్మీయ సమ్మేళనం




రాయికల్ జూన్ 01(తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో 2001%-%02 లో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పట్టణ కేంద్రంలోని ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్ లో గురు శిష్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ,మీలాంటి ప్రతిభావంతుల్ని మళ్లీ చూడడం ఎంతో గర్వంగా ఉందని,మీరు వేర్వేరు రంగాల్లో ఎదిగి, మన బడికి గౌరవం తీసుకొచ్చారని, మిమ్మల్ని చూసి జూనియర్లు స్ఫూర్తి పొందుతున్నారని, సమాజ సేవ చేయాలని, తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత భావం కలిగి ఉండాలని, మీ విజయానికి మూలం తల్లిదండ్రులేనని, వారి వృద్ధాప్యంలో ప్రేమ,శ్రద్ధ అవసరమని,వారిని చూసుకోవడం మన ధర్మం అని,ఇలాంటి సమ్మేళనాల ద్వారా గురు శిష్య బంధం బలపడుతుందని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలో గడిపినటువంటి మధురస్మృతులను గుర్తు చేసుకుంటూ,ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ప్రగతి కరస్పాండెంట్ బాలె జయశ్రీ, ఉపాధ్యాయులు రాజేశం, నర్సయ్య, ,సత్యనారాయణ,పురుషోత్తం, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు దొంతి సతీష్,పొన్నం శ్రీకాంత్, తాటిపాముల రాజశేఖర్, పాలడుగు రంజిత్ ,గట్టు నరేష్,నీలి రమేష్, ఇందూరి రంజిత్ , రఘు ,జీవన్,అజయ్ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరుతున్న పేదవాడి సొంతింటి కల..

**- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు..- జమ్మికుంటలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేసిన ప్రణవ్.- పదేళ్ల నిరీక్షణ తర్వాత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పట్టాలు.**





హుజురాబాద్ జూన్ 01(తెలంగాణ పత్రిక)పదేళ్ల నిరీక్షణ తర్వాత ఇందిరమ్మ ఇళపట్టాలు పేదలకు పంచుతుంటే వారి నుండి అనూహ్య స్పందన వస్తుందని,పేదవారి సొంతింటి కల గతంలో కాంగ్రెస్ పార్టీతో సాధ్యమైందని మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేరుస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున జమ్మికుంట పట్టణ పరిధిలోని 24,19,1,2 వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల పట్టా పంపిణీ కార్యక్రమం ఆయన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.లబ్ధిదారులకు పట్టాలు ఇస్తున్న క్రమంలో వారు కొంత భావో ద్వేగానికి లోనయ్యారు.పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో ఒక్క ఇంటిని కూడా ఇవ్వలేదని,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు మాత్రమే సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని,మళ్ళీ పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని,చేసేదే చెప్తుందని సోషల్ మీడియాలో గొప్పలు చెప్పుకునే నాయకులు నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఎందుకు ఇవ్వలేదో సమా ధానం చెప్పాలని డిమాండ్ చేశారు.విడతల అర్హుడైన ప్రతి లబ్ధిదారులకు పథకాలు అందజేస్తామని,రేషన్ కార్డులు,ఉచిత విద్యుత్,సన్న బియ్యం,ఉచిత బస్ రవాణా సౌకర్యం సంక్షేమ పథకాలు ప్రజాదరణ పొందాయని అన్నారు.ఈ కార్యక్రమంలో దేశిని కోటి, సాయిని రవి, బొంగోనీ వీరన్న, పొన్నగంటి మల్లయ్య, జమ్మికుంట పట్టణ,మండల,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఇటికేపల్లి లో గౌతమ బుద్ధుని విగ్రహావిష్కరణ

## గౌతమ బుద్ధుని పంచ సూత్రాలు పాటించాలి



తెలంగాణ పత్రిక జూన్ 01 రాయికోడ్ :గౌతమ బుద్ధుడు బోధించిన పంచ శిల సూత్రాలను పాటించాలని ఉపాధ్యాయులు సహజ కవి రామచందర్ భీమ్ వంశీ ,జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రామారావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఇటికేపల్లి గ్రామంలో ముందుగా బౌద్ధ బిక్షులు భిక్షు సంఘపాల్ బంతే గారిచే గౌతమ బుద్ధుని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.... గౌతమ బుద్ధుడు ప్రబోధించినటువంటి ఐదు పంచ సూత్రాలను మానవ జీవితంలో తప్పనిసరిగా పాటించాలన్నారు. మనుషులు అబద్ధాలు ఆడకూడదు, నేరాలకు పాల్పడకూడదు,వ్యభిచారం చేయకూడదు ,మద్యపానాన్ని సేవించకూడదు, ఇతరుల పట్ల దయాగుణం కలిగి ఉండాలని అన్నారు. మనుషులలో పై లక్షణాలు ఆలంబించకపోవడం వలన సమాజంలో అత్యాచారాలు, మానభంగాలు ,దొంగతనాలు, దోపిడీలు ,మోసాలు జరుగు తున్నాయని అన్నారు. ప్రతి ఒక్క మనిషిలో మార్పు రావాలి అన్నారు .మానవులు ప్రేమ బావా సంబంధాలు కలిగినప్పుడు సమాజంలో మార్పు వస్తుందన్నారు. రాబోయే భావితరాలకు ధనము, భూములు , డబ్బులు సంపాదించి ఇచ్చిన వారికి జ్ఞానము లేకపోతే వారి వద్ద ఎలాంటి ధనము నిలవకుండా పోతుంది అని అన్నారు. కుటుంబంలో వారి పిల్లలకు బుద్ధుడు బోధించిన పంచశీల సూత్రాలు తెలియజేసి సన్మార్గంలో నడిపించాలని అన్నారు. బుద్ధుడు స్థాపించిన బౌద్ధమతం ప్రపంచంలో ఎన్నో దేశాల్లో విస్తరించిది అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, మాజీ సర్పంచ్ రవీందర్, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ ఇమ్మయ్య, బౌద్ధ బిక్షు అనిల్, మాజీ ఎంపిటిసి పండరి, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ గౌని పెంటయ్య సంగారెడ్డి జిల్లా దళిత జర్నలిస్టుల నాయకుడు బాబురావు ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రాజు, మచ్చేందర్, పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలి

**- డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు బాకీ చంద్ర భాను**



గజ్వేల్ ప్రతినిధి, జూన్ 01,(తెలంగాణ పత్రిక): ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి జిల్లా కలెక్టర్లకు అధికారమిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బాకీ చంద్రబాను కొండపాక మండలంలోని దుద్దెడ గ్రామంలో విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూనే, మరోవైపు పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య కుదింపుకు ఉత్తర్వులు జారీ చేయడమేమిటని ప్రశ్నించారు. వేసవి కాలమంతా ఉపాధ్యాయులకు, అధికారులకు శిక్షణ, బడిబాట పేరుమీద అనేక కార్యక్రమాలు చేపడుతూనే మరొకవైపు పిల్లలు తక్కువగా ఉన్నారన్న ఉద్దేశంతో టీచర్లను వేరే పాఠశాలలకు సర్దుబాటు చేయడం ద్వారా ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలపై తీవ్రమైనప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక తరగతి గది ఉండాలని చాలా కాలంగా ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తలు, మేధావులు డిమాండ్ చేస్తున్నప్పటికీ, అందుకు భిన్నంగా విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను నియమించడం సరికాదన్నారు. సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా, పదిమంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు అదేవిధంగా 60 మంది విద్యార్థుల వరకు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండాలనడం పూర్తిగా అశాస్త్రీయం, అసంబద్ధమన్నారు. ఒకటి నుంచి 5వ తరగతులకు 18 సబ్జెక్టులు, 60 మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యా బోధన సరైన రీతిలో చేయగలుగుతారని ప్రశ్నించారు. ఈ చర్యలన్నీ ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేటుకు అప్పగించే విధానాలే తప్ప మరొకటి కాదన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తి 1:30 అనేది కేవలం ఉన్నత పాఠశాలకే పరిమితం చేయాలని, ప్రాథమిక పాఠశాలకు ఈ నియమం వర్తింపజేస్తే ప్రాథమిక విద్య పూర్తిగా నిర్వీర్యం అవుతుందన్నారు.ఉన్నత పాఠశాలలో కూడా సెక్షన్ ల వారిగా ఉపాధ్యాయుల సంఖ్య నిర్ణయించాలని, భాషా ఉపాధ్యాయులను కూడా విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా సెక్షన్ ల ప్రకారం చూడాలన్నారు. ఈ చర్యలతో పాటుగా అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చి, విద్యారంగానికి బడ్జెట్ పెంచి అవసరమైన మేరకు ఉపాధ్యాయుల నియామకం, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# అర్హులైన పేదవారికి దక్కని ఇందిరమ్మ ఇండ్లు..!

**- కాంగ్రెస్ పార్టీ నాయకుల పైరవీలతోనే ఇండ్ల మంజూరు..!!- ఇందిరమ్మ ఇండ్ల జాబితాను బహిరంగంగా ప్రకటించకపోవడంలో ఆంతర్యం ఏమిటి..? :బత్తుల శంకర్ బాబు, బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు**



హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 01 (తెలంగాణ పత్రిక)అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు దక్కలేదని కాంగ్రెస్ నాయకుల పైరవీలతోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని బిజెపి పట్టణ అధ్యక్షులు భక్తుల శంకర్ బాబు ఆరోపించారుహుస్నాబాద్ పట్టణంలోని రాజరాజేశ్వరీ ఫంక్షన్ హాల్ లో శంకర్ బాబు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 2000 దరఖాస్తులు రాగా, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కేవలం 144 మందికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేసి, హుస్నాబాద్ పట్టణానికి మొండిచేయి చూపారని, ఇచ్చిన దాంట్లో ఇండ్లు ఉన్న వారికి, ఆస్తులు, ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారికే మాత్రమే ఇండ్లు ఇచ్చారని, కాంగ్రెస్ నాయకుల పైరవీలతో, డబ్బులతో, కాంగ్రెస్ నాయకులకు సంబంధించిన బంధువులకు, మిత్రులకు మాత్రమే ఇండ్లు ఇచ్చారని, అర్హులైన ఏ ఒక్క పేదవాడికి ఇండ్లు రాలేదని అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని కే.బి. కాలనీలో 30 ఎండ్ల కిందట 200 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైతే ఆ ఇండ్లు శిథిలావస్థకు చేరి, కూలిపోయే పరిస్థితి ఉండే, గత ఎన్నికల్లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కాలనీని సందర్శించి, గెలిచినా తరువాత అందరికి ఇండ్లు ఇస్తానని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారు. కానీ నిన్న మంజూరైన ఇండ్లులో కేవలం 10 ఇండ్లు మాత్రం ఇచ్చి, మంత్రి ఇచ్చిన మాట తప్పారని, గత ఎమ్మెల్యే లాగే మంత్రి అబద్ధాలు చెబుతూ, ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన అన్నారు. అధికారులు ఇందిరమ్మ ఇళ్ల జాబితాను ఎందుకు బహిరంగంగా ప్రకటించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరైనా, లెక్క ప్రకారం హుస్నాబాద్ పట్టణానికి 437 ఇండ్లు రావాలి, కానీ 144 ఇండ్లు ఇచ్చి హుస్నాబాద్ పట్టణాన్ని విస్మరించి, పంగ నామం పెట్టారని విమర్శించారు. గత ఎమ్మెల్యే లాగే, మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ పట్టణంలోని పేద, మధ్యతరగతి ప్రజలను మోసం చేశారని తెలిపారు. ఒక్క మనిషి జీవితంలో ప్రధానమైన కోరిక, కళా ఇళ్లు కట్టుకోని, కుటుంబంతో సంతోషంగా జీవించడం, కానీ ఇందిరమ్మ ఇళ్లకు నిబంధనలను పెట్టి, కొత్త ఇండ్లు కొట్టుకుంటున్నాను సంబురం లేకుండా పేద ప్రజల కళను, కోరికను ప్రభుత్వం నిరుగారుస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిబంధనలు 400 చ. అడుగు – 600 చ. అడుగులో ఇండ్లు నిర్మిస్తేనే బిల్లు వస్తుంది, లేకపోతే జాబితా నుంచి ఇళ్లు తొలగిస్తామని లబ్ధిదారులను ప్రభుత్వం నిబంధనలు పెట్టి భయపెట్టి, ఇండ్లు కట్టించడం దేనికి సంకేతం అవుతుందని ప్రశ్నించారు. ఈ నిబంధన వల్ల ఉమ్మడి కుటుంబాలకు, ఇంట్లో 5 గురి కన్నా ఎక్కువగా ఉన్న ఇబ్బందులు తలెత్తి, ఇండ్లు కట్టికున్నామని సంతోషం వారిలో ఉండదన్నారు. నిబంధనలు సడలించి లబ్దిదారులకు నచ్చినట్లు కట్టుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే నిబంధనలను సడలించి, లబ్ధిదారుల జాబితాపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు పోలోరవీందర్, వరియోగులఅనంతస్వామి, బోడిగే వెంకటేష్, హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, కార్యదర్శి వేల్పుల నాగార్జున్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, ఉపాధ్యక్షులు వరికోలు నాగరాజు, కార్యదర్శులు విశ్వనాథుల యాదగిరి, గూళ్లపల్లి అరుణ్ కుమార్, బీజేపీ నాయకులు నంగునూరి బాలయ్య, వొద్దిరాల అశోక్, శివ, కిరణ్, నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటా..!

## కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



హుస్నాబాద్ ప్రతినిధి, జూన్ 01 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో గత జనవరి నెల 30న జాతీయ ఉపాధి హామీ పనులకు వెళ్లి మట్టి పెళ్లలు మీద పడి మరణించిన ఇరువురు కుటుంబాల కుటుంబ సభ్యులు యోగేశ్వర్, శ్రీకాంత్ ఆదివారం రోజున కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలవగా ఉపాధి హామీ కూలీలు అన్నోజి మమత, కందరపు స్వరూప మరణం తీవ్ర విచారకరమని అధైర్యపడవద్దని ఇరువురు కుటుంబాలకు నేను అండగా ఉంటానని తక్షణ సహాయం కింద ఒక్కో కుటుంబానికి రెండు లక్షలు మీ బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని కేంద్ర మంత్రి తెలిపారు మరియు కేంద్ర ప్రభుత్వం ద్వారా రావలసిన అన్ని విషయాలలో నేను అండగా ఉండి మీ కుటుంబాల ప్రయోజనాల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, గోవర్ధనగిరి మాజీ సర్పంచ్ పీచర రాములు, అక్కన్నపేట మండల పార్టీ అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి, హుస్నాబాద్ అసెంబ్లీ కో కన్వీనర్ వేణుగోపాలరావు, నునవత్ మోహన్ నాయక్ , పంగ సహదేవ రెడ్డి,పంగ శ్రీనివాస్ రెడ్డి లంబ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ కార్యదర్శిగా అందే అశోక్ ఏకగ్రీవ ఎన్నిక




చేర్యాల ప్రతినిధి, జూన్ 1 (తెలంగాణ పత్రిక):భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) చేర్యాల మండల 13వ మహాసభలు షాదీఖాన ఫంక్షన్ హాల్ లో జరుగగా ఈమహాసభలో సీపీఐ చేర్యాల మండల కార్యదర్శిగా అందె అశోక్ ను 2వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

సహాయ కార్యదర్శిలుగా కత్తుల భాస్కర్ రెడ్డి, రామగల్ల నరేష్, కోశాధికారిగా నంగి కనకయ్య, కార్యవర్గ సభ్యులుగా పొన్నబోయిన మమత, ఈరి భూమయ్య, పోషబోయిన పరమ శేఖర్, గూడెపు సుదర్శన్, ఆవుశర్ల కృష్ణ, బండారి సిద్ధయ్య, సత్తాల మహేష్, కర్రె ఆంజనేయులు, అరిగే కావ్య, బంగారు ప్రేమ్ కుమార్, పోన్నబోయిన శ్రీనివాస్, నంగి సత్తయ్య, కడుదూరి పుల్లారెడ్డి, దండబోయిన కనకయ్య, చిగుళ్ల నాగరాజు, బూర సీతారాములు, ఎగుర్ల ఎల్లయ్య, మనేపల్లి కిష్టయ్య, శెట్టె శ్రీకాంత్, ఇమ్మడి శ్రీనివాస్,బండారి నర్సయ్య, గజ్జల సురేందర్, చుంచు అశోక్, ఎండి యాసీన్, సిద్ధిరాం భద్రయ్య, మీనుగు బాలరాజు 28 మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని, 261 పాత నియోజకవర్గాన్ని పునరుద్ధరిం చాలని, చేర్యాల పట్టణంలో అగ్నిమాపక స్టేషన్ ఏర్పాటు చేయాలని, పలు స్థానిక సమస్యలపై సభలో తీర్మానం చేశారు. ఎన్నికకు కృషిచేసిన సిపిఐ సిద్దిపేట, జనగామ జిల్లా కార్యదర్శులు మంద పవన్, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, చేర్యాల ప్రాంత నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# వైరా లో ఆత్మీయ అభినందన సభ



తెలంగాణ పత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ /వైరా జూన్ 1 వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ అసిస్టెంట్ ఇంజనీర్స్ %ఒ% వర్క్ ఇన్స్పెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ బొగ్గుల వెంకటరామిరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ ఘనంగా నిర్వహించారు అభినందన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు గృహ నిర్మాణ సంస్థ యూనియన్ రాష్ట్ర నాయకులు ఉద్యోగులు రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి పాల్గొని పదవి విరమణ పొందిన బొగ్గుల వెంకటరామిరెడ్డి పద్మావతి దంపతులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ రాష్ట్ర యూనియన్ నాయకులు మాట్లాడుతూ గృహ నిర్మాణ సంస్థ లో బొగ్గుల వెంకటరామిరెడ్డి వర్క్ ఇన్స్పెక్టర్ గా అసిస్టెంట్ ఇంజనీర్ గా 41 సంవత్సరాల పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి గృహ నిర్మాణ శాఖ యూనియన్ కు పేదలకు సేవలు అందించటం అభినందనీయమని అన్నారు దాంతోపాటు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గువ్వా రవీందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరావు పొంగులేటి క్యాంప్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయులూరి వెంకటేశ్వర రెడ్డి పంచాయతీరాజ్ శాఖ ఎస్సీ వెంకట్ రెడ్డి %ంవ% కంది రవీందర్ రెడ్డి ఆర్ డ బ్ల్యూ ఎస్సీ శేఖర్ రెడ్డి యూనియన్ నాయకులు కే వెంకన్న లింగయ్య గౌడ్ భాస్కర్ రెడ్డి ఏపీ యూనియన్ నాయకులు లక్ష్మీనారాయణ కుమార్ రోశయ్య పోతురాజు శ్రీను చౌదరి ఆలీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్ర రాజశేఖర్ కట్ల రంగారావు శీలం వెంకట నర్సిరెడ్డి లైన్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ మురళి కృష్ణ లగడపాటి ప్రభాకర్ కట్టా కృష్ణార్జున రావు గృహ నిర్మాణ సంస్థ యూనియన్ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు

# సంపాదకీయం

## జిడిపి గొప్పలూ తిప్పలూ!

జపాన్‌ను వెనక్కు నెట్టేసి మన దేశం ప్రపంచ జిడిపిలో నాల్గవ స్థానానికి చేరిందని, రెండున్నర లేదా మూడు సంవత్సరాల్లో జర్మనీని కూడా పక్కనపెట్టి మూడవ స్థానానికి వెళతామని నీతి ఆయోగ్ సిఇవో బివిఆర్ సుబ్రమణ్యం చేసిన ప్రకటనకు మీడియాలో పెద్ద స్పందనే వచ్చింది. అనేక మంది సంతోషిస్తున్నారు. ఇదొక గొప్పా అని పెదవి విరిచేవారు కూడా ఉన్నారు. నూట నలభై కోట్ల జనాభాలో ఈ లెక్కల ఆల్జీబ్రా ఎంతమందికి అర్ధమవుతుంది? ”నేను చెప్పినట్లుగా మనది నాల్గవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ, నాలుగు లక్షల కోట్ల ఆర్థికం, ఇది నేను చెబుతున్న సమాచారం కాదు. ఐఎంఎఫ్ చెబుతున్నది, జపాన్ కంటే పెద్ద ఆర్థిక వ్యవస్థ” అని సుబ్రమణ్యం నీతి ఆయోగ్ పాలక మండలి పదవ సమావేశంలో ప్రకటించారు. మనం రూపొందించిన పథకం ప్రకారం జరిగితే రెండు, రెండున్నర, మూడు సంవత్సరాల్లో మనది మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందన్నారు. ఐఎంఎఫ్ ఏప్రిల్ 22 సమాచారం ప్రకారం వర్తమాన ధరల్లో సాధారణ (నామినల్) జిడిపి అమెరికా 30.51 లక్షల కోట్ల డాలర్లు, చైనా 19.23, జర్మనీ 4.74, భారత్ 4.19, జపాన్ 4.19, బ్రిటన్ 3.84, ఫ్రాన్సు 3.21, ఇటలీ 2.42, కెనడా 2.23, బ్రెజిల్ 2.13 లక్షల కోట్లతో మొదటి పది స్థానాల్లో ఉన్నాయి. 2025–26 నాటికి మన జిడిపి 4.187.017, జపాన్‌లో 4.186.431 బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. బొమ్మను పాలకులు ఎలాగూ చూపించారు, వారు మూసిపెట్టే బొరుసు ఎలా ఉ ందో చూడాలి కదా ! నరేంద్ర మోడీ అధికారానికి వచ్చిన తరువాత 2015లో 2.1 లక్షల కోట్ల డాలర్ల నుంచి 2025లో దేశ జిడిపి 4.3 లక్షల కోట్ల డాలర్లకు చేరినట్లు, ఇది 105 శాతం పెరుగుదల అని ఐఎంఎఫ్ కొద్ది నెలల క్రితం చెప్పింది. అదే సంస్థ తాజాగా విడుదల చేసిన అంచనాలో ఆ మొత్తాన్ని 4.187 లక్షల కోట్లకు తగ్గించింది. జపాన్ మొత్తం 4.186 గనుక దాన్ని పక్కన పెట్టి మనకు నాలుగో స్థానాన్ని ఇచ్చింది. తేడా ఎంత? 0.001 లక్షల కోట్లు. చెవులప్పగించే వారుంటే కాకమ్మ కతలు చెప్పేవారికి కొదవ ఏముంది. బిజెపి పెద్దలు 2025 నాటికి ఐదు లక్షల కోట్ల డాలర్లకు పెంచుతామని గొప్పలు చెప్పుకున్న అంశం ఇక్కడ గుర్తుకు తెచ్చుకోవాలి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంతటి అభివృద్ధిని ఏ ప్రభుత్వమూ సాధించలేదని కూడా బిజెపి ఐటి సెల్ మాలవీయ సెలవిచ్చారు. అలా ప్రచారం చేయటమే కదా ఆ పెద్దమనిషి ఉద్యోగం. వాస్తవం ఏమిటి, 2004లో మన్మోహన్ సింగ్ అధికారానికి వచ్చినపుడు జిడిపి 709 బిలియన్ డాలర్లు కాగా 2014 నాటికి అది 2030 బిలియన్లకు పెరిగింది. యుపిఏ పాలనా కాలంలో పెరుగుదల రేటు 186 శాతమని, 105 కంటే ఎక్కువని కాస్త నిజాయితీ ఉన్నవారు కూడా చెబుతారు. గతంలో ప్రధాని చెప్పిన కొన్ని అతిశయోక్తుల గురించి చెప్పుకుందాం. ”గత పదేళ్లలో జిడిపిని రెట్టింపు చేయటం అంకెలు కాదు, 25 కోట్ల మందిని దారిద్ర్యరేఖ దాటించి నూతన మధ్య తరగతిని సృష్టించాం. వారు కొత్త జీవితాన్ని ప్రారంభించారు, సచేతనంగా ఆర్థికవృద్ధికి తోడ్పడుతున్నారు”. ప్రధాని నోటి నుంచి జాలువారిన ఈ మాటలను చూసి నవ్వాలా ఏడవాలో తెలియటం లేదు. ఇరవై ఐదు కోట్ల మందిని దారిద్ర్య రేఖ నుంచి ఎగువకు లాగాం అంటూనే కనీసం ఆహారధాన్యాలు కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్న 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార భద్రతా పథకం కింద గోధుమలు, బియ్యం ఇస్తున్నామని, మరికొన్నేళ్లు ఇస్తామని ఒక ఘనతగా చెప్పుకుంటారు. ప్రపంచ ఆకలి సూచికలో తాజాగా 127లో 105వ దేశంగా ఉన్నాం. ఆకలి లేని (9.9), స్వల్ప (10 నుంచి 19.9), తీవ్రం (20 నుంచి 34.9), ఆందోళనకరం (35 నుంచి 49.9), అత్యంత ఆందోళనకరం (50 పైన) అనే ఐదు తరగతులుగా దేశాలను విభజిస్తే మన దేశం తీవ్ర తరగతిలో అంతకు ముందు, గత పదేళ్లుగా కూడా ఉంది. పదేళ్లలో జిడిపి రెట్టింపు అని ఇతర గొప్పలు కానీ పది సంవత్సరాల్లో (2014–2024) మన ఆకలి సూచిక స్కోరు 28.2 నుంచి 27.3కు మాత్రమే తగ్గింది. దీనిలో అంత అభివృద్ధి ఎందుకు రాలేదు? ఇదే కాలంలో పాకిస్తాన్ స్కోరు 29.6 నుంచి 27.9కి తగ్గింది. దీని గురించి చెబితే ఈ దేశంలో పుట్టీ, ఈ దేశంలో పెరిగీ, అన్నం తింటూ పక్క దేశాన్ని పొగుడుతున్నట్లు ఎదురు దాడి చేస్తారు. పాక్ ర్యాంకు మన తరువాత 109, ఆకలిని ఎవరు ఎక్కువగా తగ్గించినట్లు? గత పదేళ్లలో చైనా స్కోరు ఐదు కంటే తక్కువే ఉందన్న వాస్తవాన్ని చెబితే నానా యాగీ చేస్తారు. మోడీ సాధించిన విజయాలు మీకు పట్టవా అంటారు కొందరు. నిజమే 188 దేశాల జిడిపిలో మనల్ని నాల్గవ స్థానంలోకి తీసుకు వెళ్లినందుకు మోడీ ఘనత ఖాతాలో వేద్దాం. అదే తలసరి జిడిపిలో 136వ స్థానంలో ఉంచిన ఘనుడని కూడా కీర్తించాలా! తలసరి జిడిపి కూడా నిజానికి ఒక మైండ్ గేమ్ తప్ప మరొకటి కాదు. కొందరి దగ్గర సంపదలు పోగు పడటం అంటే ఆర్థిక అసమానతలు పెరుగుతున్నట్లే, మోడీ ఏలుబడిలో పెరిగినట్లు స్పష్టంగా తేలింది. గోచిపాతరాయుడు సంపద ఒక రూపాయి, 50,49 చొప్పున అంబానీ, అదానీల సంపదలు ఒక దగ్గర చేర్చి మూడుతో భాగిస్తే వచ్చే 33 గోచిపాతరాయుడి సంపద అంటే నవ్విపోతారు అసలు జిడిపి ని సాధారణ (నామినల్), పిపిపి (పవర్ పర్చేజింగ్ పారిటీ) పద్ధతుల్లో లెక్కిస్తున్నారు. రెండవదే వాస్తవానికి దగ్గరగా ఉంటుందన్నది కొందరి సమర్ధన. దాని ప్రకారం చూస్తే నరేంద్ర మోడీ అధికారానికి వచ్చే నాటికే మన దేశం సాధారణంలో పది, రెండవ లెక్కలో మూడవ స్థానంలో ఉంది. మోడీ గణం రెండవ లెక్కలను ఎందుకు చెప్పటం లేదు. ఎందుకంటే దేశాన్ని ఇప్పటికీ అదే స్థానంలోనే మోడీ ఉంచారు గనుక. ఐఎంఎఫ్ 2025 పిపిపి అంచనా ప్రకారం చైనా 42.72, అమెరికా 30.51, భారత్ 17.65 లక్షల కోట్ల డాలర్లతో మూడవదిగా, రష్యా నాలుగు, జపాన్ ఐదవదిగా ఉంది. 2027 తొలి ఆరు నెలల్లోనే సాధారణంలో 4.9 లక్షల కోట్ల డాలర్లతో జర్మనీని కూడా దాటించేస్తారని ఊదరగొడుతున్నారు. అవన్నీ గిడసబారిన దేశాలుగా మారుతున్నాయి. దున్నబోతే దూడల్లో మెయ్యబోతే ఆంబోతుల్లో అన్నట్లుగా చెప్పుకుంటే ఎలా? రానున్న కొద్ది సంవత్సరాల్లో మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నందుకు ఇప్పటి నుంచి సంబరాలు జరుపు కుంటున్న వారిని చూసి ఆర్థిక నిపుణుడు డి. ముత్తుకృష్ణన్ ఉత్సవాలు జరుపుకోవాల్సినంత ఘనత ఏమి సాధించామని 2024లోనే ప్రశ్నించారు. జిడిపిలో ఏ స్థానంలో ఉన్నామన్నది కాదు తలసరి రాబడిలో ప్రపంచంలో మనం 140వ స్థానంలో ఉన్నామని, మనకంటే 139 దేశాలు ముందున్నాయని గుర్తించాలని చెప్పారు (తాజాగా 136 గనుక 135 ముందున్నాయి). పిపిపి ప్రకారం చూసినా మన స్థానం 119 అని చెప్పారు. పదేళ్లలో మన జిడిపి 105 శాతం పెరిగిందని ఏ ఐఎంఎఫ్ చెప్పిందో అదే సంస్థ 2025 తలసరి జిడిపిలో 141వ స్థానం అని కూడా జోశ్యం చెప్పింది. దివాలా తీసిందని చెప్పిన శ్రీలంక 133, బంగ్లాదేశ్ 143, పాకిస్తాన్ 159, సీ జిన్‌పింగ్ ఏలుబడిలో కుప్పకూలి పోయిందని కొంత మంది చెప్పే చైనా 71వ స్థానంలో (తాజాగా 70) ఉందని కూడా ఐఎంఎఫ్ చెప్పింది. మన తలసరి రాబడి పది వేల డాలర్లకు చేరాలంటే కనీసం 30 సంవత్సరాలు కష్టపడి పని చేయాలని, దానికి అనుకూలమైన ఆర్థిక పరిస్థితులు ఉ ండాలని ముత్తుకృష్ణన్ చెప్పారు.

# తెరవే రెండవ జిల్లా మహాసభలు విజయవంతం

## ఆద్యకళను పరిరక్షించుకోవాలి



కామారెడ్డి, జూన్ 1,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా రెండవ మహాసభలను కర్షక్ బి.ఎడ్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా తెరవే అధ్యక్షులు సిరిసిల్ల గఫూర్ శిక్షక్ అధ్యక్షతన జరిగిన ఈ సభలకు ముఖ్యఅతిథిగా ఆద్యకళ వ్యవస్థాపకులు ఆచార్య జయధీర్ తిరుమలరావు,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి అతిథులుగా హాజరై ప్రసంగించడం జరిగింది. తెరవే రాష్ట్ర అధ్యక్షుడు కొండి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ భాష,సాహిత్యం,సంస్కృతుల పరిరక్షణ కోసం తెరవే నిరంతరం కృషి చేస్తున్నదని అందులో భాగంగానే ఆచార్య జయదీర్ తిరుమలరావు ఆధ్వర్యంలో ఆద్యకళ ను స్థాపించడం జరిగిందని తెలిపారు.గత ఐదు దశాబ్దాలుగా తిరుమల రావు అలుపెరుగకుండా ఆదివాసీ,గిరిజన,జానపద కళాఖండాలు,పనిముట్లు,సంగీత వాద్య పరికరాలను సేకరించి భావితరాలకు వారసత్వంగా అందించేందుకు జీవితకాలం శ్రమించారని తెలిపారు.అలాంటి ఆద్యకళకు శాశ్వతంగా మ్యూజియం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తే కొంతమంది విద్యార్థులను ఎగదోసి ఆద్యకల ను వ్యతిరేకిస్తున్నారని, దీనిని తెరవే తీవ్రంగా ఖండిస్తున్నది. ప్రభుత్వం,ప్రజాస్వామ్యవాదులు, కవులు,రచయితలు స్పందించి ఆద్యకళ ను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఆచార్య జయధీర్ తిరుమలరావు మాట్లాడుతూ తేరవే ఉద్యమ కాలం నుండి ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తుందని,మారుతున్న సామాజిక పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రణాళికలను రూపొందించుకుంటూ కార్యక్రమాల రూపకల్పన చేస్తూ ఆచరణలో ఉంచాలని సూచించారు.తేరవే నిబద్ధతతో పని చేస్తున్నందునే గతంలో తెరవేను నిషేధించాలని ప్రయత్నించారని తెరవే ఏనాడు వెనుకంజవేయ లేదని తెలిపారు. మారుతున్న దేశకాల పరిస్థితుల్లో కవులు,రచయితలు మౌనంగా ఉండడం ప్రమాదకరమని మరింత నిబద్ధతతో కవులు కలాలతో చైతన్య పరుస్తూ ముందుకు నడిపించాల్సిన అవసరం ఉ న్నదని తెలిపారు.తెరవే తన అస్తిత్వాన్ని కాపాడుకుంటూనే తెలంగాణ అస్తిత్వ,భాషా,సంస్కృతుల పరిరక్షణకు పూనుకోవాలని సూచించారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య స్థాపకురాలు విమలక్క మాట్లాడుతూ సరిహద్దుల ఆవల శత్రువులతో శాంతి చర్చలు జరుపుతున్న పాలకులు దేశంలో తమ బిడ్డలతో చర్చలు జరపడానికి మాత్రం విముఖంగా ఉ న్నారని తన బిడ్డలను తానే చంపుకునే స్థితికి దిగజారిందని దేశ సహజ వనరుల్ని,అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయటానికే ఆదివాసుల హక్కులను కాలరాస్తూ,మానవ హననానికి పూనుకున్నదని తెలిపింది.కవులు,రచయితల పాలకుల గుట్టును బట్టబయలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెరవే వివిధ జిల్లాల నుండి వచ్చిన రచయితలు మరియు గాజోజు నాగభూషణం, ఘర్ల వెంకటేశ్వర్లు,ఉదారి నారాయణ,జి లచ్చయ్య,యాదగిరి ఆడెపు లక్ష్మణ్ ,ప్రేమ్ లాల్, నారాయణ గౌడ్,సి వి కుమార్, తోకల రాజేశం,నర్సింహారెడ్డి, మోహన్,లింగం, రామచంద్రం, విజయశ్రీ,మోహన్ రాజ్, రామచంద్రం లు పాల్గొన్నారు

# ప్రజా పాలనలో పేదలకే సంక్షేమ ఫలాలు

## జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్



కామారెడ్డి , జూన్ 1,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు వాటి ద్వారా పేదలు పొందుతున్న లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కామారెడ్డిలో జరిగిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారని తెలిపారు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలు పక్కగా ప్రభుత్వం అమలు చేస్తోందని వాటిని పేదలకు అందేలా చూడాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారన్నారు సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అపోహ వద్దని కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధే లక్ష్యంగా ప్రజా పాలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ముందుకు సాగుతుందన్నారు గత ప్రభుత్వం పదేళ్ళుగా రేషన్ కార్డులు, ఇళ్లు జారీ చేయక సామాన్య ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా అధికారంలోకి రాగానే రాష్ర ప్రభుత్వం రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో గ్రామాల్లో సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉందనడానికి ఇదే నిదర్శనమన్నారు ఇందిరమ్మ ఇళ్ల మొదటి జాబితాలో అర్హత కలిగి పేర్లు లేని నిరుపేదలు ఆందోళనకు గురికావద్దని తన దృష్టికి తీసుకురావాలని తెలిపారన్నారు రేషన్ కార్డుల జారీ నిరంతరం కొనసాగనుందని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తెలిపారని ఆయన అన్నారు రాష్ట ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందిస్తోందన్నారు. ఈ పథకం యువతను ఆర్థికంగా బలోపేతం చేసి నిరుద్యోగాన్ని తగ్గిస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీలు ఇచ్చిన విధంగా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తు తెలంగాణ రైజింగ్ నినాదంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

# కొబ్బరి కాయ- ఆంతర్యం ఏమిటీ?





కామారెడ్డి మే 28,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిది)జుట్టులేని కొబ్బరికాయ కొట్ట కూడదని చెబుతారు ఎందు కు,దీని వెనుక ప్రత్యేకమైన కారణం ఏమైనా ఉన్నదాపిలక లేని కొబ్బరికాయ కొడితే దోష మా శ్రవణం కీర్తనం విష్ణోః స్మర ణం పాదసేవనం అర్చనంవంద నం దాస్యం సఖ్యమాత్మ నివేద నంఅనేవి తొమ్మిది విధాలైన భక్తి మార్గాలు. దీంట్లో చివరిది ఆత్మ నివేదనం. అంటే భగ వం తునికి భక్తుడు తనను తాను సమర్పించుకోవడం. పూజ చేసి న తర్వాత కొబ్బరికాయనుమ న ఆత్మ స్వరూపంగా భావించి, దైవానికి నైవేద్యంగా సమర్పిం చాలి.కొబ్బరికాయ మానవశరీ రానికి ప్రతీక.కాయ పైనుండే పొర.చర్మం.పీచు మాంసం.దృఢంగా ఉండే చిప్ప ఎము కలుఅందులో ఉండే కొబ్బరి మనిషిలోనిధాతువు.కాయలోని నీళ్లు ప్రాణాధారం. పైన ఉం డే మూడు కన్నులే ఇడ, పింగ ళ, సుషుమ్న నాడులు. జుట్టు అఖండమైన జ్ఞానానికీ, అహం కారానికీ ప్రతీక.అందుకే మన శరీరాన్నిఆత్మతోనివేదించుకుం టున్న భక్తి భావంతో కొబ్బ రికాయను కొట్టి భగవంతునికి సమర్పించు కోవాలి. ఇందు లోని పరమార్థమిదే.అందుకే పిలక లేని కొబ్బరికాయను దేవునికి కొట్టడం దోషమే అవు తుంది.త్రిపురాసుర సంహారా నికి వెళ్లే ముందు పరమ శివు డు గణపతిని పూజించి, అత ని కోరిక మేరకు తన తేజస్సు కు ప్రతిరూపంగా మూడు కం డ్లు, జుట్టుతో తన శిరస్సులా ఉన్న కొబ్బరికాయను సృష్టించి నివేదనగా వినాయకుడికిసమ ర్పించాడని పురాణగాథ.

# గౌడ ప్రతిభ పురస్కార్ అవార్డు

# ఎంపికకు వేముల సాయి చరణ్ గౌడ్



తెలంగాణ పత్రిక, చిట్యాల : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన వేముల సునీత–మహేందర్ గౌడ్ దంపతుల కుమారుడు వేముల సాయి చరణ్ గౌడ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదివి అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. ఈ సందర్భంగా గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (గోపా) హన్మకొండ, వరంగల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గౌడ విద్యార్థుల ప్రతిభ పురస్కార్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ అవార్డుకు వేముల సాయి చరణ్ గౌడ్ ఎంపికైనాడు. కాగా ఆదివారం హన్మకొండ హంటర్ రోడ్ లోని గౌడ హాస్టల్ లో నిర్వహించిన గౌడ ప్రతిభా పురస్కార్ అవార్డుల ప్రధానోత్సవంలో గోపా హన్మకొండ జిల్లా అధ్యక్షులు..కాకతీయ యూనివర్సిటీ ఈసీ డాక్టర్ చిర్ర రాజు గౌడ్ దంపతులు, మరియు హన్మకొండ గోపా గౌరవ అధ్యక్షులు..గౌడ ప్రతిభా పురస్కార్ ప్రోగ్రాం కన్వీనర్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ చేతుల మీదుగా నగదు బహుమతితో పాటు, మెమొంటో ఇచ్చి, ఘనంగా శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా విద్యార్థి సాయి చరణ్ గౌడ్ మాట్లాడుతూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి, తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా, పుట్టిన ఊరికి, కన్న తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చేందుకు కష్టపడి చదువుతానన్నారు.

# నేడు ప్రజావాణి రద్దు



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి , జూన్ 01 (తెలంగాణ పత్రిక?):నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జూన్ 2 న (సోమవారం) ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు. జూన్ 9 జరిగే ప్రజావాణి కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతాయని జిల్లా ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయనైనది.

# మొలుగూరి గోపయ్య కు ఉత్తమ పురస్కారం



కోదాడ : జూన్ 01 ( తెలంగాణ పత్రిక ):వ్యవసాయ సామాజిక కార్యకర్త గోపయ్య కు ఉత్తమ పురస్కారం నడిగూడెం మండల కేంద్రానికి చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య గోపి కి ఆదివారం హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు పృథ్వీరాజ్ చేతుల మీదుగా సామాజిక సేవా విభాగంలో ఉత్తమ అవార్డు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ శిరీషరెడ్డి, పలువురు టీవీ కళాకారులు, కవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపయ్య మాట్లాడుతూ తాను స్వచ్ఛందంగా చేస్తున్న ప్రకృతి వ్యవసాయం పై ప్రచారం కు గుర్తింపుగా ఈ పురస్కారం అందజేసినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో ఈ పురస్కారం తీసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రణవ్..



హుజురాబాద్ జూన్ 01 (తెలంగాణ పత్రిక):జమ్మికుంట మున్సిపల్ పరిధిలోనీ పలు వార్డులో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వర్తిస్తూ,గుండెపోటుతో మృతి చెందిన పూలాల కుమార్ వ్యక్తి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ప్రణవ్.ధైర్యంగా ఉండాలని,అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులు వాణిజ్య పంటలు సాగు చెయ్యాలి శాస్త్రవేత్తలు



దుబ్బాక ప్రతినిధి, జూన్01(తెలంగాణ పత్రిక):కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామ రైతువేదికలో ఆదివారం వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎన్ ఎఎఆర్ఎం పిసి. మీనా, శివ రామన్, రమేష్ నాయక్, సి ఆర్ఐడిఏ శాలిని, కేవికే శ్రీనివాస్, వ్యవసాయ అధికారులతో కలిసి రైతులతో, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంలో రోజు రోజుకు వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులకు, మెలుకువలు అందించి వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఎంకిసాన్ సైట్ లో ఫోన్ నంబర్ యాడ్ చేసుకోవడంతో వారం రోజుల వాతావరణ పరిస్థితులు ముందుగా తెలుసుకోవచ్చని, హరిత విప్లవం మూలంగా రసాయన ఎరువులు అత్యధికంగా వాడడం వల్ల భూసారం దెబ్బతినడంతో పాటు రోగాల బారిన పడుతున్నామని అవేదన వ్యక్తం చేశారు. సేంద్రీయ వ్యవసాయం కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. సాంప్రదాయ వరి, పత్తి, మొక్కజొన్న, స్థానాలలో వాణిజ్య పంటలు సాగు చెయ్యాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి మోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరైతు భూసార పరీక్షలు చేసుకొని, పోషక లోపాలను సరిచేసుకుంటే అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జీడిపల్లి రాంరెడ్డి, ఏఈఓ సాయికుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపికీ ఆహ్వాన పత్రిక అందించిన రజినీకాంత్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి, జూన్01(తెలంగాణ పత్రిక):దుబ్బాకలో నూతనంగా నిర్మించిన రజినీకాంత్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్, నెల 6న ప్రారంభం కానున్న సందర్బంగా రజినీకాంత్ రెడ్డి ఆదివారం మెదక్ ఎంపి రఘునందన్ రావును మర్యాదపూర్వకంగా కలిసి వారికి స్కూల్ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను అందించారు.

## ఆత్మీయ అ'పూర్వ' విద్యార్థుల సమ్మేళనం



నంగునూరు, జూన్ 1 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ పాఠశాలలో 1992–93 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో కలుసుకున్నారు. మూడు దశాబ్దాల కిందట ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు 32 ఏళ్ల తరువాత కలుసుకుని భావోద్వేగాలకు గురయ్యారు. ఒకరిని ఒకరు ఆత్మీయంగా అలకరించుకున్నారు. కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకుని పాఠశాల నాటి సంగతులు గుర్తు చేసుకున్నారు. చంద్రారెడ్డి, వాసరి యాదమల్లు, మయోజు చక్రపాణి, కోల శ్రీనివాస్, తిప్పని రజనీకర్, అప్పిస నర్సిములు, కోల నర్సిములు, ఖుదిసియా బేగం, రమాదేవి, రాజేశ్వర్, రవీందర్ రెడ్డి, మల్లేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ డబ్బులు ఇవ్వకుండ పరార్



మందమర్రి టౌన్ జూన్ 01 (తెలంగాణ పత్రిక): నిన్న శనివారం (మే 31) అర్థరాత్రి ఒంటిగంట 30 నిమిషాల సమయంలో మందమర్రి మండలంలోని అందుగులపేట వద్ద ఉన్న ఇండియాన్ పెట్రోల్ బంక్ లో ఓ అపరిచిత ఘటన చోటుచేసుకుంది. షిఫ్ట్ కారులో వచ్చిన ముగ్గురు వ్యక్తులు పెట్రోల్ బంక్ వద్దకు చేరుకుని ఫుల్ ట్యాంక్ పెట్రోల్ చేయించు కున్నారు. కానీ వారు డబ్బులు చెల్లించకుండా, కారుకు మూత పెట్టిన వెంటనే బిల్లు ఇవ్వకుండా తక్షణమే బంక్ నుంచి వేగంగా పరారయ్యారు. గమనించదగిన విషయం ఏమిటంటే, వారి కారుకు నంబర్ ప్లేట్ కూడా లేదు, తద్వారా గుర్తింపు మరింత కష్టమైంది. బంక్ వద్ద ఏర్పాటు చేసిన సెక్యూరిటీ కెమెరాల్లో సంబంధిత కారు వీడియోలు రికార్డు అయ్యాయి.

## వనపర్తి జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 01 తెలంగాణ పత్రిక: శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, జూన్ 01 నుండి 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.



## ఫుడ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసం చేసిన వ్యక్తి అరెస్ట్



సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 01 తెలంగాణ పత్రిక : హైదరాబాద్ నగర డిప్యూటీ టాస్క్ ఫోర్స్ కమిషనర్ వై.వి.ఎస్.సుధీంద్రర్ ఆదేశాలతో తిరుమలగిరి పోలీసులు,ఉత్తర మండల టాస్క్ ఫోర్స్ పోలీసు సంయుక్తంగా కలిసి ఫుడ్ ఇన్స్పెక్టర్ ఇప్పిస్తానని మాయ మాటలతో అమాయక నిరుద్యోగుల నుండి వేలల్లో డబ్బులు వసూలు చేసిన మోసగాన్ని అరెస్ట్ చేశారు.వివరాల్లోకి వెళితే న్యూ బోయినపల్లి బాపూజీ నగర్ చెందిన కొల్లాపూర్ శ్రావణ్ కుమార్ బోయిన్ పల్లి,బేగంపేట, తిరుమలగిరి,వేములవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో నిరుద్యోగ యువకులకు కంటోన్మెంట్ బోర్డులో ఫుడ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగం ఇప్పిస్తామని వేలల్లో డబ్బులు దండుకున్నాడు, ఆ తర్వాత కనిపించకుండా పరారీ అయ్యాడు, దీంతో బాధితులు పోలీసులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు పక్క సమాచారం సేకరించిన అరెస్ట్ చేసి వెల్లడించారు.

నిందితుడు శ్రావణ్ కుమార్ గతంలో బేగంపేట్ పోలీస్ స్టేషన్ తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా కేసులు ఉన్నాయని అనేక మంది యువకులను వంచించి వేలల్లో నగదు తీసుకున్నాడు, నిందితుడు నుంచి వివో సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్టు డిప్యూటీ టాస్క్ ఫోర్స్ కమిషనర్ వై.వి.ఎస్.సుధీంద్రర్ పేర్కొన్నారు. తిరుమలగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.నాగరాజు,ఉత్తర మండలం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, సబ్ ఇన్స్పెక్టర్లు చాకచక్యంతో నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నని రిమాండ్ కు తరలించారు.

## చంద్రాయన్ పల్లి గ్రామ అభివృద్ధి పై చర్చించిన ఎమ్మెల్యే

తెలంగాణ పత్రిక చారకొండ:ఆదివారం రోజున కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాధగొని సాంబయ్య గౌడ్, గ్రామ యువకుడు చిలికేశ్వరం చరణ్ రామస్వామి హైద్రాబాద్ లోనీ కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి, చంద్రాయన్ పల్లి గ్రామానికి మంజూరు అయిన బీటీ రోడ్ల గురించి మాట్లాడగా టెండర్లు ప్రక్రియ జరుగుచున్నవి త్వరలోనే శంకుస్థాపన చేద్దామని ఎమ్మెల్యే కాసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. అలాగే రెండు నెలల క్రితం రిజర్వాయర్లో కోల్పోయిన భూముల గురించి రైతులకు నష్టపరిహారం చెల్లించ లేదని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ దృష్టికి తీసుకెళ్లగా అడిగిన రెండు నెలల లోపే రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఐదు లక్షల 50 వేల నుంచి అదనపు గా రెండు లక్షల 20 వేల రూపాయలు పెంచి 7,50,000 ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు స్థానిక ఎమ్మెల్యే కు కసిరెడ్డి నారాయణరెడ్డి కి కలిసి కృతజ్ఞతలు తెలుపడం జరిగినది. అలాగే ముఖ్యంగా సింప్లర్ పైపులు, ఇందిరమ్మ ఇండ్ల, మరియు రాజీవ్ యువ వికాస్ తో పాటు గ్రామ అభివృద్ధికి కావలసిన పనుల గురించి చర్చించడం జరిగింది.



ఈ నెలలో తొందరలో సింప్లర్ పైపు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే కాసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రాజీవ్ యువ వికాసం గురించి మొదటగా యూనిట్ 50,000, మరియు ఒక లక్ష రూపాయలు యూనిట్ పెట్టుకున్న వాళ్లకు అందించడం జరుగుతుంది. నాలుగు లక్షల యూనిట్ పెట్టుకున్న వారికి ఆగస్టు నెలలో ఇవ్వడం అర్హులైన వారికి అందించడం జరుగుతుంది అని ఆయన అన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 01: కోటగిరి మండలంలోని యాద్గార్పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మహాలక్ష్మి అమ్మవారు, పెద్ద పోచమ్మ, నల్ల పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున మహాలక్ష్మి ఆలయానికి చేరుకుని అమ్మవార్లకు అభిషేకము, దాన్యాదివాసము నిర్వహించారు. సాయంత్రం క్షయాదివాసము, ఫలాదివాసము కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి శివ శాస్త్రి మాట్లాడుతూ... నూతనంగా నిర్మించిన ఆలయాలు పూర్తయినందున మూడు రోజులపాటు నిర్వహించే విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు విగ్రహమూర్తులకు పంచామృతాభిషేకం,దాన్యాధివాసము, క్షయాధివాసము,కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మూడవరోజు అమ్మవార్లకు సుప్రభాత సేవ, ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవము, శికర స్థాపన కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. భక్తుల సౌకర్యం కోసం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి సేవకు పాత్రులు కావాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో గ్రామస్తులు పుల్కంటి కిష్టయ్య, గడ్డం కృష్ణకుమార్, పాపయ్య,సింపాలం లక్ష్మణ్,ఒడ్డయ్య, మేత్రి సాయిలు, బరిషెట్టి ఆంజనేయులు, భోధన్ హన్మంతు, అశోక్,సింపాలం నవీన్ ,నాగరాజు,ముత్తయ్య, మహేష్ గౌడ్, దొడ్ల కిష్టయ్య, కాశీరామ్, భూమేష్, సందీప్,శ్యామ్,బోధన్ ఆనంద్, బరిశెట్టి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## నూనె గింజలు మిర్చి పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు




నర్సంపేట జూన్ 01 (తెలంగాణపత్రిక): కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు ఆధ్వర్యంలో దుగ్గొండి మండలం మంహదాపురం,మరిపల్లి తిమ్మంపేట గ్రామం నందు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ, హైదరాబాద్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్.పి.రత్నకుమార్ మాట్లాడుతూ నూనె గింజలు పంటలు అయినా వేరుశనగ,నువ్వులు, పొద్దుతిరుగుడు కుసుమలు వేసే ముందు భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని తద్వారా ఎరువుల వినియోగ శాతాన్ని తగ్గించుకోవచ్చని రైతులను వివరించడం జరిగింది. అదేవిధంగా జాతీయ ఆహార భద్రత కమిషన్ కన్సల్టెంట్ సారంగంపాణి మాట్లాడుతూ పత్తి, మొక్కజొన్న వరి పంటలలో విత్తన శుద్ధి చేయాలని తద్వారా వ్యాధులు వచ్చే అవకాశం కొంతమేర తగ్గించుకోవచ్చని తెలియజేయడం జరిగింది స్వల్పకాలిక విత్తనాలను వాడడం ద్వారా పంట దిగుబడి సమయం తగ్గించుకోవచ్చని జీలుగా, పిల్లి పెసర వంటి వాటిని పెంచడం ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చని రైతులకు సూచించడం జరిగింది అదేవిధంగా డాక్టర్.జి.గణేష్, మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ చేపల పెంపకం కు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి మత్స్య సంపద కిసాన్ యోజన పథకాన్ని వినియోగించుకొని రైతులు చేపల పెంపకం చేపల విలువ ఆధారిత ఉత్పత్తుల అవుట్లెట్స్ సబ్సిడీ రూపంలో పొందవచ్చని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్, పశువైద్యాధికారి డాక్టర్ బి.బాలాజీ భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్.పి. రత్నకుమార్, డాక్టర్ కే.బి. శ్రీధర్,జాతీయ ఆహార భద్రత కమిషన్ కన్సల్టెంట్ సారంగపాణి మరియు కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు, మత్స్య శాస్త్రవేత్త డాక్టర్.జి. గణేష్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భా దినోత్సవం శుభాకాంక్షలు:చర్లపల్లి

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,జూన్,1(తెలంగాణ పత్రిక) :నిరంతరంఉద్యమాలతో అనేక ఆంక్షలతో తెలంగాణ రాష్ట్రం 2014జూన్ రెండున ఏర్పడిందని యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,మాట్లాడుతూ, రాష్ట్రము ఏర్పడి 2025 జూన్ రెండు కు 10 సంవత్సరాలు, పూర్తి చేసుకుని 11 వ సంవత్సరం అడుగు పెడుతున్న ప్రజల ఆకాంక్షను అనుగుణంగా పాలన సాగడం లేదని పాలనలో ప్రజాస్వామిక స్వభావానికి బదులుగా గత పాలకులు కేసీఆర్ ప్రభుత్వం అరాచక పాలనలో విముక్తి పొందడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది సహజ వనరులు ఉన్నాయి అవి స్థానిక ప్రజలకు చేతుల్లో వెళ్లడం లేదని ఇసుక మాఫియా రాజ్యమేలుతుందని ఎస్సీ ఎస్టీ చట్టం సబ్ ప్లాన్ అమలు చేయాలని రాష్ట్రంలో కొత్త సంస్థలు కొత్త పరిశ్రమలు రావాలని స్థానికులకు యువత ఉపాధి అవకాశాలు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో దృష్టి పెట్టి ప్రజలకు రైతాంగాన్ని కాపాడవలసిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వం పై ఉందని ప్రజలు రైతాంగాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గ్రామంలో మద్యం ఏరులై పారుతుంది మానవాభివృద్ధికి అడుగడుగునా అనారోగ్యపరంగా మరణాలు పెరిగిపోయే అవకాశాలు ఉన్నాయని ప్రతి సంవత్సరంలో పంట ఉత్పత్తులు పెరుగుతున్నాయి కానీ రైతుల కుటుంబాలు ఆదాయం పడిపోతున్నాయని, కవులు రైతుల సంఖ్య పెరిగిపోతున్నాయి పేదల హక్కులు కల్పించే చట్టం



తీసుకురావాలని రాష్ట్రంలో అవినీతి అధికారులు పెరిగిపోతున్నాయి అవినీతి అధికారుల మీద ఏసీబీ దాడులు చేసిన అవినీతి తగ్గడం లేదని, అవినీతి అధికారులను బర్తరఫ్ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం , ప్రజలకు అనుకూలంగా పాలన సాగించాలని ఎన్నికల ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ బంగారు తెలంగాణకు బాటలు వేయాలని,చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు!జై తెలంగాణ జై!! జై తెలంగాణ!!!

## రాష్ట్ర అవతరణ కామారెడ్డి కలెక్టరేట్లో దినోత్సవానికి ఏర్పాట్లు



కామారెడ్డి, జూన్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు కామారెడ్డి కలెక్టరేట్ ముస్తాబైంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ టూరిజం డెవలప్?మెంట్? కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండావిష్కరణ చేయనున్నారు గతంలో ఇందిరాగాంధీ స్టేడియంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాలు నిర్వహించే వారు. అయితే ప్రస్తుతం అకాల వర్షాల నేపథ్యంలో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కలెక్టర్ కార్యాలయ గార్డెన్?లో ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. కార్యక్రమంలో రాజీవ్ యువ వికాసం పథకం కింద మొదటి విడతలో భాగంగా రూ50వేల రుణాలకు సంబంధించి ఎంపికైన లబ్ధిదారులు, ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయనున్నారు. పలు శాఖల శకటాలను ప్రదర్శించనున్నారు.

## పద్మశ్రీ చింతకింది మల్లేశం కి ఘన సన్మానం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 01 (తెలంగాణ పత్రిక)పద్మశ్రీ చింతకింది మల్లేశం జీవన ఇతివృత్తం ఆధారంగా రూపొందించిన మల్లేశం సినిమాకు గద్దర్ చలనచిత్ర అవార్డు లో ఉత్తమ మూడవ చలనచిత్రంగా ఎంపిక అయినందున వారికి ఈ సందర్భంగా పద్మశాలి కులస్తుల తరపున ఆదివారం రోజున చిరు ఘన సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి చిక్క శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఈ సినిమా ఒక వ్యక్తి ప్రయాణమే కాదు, ఇది మన తెలంగాణ సంస్కృతి , సంప్రదాయం,బతుకు పోరాటం ఈ అవార్డు మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం, శ్రమకు అందిన గౌరవం అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో పద్మశాలి కుల పెద్దలు, నాయకులు, కుల బంధువులు బడుగు జహంగీర్, రచ్చ హనుమంతు, చింతకింది ప్రకాష్, చింతకింది మార్కండేయ,దూడం లక్ష్మీనారాయణ,ఎలగందుల స్వామి,గాడి పెల్లి రమేష్,శ్రీరాముల శ్రీనివాస్,అమృతం నరసింహులు, దాసి సతీష్, మెరుగు శ్రీధర్, గట్టు రాజు, ఎలగందుల సిద్దులు,చింతకింది గిరిప్రసాద్,భోగ రమేష్,చెన్న ఎల్లయ్య, మహేశ్వరం ఆంజనేయులు,నారాయణ వెంకటేష్,బింగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## హలో మాల- చలో కొత్తగూడెం కరపత్ర ఆవిష్కరణ చేసిన డైనమిక్ ఎమ్మెల్యే గడ్డం.వివేక్ వెంకటస్వామి



కొత్తగూడెం ఆర్ సి జూన్ 1 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం:- హైదరాబాదులోని ఎమ్మెల్యే గడ్డం.వివేక్ వెంకటస్వామి. కార్యాలయంలో ఈనెల 8వ తారీఖున ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం బస్టాండ్ వద్ద గల కొత్తగూడెం క్లబ్బు నందు జరిగే హలో మాల- చలో కొత్తగూడెం కార్యక్రమం, మాలల మహా జాతర పేరిట నిర్వహించేటువంటి మాలల ఆత్మీయ సమ్మేళన కరపత్రాన్ని ఆవిష్కరించిన ఉభయ తెలుగు రాష్ట్రాల ఆశాజ్యోతి, నిరుపేదల పెన్నిధి డైనమిక్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాలు అందరూ ఐక్యమ త్యంతో ఏకతాటిపై నడవాలని, ఆత్మీయ సమ్మేళనాల వలన బంధాలు బలపడతాయని మంచి కార్యక్రమమని,ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్రంలో ఉన్న ప్రతి మాల కుటుంబం భాగస్వాములు కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు చెన్నయ్య, బూర్గుల.వెంకటేశ్వర్లు, పూల. రవీందర్.కళ్యాణ్, దేవా, శ్యామ్, శ్రీకాంత్ తదితర మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

## నేడు ఆత్మకూరులో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి జూన్ 1 ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ అధ్యక్షతన బి ఆర్ ఎస్ పార్టీ జెండావిష్కరణ జరగను న్నట్లు ఆయన తెలిపారు తెలంగాణ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రం బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి గార్ల ఆదేశాల మేరకు ఆత్మకూర్ అంబేద్కర్ చౌరస్తా ఆవరణలో 10 గంటల సమయానికి భారత రాష్ట్ర సమితి జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని ఇందులో భాగంగానే బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పార్టీ మున్సిపల్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు

## సిఐ చేతుల మీదుగా ఆర్ధిక సాయం అందజేత



సత్తుపల్లి, జూన్ 01 (తెలంగాణ పత్రిక):మండల పరిదిలోని కందుకూరు గ్రామానికి చెందిన కోటమర్తి అద్విత్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా, సర్జరీ కోసం దాతల సాయం కోరగా స్పందించిన యువ సేవాసమితి ఇంచార్జ్ ఖమ్మంపాటి రామకృష్ణ దాతల సహకారంతో సేకరించిన రూ.28 వేలను ఆదివారం వారి కుటుంబ సభ్యులకు సత్తుపల్లి పట్టణ సీఐ కిరణ్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం సీఐ కిరణ్ మాట్లాడుతూ యువసేవ సమితి యువకులు చేస్తున్న కార్యక్రమాలు అభినందించదగినవని,వారిని స్ఫూర్తిగా తీసుకుని యువకులు సేవా కార్యక్రమాలలో ముందుండాలన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో ఉంటూ,తోటి వారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యువసేవ సమితి వ్యవస్థాపకులు జొన్నగట్ల రాజు, యువసేన సమితి సత్తుపల్లి ఇంచార్జ్ తన్నీరు మురళి, యువసేవ సమితి కల్లూరుగూడెం ఇంచార్జ్ ఖమ్మంపాటి రామకృష్ణ, కళ్యాణ్ ఖమ్మంపాటి కాంతా రావు యువసేవ సమితి డైరెక్టర్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తెలంగాణ పత్రిక:ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ /వైరా జూన్ 1:వైరా ఠాగూర్ విద్య సంస్థలు అయిన, జూనియర్ కళాశాల లో హెచ్ఎసి, సిఇసి 2003 బ్యాచ్ 2005 వరకు 20 సంవత్సరాల అయిన పూర్తయిన సందర్భంగా ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దాదాపు 70 మంది విద్యార్థులు 15 మంది ఉపాధ్యాయులు కలసి ఈ సమ్మేళనం లో కలుసుకోవడం ఆనాటి మధుర జ్ఞాపకాలు, స్మృతులను నెమరివేసుకోవడం జరిగింది.ఆ కాలంలో విలువలతో కూడిన విద్యను తమ గురువులు తమకి విద్య ను అందించడం వలనే నేడు ఉన్నతమైన జీవితాలను కొనసాగిస్తున్నాం అని పూర్వ విద్యార్థుల తెలియచేశారు. గురువులు కూడా ఇలాంటి విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకొని 20 సంవత్సరాల తర్వాత ఇలా కలవడం మాకు చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఠాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవి కుమార్ గారు,చైర్మన్ వాసిరెడ్డి సునీత సంక్రాంతి భాస్కరరావు ,మహమ్మద్ రఫీ ,బోడపట్ల రవి గారు,మోహన్ రావు ,పారుపల్లి చంద్రశేఖర్ ,లింగమూర్తి ,వినోద్ ,నాగలక్ష్మి ,చింతనిప్పు కృష్ణారావు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి..





వీణవంకప్రతినిధి,జూన్1( తెలంగాణ పత్రిక):వీణవంక మండల కేంద్రంలో ఇటీవల పలు కారణాల వల్ల మృతిచెందిన సమిండ్ల రామవ్వ,రాయిశెట్టి రాజయ్య, రేపాలా ప్రశాంత్,టేకు రాం చందర్ కుటుంబాలను యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభాకర్, సమ్మిరెడ్డి, అమృత ప్రభాకర్, చిట్టీ,మర్రి రవి, అప్పని కొమురయ్య,దసారపు లోకేష్, చెందు, వంశీకృష్ణ, తోట్ల రాకేష్, నాగరాజు, తాళ్లపెల్లి కుమారస్వామి, కోరే రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ కూలీలకు తుమ్మల తీపి కబురు

సత్తుపల్లి జూన్ 1 (తెలంగాణ పత్రిక)పామాయిల్ కూలీలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీపి కబురు చెప్పారు.దమ్మపేట మండలానికి చెందిన పామాయిల్ కూలీలు ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గండుగులపల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. పామాయిల్ గెలలు కోసేందుకు అవసరమైన ఫైబర్ హార్వెస్టర్ గడల కోసం విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల స్పందిస్తూ హార్టికల్చర్ శాఖ ద్వారా దరఖాస్తు చేస్తే 50 శాతం రాయితీపై గడలు(పామాయిల్ ఫైబర్ హార్వెస్టర్స్) అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పామాయిల్ కూలీలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ ఛైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ట్ అప్ విలేజ్ ఎంటర్ ప్రీన్యూర్ షిప్ ప్రోగ్రాం అవగాహన సదస్సు....

## - జాతీయ గ్రామీణ జీవన ఉపాధి మిషన్ యొక్క ఉద్దేశం....

## జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి జె గోవిందరావు





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- జూన్ 01 :- గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగులకు స్వయం సహాయక సంఘం లోని నిరుపేద పేద మహిళలకు జీవనపాది కల్పించి గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే ఎస్ వి ఈ పి ఉద్దేశం. ఆదిలాబాద్ ఆదనపు గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి జె గోవిందరావు. గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగులకు స్వయం సహాయక సంఘంలోని నిరుపేద పేద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే స్టార్ట్ అప్ విలేజ్ ఎంటర్ ప్రీన్యూర్ షిప్ ప్రోగ్రాం జాతీయ గ్రామీణ జీవన ఉపాధి మిషన్ యొక్క ఉద్దేశమని ఆదిలాబాద్ ఆదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి జే గోవిందరావు అన్నారు. శనివారం సాయంత్రం బోత్ మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో బోత్ ఎస్ వి ఈ పి క్లస్టర్ పరిధిలోని నేరడిగొండ బజార్హత్నూర్ బోథ్ మండలాల నుంచి ఎస్వీఈపి సిఆర్పి ఈ ఎస్ గా ఎంపికైన సిఆర్పి లకు ఎస్ వి ఈ పి ప్రాజెక్ట్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి లేక రోజు రోజుకు నిరుద్యోగ సమస్య పెరుగుతుందని స్వయం సహాయక సంఘాలు ఉన్న నిరుపేద పేద మహిళలను గుర్తించి స్వయం ఉపాధి పథకాలపై వారికి అవగాహన కల్పించడం పెట్టుబడి కోసం కావలసిన రుణాలను ఎస్ వి ఈ పి ప్రాజెక్టు ద్వారా అందజేయడం ఈ ప్రాజెక్టుకు ఒక ఉద్దేశమని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేరుకుపోయిన నిరుద్యోగ సమస్యను ఉపాధి లేక ఎందరో మంది ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూసే వారికి స్వయం ఉపాధిగా ఎంచుకొని ఉపాధి పొందడానికి ముందుకు వచ్చేవారికి ఎస్ వి ఈ పి ప్రాజెక్టు ద్వారా రుణ ఆర్థిక సాయం అందించి ఆర్థికంగా పేదవారిని బలోపేతం చేయడంలో ఎస్ ఈ ఈ పి సీ సిఆర్పిల పాత్ర చాలా కీలకమని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు ఉపాధి అవకాశాలు కలగాలంటే క్షేత్రస్థాయిలో ప్రతి సంఘం సభ్యురాలకు అవగాహన కల్పించి జీవన పాదుల కోసం ఎన్ని రకాల ఉపాధి అవకాశాలు ఉన్నాయి. వారికి అవగాహన కల్పించి వాటి కావలసినటువంటి విధులు రుణాలు ఏ విధంగా అందించాలి వాటిపై వివరించారు. ఎస్ వి ఈ పి డి పి యం శేషారావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేసే ఎస్ వి ఈ పి సిఆర్పి లు ఇష్టపడి కష్టపడి పేదవారి అభివృద్ధి కోసం పనిచేయాలని చుట్టాలు బంధువులు సొంత లాభం కాకుండా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రస్తుతం వారు చేస్తున్న వ్యాపారాలు గుర్తించి వాటిపైనే పెట్టుబడి పెట్టి మరింత వ్యాపారం పెరిగల చూడాలని కోరారు. ఈ ప్రాజెక్టులో ఎటువంటి అవకతలకు పాల్పడకుండా నీతి నిజాయితీతో ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు. ఎస్ వి ఈ పి ఎం జి మాధవి మాట్లాడుతూ పని చేసే ప్రతి ఒక్కరూ గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని పని చేయాలని ఎస్వీఈపి ప్రొఫార్మాని ఏ విధంగా ఫీల్ చేయాలి క్షేత్రస్థాయిలో ఉపాధి కోసం ఎంచుకునే వారికి ఏ విధంగా సర్వే చేయాలని సిఆర్పి లకు వివరించారు. అనంతరం భీమా సఖి యోజన పథకం గురించి వివరించారు ఈ భీమ పథకంలో ఏజెంట్ గా పనిచేయడానికి చేయడానికి ముందుకు వచ్చే మహిళలకు స్టయిఫండ్ రూపంలో మొదటి సంవత్సరం రూ.7000 రెండవ సంవత్సరం రూ.6000 మూడవ సంవత్సరం రూ.5000 రూపాయలు అందజేయడం జరుగుతుందని అన్నారు.. ఈ సమావేశంలో బోత్ ఏపిఎం మాధవ్ సీసీలు ఎస్ వి ఈ పి సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి మెడలోంచి పుస్తెలతాడు అపహరణ

## -పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వృద్ధ దంపతులు

## -చోరీ జరిగిన స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ రాజు





ఇబ్రహీంపట్నం జూన్ 01 (తెలంగాణ పత్రిక):-ఇబ్రహీంపట్నంలో చైన్ స్నాచర్స్ రెచ్చిపోయారు.మహిళ మెడలో మంగళ సూత్రాన్ని చోరీ చేశారు.మంచాల రోడ్డులో నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధురాలి మెడలో నుంచి బంగారు పుస్తెల తాడును గుర్తు తెలియని దుండగులు అపహరించారు.ఈ ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.మంచాల మండలం నోముల గ్రామానికి చెందిన లక్ష్మమ్మ (70) భర్త నరసింహ ఇబ్రహీంపట్నం మంచాల రోడ్డులో ఉదయం ఆకు కూరగాయల మార్కెట్ నుండి బస్టాండ్ వైపు నడుచుకుంటూ వెళుతుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఆమె మెడలో నుండి 3 తులాల పుస్తెల తాడును అపహరించి అక్కడ నుండి పారిపోయారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.ఫిర్యాదు అందుకున్న అనంతరం ఇబ్రహీంపట్నం ఏసీపీ కెపివి రాజు,సిఐ ఐ జగదీష్ తో కలిసి ఘటన స్థలాన్ని పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు.చోరీ చేసిన దొంగల కోసం పోలీసు బృందాలను ఏర్పాటు చేసి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు ఈ సందర్భంగా ఏసీపీ కేపీవీ రాజు తెలిపారు.


# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్

### - 55 మందికి సుమారు 30 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

నిర్మల్ జిల్లా లోకేశ్వరం (భైంసా) జూన్ 01 (తెలంగాణ పత్రిక): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ మొదటి లక్ష్యమని ముధోల్ మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్ అన్నారు.వివిధ అనారోగ్య కారణాలతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను భైంసా పట్టణంలోని కమల జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఆదివారం నారాయణరావు పటేల్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలిస్తుందని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజల అభ్యున్నతికి పాటు పడుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో గానీ రాజీవ్ యువ వికాస్ పథకం మంజూరు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు గానీ ప్రభుత్వ అధికారులు గానీ ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తక్షణమే తన దృష్టికి తేవాలని సూచించారు. అలాంటి వారిపై పార్టీ పరంగా,ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే, ముధోల్ మండల





కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రావుల గంగారెడ్డి, బెజ్జంకి ముత్యం రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ షఫీ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్ జీవో నెంబర్ 8 సవరించి 2024 జూలై 1 నుండి అమలు చేయాలి:సిఐటియు

చేర్యాల ప్రతినిధి, జూన్ 1 (తెలంగాణ పత్రిక): అంగన్వాడి టీచర్ ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచుతూ జీవో నెంబర్ 8 విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం దాన్ని సవరించి 2024 జూలై 1 నుండి అమలు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం రోజున అంగన్వాడి యూనియన్ చేర్యాల ప్రాజెక్టు సమావేశం వీరమని అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాల్ స్వామి హాజరై మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లు ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్ వర్తించే విధంగా జీవో నెంబర్ 8ని తెచ్చి టీచర్ కి రెండు లక్షలు ఆయా లక్ష రూపాయలు నిర్ణయిస్తూ 31 మే 2025న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 8 ని విడుదల చేసింది యూనియన్ తరపున అనేక మార్లు ఆందోళన పోరాటాలు కలెక్టరేట్ల ముట్టడి సమ్మెను చేయడం ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి జీవో తెచ్చింది అన్నరూ. అయితే ఈ జీవోలో ఎప్పటి నుండి అమలు చేయలో లేదని



2024 జులై 1నుండి 10000 మంది టీచర్లు ఆయాలు రిటైర్మెంట్ అయ్యారని అలాంటప్పుడు జూన్ నుండి అమలు చేస్తామంటే సరికాదని వెంటనే జీవో నెంబర్ 8 సవరించి 2024 జూలై 1 నుండి టీచర్ ఆయాకు రిటైర్మెంట్ బెనిఫిట్ వచ్చే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు.

## జిల్లాలో యోగా దశాబ్ది ఉత్సవాలు



కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 1.యోగ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆయుష్ డిపార్ట్మెంట్ వారు మాసంతర కార్యక్రమాలు మే 27 తేదీ నుండి జూన్ నెల 21వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఐదవ రోజు గ్రామంలోని ఆశ వర్కర్ల సమక్షంలో కోపోద్రి కాలనీ తగ్గించడం ఎలా నిద్రలేమికి యోగ ఎలా ఉపయోగపడుతుంది ప్రాణాయామ ఏ విధంగా సహాయపడుతుంది అనే విషయాలను తెలియజేశారు. జూన్ 21వ తేదీ రోజు ఇంటర్నేషనల్ డే ఆఫ్ యోగా ను ఘనంగా నిర్వహిస్తామని జి ఏ డి -కుద్వాన్పూర్ యోగ శిక్షకులు తెలిపారు.నిజామాబాద్ జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ గంగదాస్ ,డిప్యూటీ నోడల్ ఆఫీసర్స్ డాక్టర్ వెంకటేష్ , డాక్టర్ తిరుపతి జిల్లా కన్వీనర్ మరియు డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ అయినటువంటి వందనా మేడం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలన్నీ విజయవంతంగా జరుగుతున్నాయన్నారు.

## ఘనంగా కోడిరెక్క జయమ్మ సంతాప సభ



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 1:మిర్యాలగూడ పట్టణం సుందర్ నగర్ లో కోడిరెక్క జయమ్మ సంతాప సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పట్టణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు 38 వార్డు ఇన్చార్జి కోడిరెక్క ఇంద్ర కుమార్ మాతృమూర్తి జయమ్మ సంతాప సభ కు వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య పాల్గొని కోడిరెక్క విజయ్ కుమార్- జయమ్మ ఫోటోకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్, ఆమనగల్లు తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్, ఉప సర్పంచ్ కోల సైదులు, ఆమనగల్లు చెరువు సొసైటీ మాజీ చైర్మన్ చింతకాయల వీరేందర్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు కోల సైదులు ( పెద్ద), మండల యువ నాయకులు దైద గిరి, మాతంగి చంటి. మెరుగు అనిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ఘనంగాదాసరి శ్రీనివాస్ దంపతుల వివాహా వార్షికోత్సవ వేడుక...





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 1)ఖమ్మం జిల్లా మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, స్వప్న దంపతుల 21 వ వార్షికోత్సవ వేడుకను వైరా రోడ్డులోని టి హబ్ అండ్ సొల్యూషన్ మిని ఫంక్షన్ హాల్ లో శనివారం సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస్జి దంపతులచే కేక్ కట్ చేయించి సంబురాలు నిర్వహించారు. వేడుక అనంతరం రోడ్డు వెంట భిక్షాటన చేసే యాచకులకు భోజన పొట్లాలను పంపిణీ చేసి ఔదార్యం చాటుకున్నారు. ఈ వేడుక కార్యక్రమంలో సంస్కృతి సారధి రాష్ట్ర కన్వీనర్ యశ్ పాల్,రియల్టర్ బొల్లు సైదులు,పి.పుల్లారావు, కరాటే వేణు,జమ్మి వీరబాబు,కామా ప్రభాకర్,గుండు మల్ల ఆంజనేయులు,కుష్పాల కృష్ణ,భరత్, అశోక్,బబ్బులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చుక్కాపూర్ లక్ష్మి నరసింహ ఆలయ అభివృద్ధికై విరాళం

కామారెడ్డి, జూన్ 1,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చుక్కాపూర్ నందు జరుగుచున్న అభివృద్ధి పనులను చూసి నరసయ్య భార్య విమల ముంబై వాస్తవ్యులు తమ వంతు సహాయముగా 5555/- ఆలయ అధికారులకు విరాళంగా అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఈవో శ్రీధర్ రావు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, ఆలయ ముఖ్య అర్చకులు శ్రీనివాసాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా, సోమవారం (రేపు)కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి రద్దు-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్:- జిల్లా ప్రతినిదిజూన్ 1 తెలంగాణ పత్రికజూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టరేట్ లో సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు. వచ్చే సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా మట్టా రామకృష్ణ జన్మదిన వేడుకలు



కల్లూరు జూన్ 1(తెలంగాణ పత్రిక)మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, బడుగు, బలహీన, దళిత, గిరిజన, బహుజన వర్గాల ఆపద్బాంధవుడు, మనసున్న మహారాజు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ముఖ్య అనుచరులు మట్టా రామకృష్ణ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్స్, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తక్కెళ్ళపాటీ దుర్గాప్రసాద్, మూకర విజయ్ కుమార్, భాగం ప్రభాకర్ చౌదరి, బైర్ల కాంతారావు, కిరణ్, ప్రకాష్, రేపాకుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాల అలవాటు పడొద్దు : -ఎం సాయిబాబా



తెలంగాణ పత్రిక:ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ ఏన్కూరు జూన్ 1 యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సిఐటియు జాతీయ నాయకులు ఎం సాయిబాబా అన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్ర ఆదివారం ఏన్కూర్ కు చేరుకుంది. ఈ సందర్భంగా సైకిల్ యాత్ర నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకిల్ యాత్రలో కదం తొక్కిన యువకులకు సంఘీభావం ప్రకటించిన సిఐటియు జాతీయ నాయకులు ఏం సాయిబాబు సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, చుక్కా రాములు, పాలడుగు భాస్కర్, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా అధ్యక్షులు బానోతు బాలాజీ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దొంతబోయిన వెంకటేష్, అరికలపాడు ఉప సర్పంచ్ గుడ్ల వెంకటేశ్వర్లు యాత్ర బృందానికి పూలమాలవేసి ఘనంగా స్వాగతం పలికారు, పోలీసులు, మీడియా సోదరులు, ఏన్కూర్ పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు సంఘీభావం ప్రకటించారు,

## ఫ్రూట్ మార్చును ప్రారంభించిన టిపిసిసి సభ్యులు పెండం రామానంద్



నర్సంపేట జూన్ 01 (తెలంగాణపత్రిక) నర్సంపేట. పట్టణంలోని నెహ్రూ పార్క్ దగ్గర మోటం రవికుమార్ ఫ్రూట్ మార్చును ప్రారంభించిన టిపిసిసి సభ్యులు పెండెం. రామానంద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ . ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి.మాజీ వార్డ్ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్. పట్టణ కార్యదర్శి నాడెం నాగేష్, ఐదో వార్డ్ ప్రధాన కార్యదర్శి. ఈదుల శీను. మోటంసురేష్ తదితరులు పాల్గొన్నారు

## టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు

తల్లాడ జూన్ 1 (తెలంగాణ పత్రిక):టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతి రెడ్డి, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కెకంట నరసింహారావు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆవు దూడను చంపి, అటవీ జంతువుల మాంసంగా అమ్మే ప్రయత్నం చేసిన నిందితుడు అరెస్ట్

### - గోవధ నిషేధం, ఆవులను చంపినా చట్టరీత్యా కఠిన చర్యలు - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్..

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-జూన్ 01 :- ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం లోని గిమ్మ గ్రామ శివారు ప్రాంతంలో ఆవు దూడను కత్తితో పొడిచి ప్రాణాపాయ స్థితిలో ఉన్నదని సమాచారం తెలిసిన వెంటనే బజార్హత్నూర్ సిఐ డి సాయినాథ్, ఎస్సై లు వెటర్నరీ డాక్టర్ తో కలిసి సంఘటన స్థలానికి వెళ్లగా, అక్కడ కొన ఊపిరితో ఉన్న ఆవు దూడను బ్రతికించే ప్రయత్నం చేసినారు. కత్తితో ఆవు దూడను పొడిచిన కారణంగా కొద్దిసేపటికి ఆవు దూడ ప్రాణాలను విడిచింది. ఈ సంఘటన నందు బజార్హత్నూర్ సిఐ మరియు ఎస్ఐ గౌతమ్ లు విచారణ చేపట్టగా ఆవు దూడ సిరిసన్న గ్రామానికి చెందిన సాయికుమార్ ది అని తెలిసింది, బాధితుడు ఆవు దూడను పరిశీలించి తనదే అని ధ్రువీకరించారు. ఆవు ను చంపడానికి ఉపయోగించిన ఆయుధం వేటకు ఉపయోగించే బల్లెం లా ఉందని దాని ఆధారంగా విచారణ ప్రారంభించిన బజార్హత్నూర్ సిఐ, గిమ్మ గ్రామం కి చెందిన వ్యక్తి రాథోడ్ సంజయ్ మీద అనుమానంతో అతనిని ఈ రోజు అదుపులోకి విచారణ చేయగా అతను నేరాన్ని ఒప్పుకోవడం జరిగింది అని డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. నిందితుడు గిమ్మ గ్రామానికి చెందిన వ్యక్తి అతనిపై ఇదివరకే మేకలు దొంగతనం చేసిన కేసు, గుడిలో దొంగతనం చేసిన కేసు, ఫారెస్ట్ కేసులు నమోదు అయి ఉన్న విషయాన్ని తెలిపారు. ఇతను ఇలా చంపిన ఆవు దూడను అటవీ జంతువుల మాంసంగా విక్రయించే ప్రయత్నం చేస్తాడని విచారణలో తేలింది అని తెలిపారు. ఇతనిపై బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ నందు 135 క్రైమ్ నెంబర్ తో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి కేసు నందు నేరస్తుని పట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బజార్హత్నూర్ సిఐ మరియు ఎస్ఐలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ అభినందించారు. ఆవులను చంపిన, అక్రమం గా రవాణా చేసిన, అక్రమంగా అమ్మిన చట్టరీత్యా నేరంగా పరిగణించబడుతుందని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఉల్లంఘించిన వారిపై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయబడతాయని హెచ్చరించారు



## కడుపునొప్పి భరించలేక వ్యవసాయ బావిలో దూకి వృద్ధురాలు మృతి

నల్లబెల్లి జూన్ 01 (తెలంగాణపత్రిక) వృద్ధురాలు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన దేపల్లి మల్లమ్మ (60) గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది.శనివారం రోజు ఆస్పత్రికి తీసుకెళ్లగా కడుపులో గడ్డలు ఉన్నట్లు వైద్యులు తెలిపారు. భయపడిన మల్లమ్మ కడుపు నొప్పి భరించలేక ఆదివారం ఉదయం సమీపంలోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఆదివారం ఉదయం నుంచి ఇంటి దగ్గర మల్లమ్మ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టపక్కల వెతుకుతుండగా సమీపంలోని వ్యవసాయ బావిలో శవమై కనిపించగా . విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మల్లమ్మ మృతదేహాన్ని వెలికి తీసి నర్సంపేట ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి గోవర్ధన్ తెలిపారు.



## రైల్వే స్టేషన్లలో టికెట్ లేకుండా ప్రయాణం ఇక కష్టమే..!



కామారెడ్డి , జూన్ 1 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి) రైల్వే స్టేషన్ లలో టికెట్ లేకుండా ప్రయాణం ఇక కష్టమే, ఇండియన్ రైల్వేలు కొత్త టెక్నాలజీతో ముందుకు వస్తున్నాయి. మెట్రో తరహాలో ఆటోమేటెడ్ ఎంట్రీ/ ఎగ్జిట్ గేట్లు త్వరలో రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేయనున్నారు. ఈ కొత్త వ్యవస్థ ఎలా పనిచేస్తుంది అంటే..ప్రయాణికులు టికెట్ను (ఫిజికల్ / డిజిటల్) స్కాన్ చేసి గేట్ ద్వారా ప్రవేశిస్తారు.టికెట్ లేకపోతే ఎంట్రీకి అనుమతి ఉండదు జస్ట్ లైక్ ఇప్పుడు మెట్రో స్టేషన్ లలో లాగే..ఇది ఎలక్ట్రానిక్ టికెట్ వాలిడేషన్ సిస్టమ్ (ఈటీవీ ఎస్) ఆధారంగా పనిచేస్తుంది.మొదటి దశలో 10 మెట్రో తరహా రైల్వే స్టేషన్లలో అమలు చేస్తారు అవి న్యూఢిల్లీ,, ముంబై, హైదరాబాద్, బెంగళూరు మొదలైనవి. ఈ కొత్త సిస్టమ్ ద్వారా ప్రయోజనాలు చూస్తే వేగవంతమైన ఎంట్రీ %c% ఎగ్జిట్ రద్దీ తగ్గుతుంది .టికెట్లు ఆటో వెరిఫికేషన్ మానవ తప్పిదాలు లేకుండా భద్రత పెరుగుతుంది అనధికారిక ప్రవేశం నివారణ అవుతుంది. ఇది డిజిటల్ టికెటింగ్కు సపోర్ట్ యు టి ఎస్, ఐ ఆర్ సి టీ సీ యాప్తో సమన్వయంతో. ట్రాకింగ్%c% రెవెన్యూ పెరుగుదల టికెట్లేని ప్రయాణాన్ని తగ్గించడమే కాకుండా డిజిటల్ఇండియా లక్ష్యానికి ఇది మరో బలమైన అడుగు.

## గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత

### -విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవాలి -చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి -ఏఐసీసీ ఓబీసీ కో ఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి గౌడ్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :జూన్ ,1 (తెలంగాణ పత్రిక): గౌడ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి పుట్టిన ఊరికి కన్న తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చి నేటి యువతకు ఆదర్శంగా నిలవాలని ఏఐసీసీ ఓబీసీ కో ఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి గౌడ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆదివారం హన్మకొండ హంటర్ రోడ్ లోని గౌడ హాస్టల్ భవనం లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 90 మంది విద్యార్థినీ, విద్యార్థులకు గోపా హన్మకొండ, వరంగల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కార్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గోపా హన్మకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షుడు డాక్టర్ చిర్ర రాజు గౌడ్, డాక్టర్ లక్ష్మీనారాయణ గౌడ్ లు సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కత్తి వెంకటస్వామి గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో గౌడ విద్యార్థులు ఎంతో మంది కష్టపడి చదువుల్లో రాణిస్తున్నారని, వారిని మరింత ఉత్తేజ పరుస్తూ, విద్యార్థులను ప్రయోజకులుగా, సమాజ సేవకులుగా, రాబోయే భావి భారతానికి నిర్దేశకులుగా తీర్చిదిద్దాలనే గొప్ప సంకల్పంతో గౌడ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (గోపా) ఆధ్వర్యంలో ఇలాంటి మహోన్నతమైన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా విద్యార్థినీ, విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని, సెల్ ఫోన్లు, మత్తు పానీయాలకు బానిసలై విద్యార్థుల భావి భారత జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కన్న కలలను వమ్ము చేయకుండా కష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలపై ఎంతో నమ్మకంతో కడు పేదరికంలో ఉన్నప్పటికీ వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని కష్టపడి చదివిస్తే స్నేహం ముసుగులో కొందరు విద్యార్థులు చెడిపోతూ చదువులను సర్వనాశనం చేసుకుంటున్నారని ఆందోళన చెందారు.గౌడ విద్యార్థులు ఐఏఎస్, మెడిసిన్,ఐపీఎస్, ఐఎఫ్ఎస్ లాంటి చదువు లపై గురిపెట్టి ఆ లక్ష్యాన్ని చేదించే దిశగా కష్టపడి చదవాలన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ లలో రాణించిన గౌడ జాతి ఆణిముత్యాలైన 90 మంది విద్యార్థినీ, విద్యార్థులకు నగదు పారితోషకం, షీల్డ్ తో పాటు శాలువాలు కప్పి, మెమొంటోలు ఇచ్చి ముఖ్య అతిథులచే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోపా మాజీ అధ్యక్షులు డాక్టర్ విజయ్ భాస్కర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, గౌడ ప్రతిభ పురస్కార్ కార్యక్రమ కన్వీనర్ వర్ధకొండ వేణుగోపాల్ గౌడ్, గోపా వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, బూర విద్యాసాగర్ గౌడ్, తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్, తాళ్లపెల్లి సురేష్ గౌడ్, డాక్టర్ బొమ్మెర కుమారస్వామి గౌడ్, బత్తిని రమేష్ గౌడ్, అంబాల సూర్యనారాయణ గౌడ్, గట్టు సత్య నారాయణ గౌడ్, వల్లాల జగన్ గౌడ్, పెరుమాండ్ల అనిల్ గౌడ్, పోశాల కుమారస్వామి, కంకటి సాగర్, వేముల మహేందర్ గౌడ్, మార్క రవి గౌడ్ పాల్గొన్నారు.

## గొల్లపల్లి గ్రామంలో శ్రీ రేణుకామాత మహోత్సవము



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)01 జూన్: గొల్లపల్లి గ్రామంలో శ్రీ రేణుకామాత మహోత్సవము ఆదివారం రోజున జరిగింది.బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆలయ నిర్మాణదాత వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గరి ఆధ్వర్యంలో గాత మూడు రోజులుగా ఆలయం కి సంబందించిన గణపతి పూజ, గురుపూజ, స్థాపిత దేవతాపూజ, సామూహిక బోనాల ఊరేగింపు తదితర కార్యక్రమములు జరిపినారు మూడురోజులనుండి జరిగిన ఈ కార్యక్రమాలు శ్రీమదనానంద స్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హోమాలు జరిపారు కుటుంబ సమేతంగా పాల్గొన్న ఆలయ నిర్మాణదాత వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గారు మరియు విగ్రహదాత శ్రీమతి %c% శ్రీ బాసంపల్లి వర్షకిరణ్ గౌడ్ గారు కుటుంబ సమేతంగా మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ ప్రభుత్వం పోలీసు సేవా పతకాలను ప్రకటన





సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 01 తెలంగాణ పత్రిక : రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు సేవా పతకాలను ప్రకటిస్తూ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసుశాఖలో పనిచేసే గ్రేహౌండ్స్కు చెందిన 9 మందికి శౌర్య పతకం దక్కింది. 16 మంది మహోన్నత సేవా పతకం, 92 మంది ఉత్తమ సేవా పతకం, 47 మంది కఠిన సేవా పతకం,461 మంది సేవా పతకం అందుకోనున్నారు.ఇక అవినీతి నిరోధక శాఖలో ఒకరికి మహోన్నత సేవా,నలుగురికి ఉన్నత సేవా, 17 మందికి సేవా పతకాలు దక్కాయి.విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖలో ఒకరికి ఉత్తమ సేవా,ఐదుగురికి సేవా పతకాలు వచ్చాయి. డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీస్ శాఖలోఇద్దరికి శౌర్య పతకం, ఒకరికి మహోన్నత పతకం,ముగ్గురికి ఉత్తమ సేవా,14 మందికి సేవా పతకాలు దక్కాయి. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్లో ఒకరికి మహోన్నత సేవా,ముగ్గురికి ఉత్తమ సేవా,15 మందికి సేవా పతకాలను ప్రభుత్వం ప్రకటించింది. ఈ పతకాలను తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎన్నికైన పోలీస్ అధికారులకు అందజేయబడతాయి.

## నూతన గృహప్రవేశానికి హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట జూన్ 01 (తెలంగాణపత్రిక) నర్సంపేట పట్టణానికి చెందిన బీజేపీ పార్టీ నాయకులు వల్లాల నరేందర్- లక్ష్మి నూతన గృహప్రవేశ కార్యక్రమం పుత్రిక లాస్య కి నూతన వస్త్ర ,ఫల పుష్పములతో ఒడినింపుట వేడుక కుమారుడు మణికంఠ కి పంచకట్టు కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ....ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు గూడూరు సందీప్, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు కూనమళ్ల పృథ్వీరాజ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్,యువ మోర్చా జిల్లా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, అచ్చ దయాకర్, కొంకీసా విగ్నేష్ గౌడ్, చిలువేరు అన్వేష్, జిల్లా ఎస్టి మోర్చా నాయకులు బానోత్ రమేష్, పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శులు సామల ప్రవీణ్ కుమార్,మాస్ శివ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు...

## స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన సిద్ధంగా ఉండాలి: బిజెపి

నర్సంపేట జూన్ 01 (తెలంగాణపత్రిక): ఖానాపురం మండల అధ్యక్షులు రాధారావు అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన కూడా సిద్ధంగా ఉండాలని, జడ్పీటీసి,ఎంపీటీసి,సర్పంచ్ ప్రతి వార్డులలో అభ్యర్థులను ఎంపిక చేసి అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి . . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాధారావు అశోక్ ,జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ ,జల్లి మధు , జిల్లా కౌన్సిల్ మెంబర్, మండల ఉపాధ్యక్షులు మండవ నరేష్, గోలి అరవింద్ రెడ్డి, కోడియాల యాకస్వామి, కోశాధికారి మండవ కనకదుర్గ , కార్యదర్శులు అటికె సునీత-కుమారస్వామి, గోంది కిరణ్ ,బానోతు అనిల్ ,షేక్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయ గోశాల నిర్వహణలో పూర్తిగా నిర్లక్ష్యం వహించడం ద్వారా కోడెలు పిట్టల రాలిపోయాయి

### వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు.

వేములవాడ, జూన్, 1, తెలంగాణ పత్రిక.ఆదివారం వేములవాడ నియోజకవర్గం బి బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చెల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా చీమ చిటిక్కుమన్న మాట్లాడే స్థానిక శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ కోడెల మృత్యువాత పడుతున్న ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ఆరు మాసాల క్రితం మంత్రి కొండా సురేఖ ఇచ్చిన సిఫారసు లేక తో ఒకరికి 60 కోడేలు కేటాయించడం ద్వారా ఈ పంపిణీ ఆగిపోయిన విషయం తెలిసిందే అని చెప్పారు. తెలంగాణలోనే ఇంట్లో శుభకార్యం జరిగిన ముందుగా రాజన్నకు మొక్కులు చెల్లించుకునే ఆనవాయితీలో భాగంగా ప్రతినిత్యం స్వామివారికి కోడెలు సమర్పిస్తున్నారని తెలిపారు.మరో వైపు గుడి బంద్ చేస్తారన్న ప్రచారంలో భాగంగా భక్తులు ప్రతినిత్యం వేలాదిగా తరలివస్తూ అత్యంత ప్రీతిపాత్రమైన స్వామివారికి నిజ కోడెను కూడా భక్తులు సమర్పించుకుంటున్నారని తెలిపారు. ఆరు మాసాలుగా కోడెల పంపిణీ ప్రక్రియ నిలిచిపోగా, దీంతో తిప్పాపూర్ గోశాలలో కేవలం 500 కోడెలు మాత్రమే ఉంచే స్థలంలో 1200 కు పైగా కోడెలను ఉంచడం ద్వారా అనారోగ్యం బారిన పడి సరియైన ఆహారం అందక మృత్యువాత పడుతున్నాయన్నారు. సాక్షాత్తు పశు వైద్యాధికారులే నిర్ధారించడం దురదృష్టకరమన్నారు. స్వామివారికి అత్యంత ప్రతిపాత్రమైన కోడె ముక్కు ద్వారా సాలిన 22 కోట్ల ఆదాయం వస్తుండగా కనీసం వాటికి ఆహారం పెట్టలేని దుస్థితిలో రాజన్న ఆలయ అధికారులు ఈ ప్రభుత్వం ఉండడం దురదృష్టకరం అన్నారు. 500 చోట 1200 కు పైగా కోడేలు ఉండడం కనీస ఆహారం లేక మృతి చెందడం లో అధికారులకు నాయకులకు కనీస మానవత్వం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అసలు రాజన్న కోడెలకు ఎంతమంది సిబ్బంది పని



చేస్తున్నారు, ఏమైనా వైద్య సదుపాయాలు కల్పించి మందులు కొనుగోలు చేశారా మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. చనిపోయిన తర్వాత మాత్రమే అధికారులు హడావిడి చేస్తూ పంపిణికి సిద్ధమవుతున్నట్లు కలెక్టర్ ప్రకటన చేస్తున్నారు. గతంలో జరిగిన అవకతవకలను దృష్టిలో పెట్టుకొని తప్పనిసరిగా పకడ్బందీగా పంపిణీ జరగాలని సూచించారు. ఇకపై రాజన్న కోడెలకు శాశ్వత పరిష్కారంగా 50 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి వాటిని కాపాడి భక్తుల మనోభావాలను గౌరవించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే భక్తుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. రాజస్థాన్ ప్రాంతంలో 2వేల ఎకరాల్లో 1లక్ష 50 వేల కోడెలను సంరక్షిస్తున్నారని అక్కడిలాంటి ప్రదేశాలకు వెళ్లి అధ్యాయనం చేసి కాపాడాలని సూచించారు.

## యువత సమాజసేవను బాధ్యతగా భావించాలి

### - యువత చెడు వ్యసనాలకు బానిసై భవిష్యత్తును కారబ్ చేసుకోవద్దు:- డి.సి.పి మధుకర్ స్వామి



దుబ్బాక ప్రతినిధి, జూన్01(తెలంగాణ పత్రిక):యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి భవిష్యత్తును పణంగా పెట్టద్దని డీసీపీ మధుకర్ స్వామి, ప్రొఫెసర్ కే.హుస్సేన్ పేర్కొన్నారు. ఆదివారం దుబ్బాకలో తౌడ సత్యనారాయణ సారధ్యంలో అఖిలా రాజ్ పౌండేషన్ ఆవిర్భావ సభలో పాల్గొని మాట్లాడారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీకి అను కూలంగా మారాల్సిన అవసరం ఉందని, అవకాశాలను అందిపుచ్చు కోవాలంటే కాలానికి అనుగుణంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. సమయాన్ని భవిష్యత్తు నిర్మాణానికి దృష్టి పెట్టాలని, పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి ఆన్లైన్ అవకాశాలు ఉపయోగించుకోవాలని కోరారు. సమాజ సేవను యువత సామాజిక బాధ్యతగా భావించాలని, అప్పుడే సమాజంలో అసమానతలు తొలగుతాయని పేర్కొన్నారు. మారుతున్న కాలంలో మానవతా విలువలు పతనంఅవుతున్నాయని, యువత పెద్దలను గౌరవించడం, గ్రామాలను ప్రేమించడం అలవర్చుకోవాలని సూచించారు. ప్రపంచీకరణ నేపథ్యంలో దేశాల మధ్యల సరిహద్దులు చెరిగి పోయాయి అని ప్రపంచం ఒక కు గ్రామంగా మారిన నేపథ్యంలో దానికి అనుగుణమైన జ్ఞానాన్ని యువత సంపాదించడం అలవర్చుకోవాలని కోరారు. యువత బాధ్యతగా సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని, మనిషిని, మనిషి ప్రేమించగలిగినప్పుడే మానవత్వం నిలబడుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలను, జాగ్రత్త చేయాల్సిన అవసరం స్వచ్ఛంద సంస్థలపై ఉందని, చట్టాలపై అవగాహన, మహిళల రక్షణ, ఆధునిక వ్యవసాయం లాంటి సంస్థలు దృష్టి సారించాలని కోరారు. సమాజంలో విద్య అందరికీ సమానంగా అందినప్పుడు పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందని, నిరుపేద విద్యార్థులకు విద్య అందడానికి స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అఖిలా రాజ్ ఫౌండేషన్ సమాజానికి పూర్తివంతమైన కార్యక్రమాలు నిర్వర్తించి సమాజంలో తనదైన పాత్రను పోషించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్పై తౌడ సత్యనారాయణ మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన పరిస్థితుల ప్రభావం తనపై అపారంగా ఉందని, తాను చిన్నతనంలో ఎదుర్కొన్న కష్టాలు మరెవరు ఎదురుకోవద్దని భావించి ఈ సంస్థను స్థాపించినట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద విద్యార్థులకు చేయూత ఇవ్వడమే ఈ సంస్థ ప్రధాన ఆశయమని పేర్కొన్నారు. సమాజంలో నిరాతనకు గురి అవుతున్న వృద్ధులు, క్షణికావేశంతో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు వారిని అక్కున చేర్చుకొని ఫౌండేషన్ వారిని ఆదరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్య కిరణ్ పోలీస్ ఇనిస్ట్యూట్ కరస్పాండెంట్ భాగ్య కిరణ్, వలి, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జక్కుల వెంకట్, ఓయూ నాయకులు శ్రీకాంత్, కేయూ నాయకులు శివకుమార్, వర్తక సంగం నాయకులు రాజు, నాగేందర్, మాజీ ఎంపిటిసి దేవేందర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మల్లయ్య, రామకృష్ణ, ఫౌండేషన్ నిర్వాహకులు కుంభాల రవి, రామ్ రెడ్డి, భాస్కర్, రాజు, సాయిలు, రవి, శ్రీనివాస్, నరేష్, భీమ్ రాజు, లక్ష్మణ్ కుమార్ నవీన్ పాల్గొన్నారు.

## మానవ హక్కుల సంఘం తెలంగాణ కార్యదర్శిగా ఎన్.నాగభూషణం రెడ్డి

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 01 తెలంగాణ పత్రిక : తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం కార్యదర్శ గా శ్రీ రామ క్యాటరింగ్ అధినేత, బిజెపి నాయకుడు ఎన్.నాగభూషణం రెడ్డి ని జాతీయ మానవ హక్కుల చైర్మన్ యం. శుభారెడ్డి,తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చల్లా గీతా రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎన్.నాగభూషణంరెడ్డి మాట్లాడుతూ నామీద నమ్మకముతో నాకు అప్పుచెప్పిన బాధ్యతలను నెరవేరుస్తానని,శుభారెడ్డి,చల్లా గీతా రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే మీరు ఎల్లప్పుడూ మమ్మల్ని సంప్రదించవచ్చు ఎన్.నాగభూషణం రెడ్డి తెలియజేస్తూ బాధ్యతాయుతంగా నా వంతు కృషి చేస్తానని అన్నారు.



## మల్లికార్జున స్వామి జాతరలో నిర్మల రెడ్డి ఘనంగా పూజలు



సంగారెడ్డి జూన్ 1 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి.....సంగారెడ్డి జిల్లా కంది మండలం చిదురుప్ప గ్రామంలోని మల్లికార్జున స్వామి జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. టీజీ ఐఐ సి చైర్ పర్సన్ నిర్మలారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు నిర్మల రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఆమె మాట్లాడుతూ మల్లికార్జున స్వామి జాతరలో చిదురుప్ప గ్రామంలో స్వామి ఆశీస్సులు గ్రామంలోనే కాదు అన్ని గ్రామాల్లో నియోజకవర్గం మొత్తము ఆ యొక్క మల్లికార్జున స్వామి అండదండలతో మనము పైకి ఎదుగుతున్నామని ఆమె తెలపడం జరిగినది. మనుషులమందరము దేవుళ్లకు మంగళ హారతులు ఇచ్చి పట్టు వస్త్రాలు పెట్టి నట్లయితే మనకు దేవుడి యొక్క ఆశీర్వాదాలు ఉంటాయని ఆమె తెలియజేశారు. కమిటీ నెంబర్స్ అందరు కలిసి ఘనంగా సన్మానించిన నిర్మల రెడ్డికి అందరూ కృతజ్ఞతలు తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘుగౌడ్, నాయకులు శ్రీశైలం, మహేషగౌడ్ గౌడ్ పాల్గొన్నారు.

## మంత్రి చేతుల మీదుగా విత్తనోత్పత్తి కార్యక్రమం

సంగారెడ్డి జూన్ 1 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...రైతులే స్వయంగా విత్తనాలు తయారు చేసుకునే కార్యక్రమాన్ని సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మరియు కుటుంబ అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి రాజనర్సింహ చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని మండలాలలో ఈ కార్యక్రమాన్ని చేపడతామని ఆయన పేర్కొన్నారు. విత్తనాలు అధిక ధరలకు కొనే బదులు విత్తన ఉత్పత్తి కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు పర్యవేక్షణ జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి విత్తనాలను మనం తయారు చేసుకుని మనమే మళ్లీ నాటుకోవడం మంచిదని శివప్రసాద్ తెలపడం జరిగినది సోమవారం రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ ఇలా తయారు చేసుకోవాలో కార్యక్రమాన్ని చేతులమీదుగా విత్తన ఉత్పత్తి కార్యక్రమం మొదలు పెడతారని ఆయన తెలపడం జరిగినది. రైతులందరూ ఈ యొక్క విత్తన ఉత్పత్తి కార్యక్రమానికి భారీ ఎత్తున హాజరుకావాలని ఆయన తెలియజేశారు.



## శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

### కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి అధ్యక్షులు

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 01:శేరిలింగంపల్లి నియోజకవర్గ గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం లో కాంగ్రెస్ ఇంచార్జ్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మహేశ్వర్ గౌడ్ , తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. గచ్చిబౌలి డివిజన్నల్లగండ్ల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో కళ్యాణ మహోత్సవం మరియు పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది జాతర అంగరంగ వైభవంగా వైభవోపేతంగా జరిగింది. శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ కార్పొరేటర్ పూజిత శ్రీ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం పూజా కార్యక్రమాలు జాతర. స్వామివార్ల ఊరేగింపు మరియు భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం వేడుక ఘనంగా గొప్ప వైభవోపేతంగా బ్రాహ్మణోత్తము లచే కళ్యాణం చూడముచ్చటగా జరిపించారు. కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అందరికీ ఆహ్వానిస్తూ వచ్చిన పెద్దలకు నాయకులకు శాలువాలతో సత్కరించి కళ్యాణానికి వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మహేశ్వర్ గౌడ్ ఈ కళ్యాణోత్సవానికి హాజరు కావడం జగదీశ్వర్ గౌడ్ సన్మానించడం వేడుకగాని జరిగింది శేర్లింగంపల్లి ప్రజలకు నల్లగండ్ల ప్రజలకు సంతోషదాయకం. ప్రతి సంవత్సరం ఇలాగే భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం వైభోపేతంగా జరుపుకోవడం ఆనంద్ దాయకమని శ్రీ జగదీశ్వర్ గౌడ్ దంపతులను అభినందించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది. బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భ్రమరాంబ మల్లికార్జున స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొని జగదీశ్వర్ గౌడ్ ప్రతి సంవత్సరం కల్యాణోత్సవం చేయడం సంతోషిదాయకమని దంపతులను అభినందించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ గౌడ్ కూడా పాల్గొనడం కాంగ్రెస్ పార్టీ



అధికారంలో ఉన్నందున శేరిలింగంపల్లి ప్రజలకు కూడా ఆనందం. బేరి రామ్ చందర్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యంగా హిందూ ధర్మాన్ని పాటించే ప్రజలందరూ ఆధ్యాత్మికంగా దేవదేవతలను పూజించేవారు ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ భగవంతుని దర్శించుకుంటూ ఆశీర్వాదం తీసుకోవడం గొప్పగా ఉంటుందని మనశ్శాంతిగా ఉండటానికి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలని తమ వంతు సహకారం నిర్వాహకులకు అందిస్తున్నందుకు బేరి రామచందర్ యాదవ్ మరొకసారి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ దంపతులు ఉద్దేశించి హృదయపూర్వకంగా అభినందించారు. నల్లగండ్ల ప్రజలు గచ్చిబౌలి డివిజన్లోని ప్రజలతోపాటు శేరిలింగంపల్లి అభిమాన గణం నాయకులు కార్యకర్తలు పాల్గొనడం విశేషం. ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మహేష్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు అనేక మంది పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని జగదీశ్వరి గౌడ్ దంపతులను సన్మానించారు. మాజీ కౌన్సిలర్లు ముఖ్య నాయకులు, శ్రీమతి సునీత ప్రభాకర్ రెడ్డి వారి బృందం పాల్గొని పూజా కార్యక్రమాల్లో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, జయా రెడ్డి, ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ బోటిక్ ప్రోప్రైటర్ కుషన్ రెడ్డి, అందిన కిరణ్ యాదవ్ బేరి చంద్రశేఖర్ యాదవ్, యువజన నాయకులు రాజు, లవణాచారి, మరి కాలనీ పెద్దలు మహిళా సోదరులు యోజన నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు ప్రజలు పెద్దెచ్చిన పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు,

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి జూన్ 1 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.సహకార రంగంలో నిజాయితీగా అధికారిగా పనిచేసిన ఖుర్షీద్ సేవలు అభినందనీయమని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులి అన్నారు. జిల్లా సహకారి అధికారిగా భద్రాద్రి జిల్లాలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన సయ్యద్ ఖుర్షీద్. అభినందన సభ జరిపారు. శనివారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన అభినందన కార్యక్రమంలో,కొత్వాల, మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసిన కృషి అభినందనీయుడు అన్నారు సహకార రంగానికి ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్క ఉద్యోగి స్పూర్తిగా తీసుకొని విధులు నిర్వహించాలని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ అధ్యక్షులు అమరనేని రామారావు, టి.జి.ఎస్ జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, ప్రస్తుత భద్రాద్రి జిల్లా సహకార అధికారి అవధానుల శ్రీనివాస్, రిటైర్డ్ డిసిఎం కే వెంకటేశ్వర్లు, సీతారాములు,



రమేష్, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ కే సందీప్, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, సహకార సిబ్బంది సొసైటీ సిబ్బంది, ఖుర్షీద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చదువుకు పేదరికం అడ్డు కాదు -విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదవాలి

### -ఉప్పరిగూడ మాజీ సర్పంచ్ బూడిద రాంరెడ్డి
### -ఉత్తమ విద్యార్థులకు గౌరవ పురస్కారాలు అందజేత



ఇబ్రహీంపట్నం జూన్ 01 (తెలంగాణ పత్రిక):-పదవ తరగతి,ఇంటర్మీడియట్,ఎంసెట్ లలో 2025 సంవత్సరానికి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన విద్యార్థులకు కేఎంఆర్ గార్డెన్స్ లో ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను బూడిద రాంరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి అందించారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్వో వెంకటాచారి,ఎంపీడీవో నరేందర్ రెడ్డి,ద మిషన్ ఫౌండర్ ఆఫ్ చైర్మన్,ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు హాజరై విద్యార్థులకు తమ నిజ జీవితంలో ఎదుర్కొన్న కష్టసుఖాలు కూలంకషంగా వివరించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు,విద్యార్థులకు తల్లిదండ్రులతో పాటు తమ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి పురస్కారాలు,జ్ఞాపికలు అందించి శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బూడిద రాంరెడ్డి మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాదని ప్రతి ఒక్క విద్యార్థి ఈ విషయాన్ని తెలుసుకొని చాలా కష్టపడి అభివృద్ధిలోకి రావాలని తన చిన్ననాటి జ్ఞాపకాలను విద్యార్థులకు ఉదాహరణగా వివరించారు.ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసినటువంటి ప్రముఖులను బూడిద రామ్ రెడ్డి ఘనంగా శాలువాలతో సత్కరించారు.ఈ యొక్క కార్యక్రమంలో ఉప్పరిగూడ గ్రామస్తులు,పెద్దలు,మాజీ ఉప సర్పంచ్ బూడిద నరసింహ్మారెడ్డి,రాయపోల్ మాజీ ఎంపీటీసీ గంగిరెడ్డి జ్యోతి భాస్కర్ రెడ్డి,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,విద్యార్థులు,యువకులు పాల్గొన్నారు.

## ఉప్పెనలా ఎగిసే ధైర్యం తిరుగులేని జననాయకుడు టూరిజం చైర్మన్ కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

### ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్

తెలంగాణ పత్రిక, నల్లగొండ జూన్ 1:సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐఎన్టీయూ రాష్ట్ర కార్యదర్శి బంటు చుక్కయ్య గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగాజరిగాయి.జన్మదిన వేడుకలలో భాగంగా పట్టణ పరిసర ప్రాంత ప్రజలు కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రామ్మూర్తి తో కలిసి చొక్కయ్య గౌడ్ రోగులకు పండ్లు పంపిణీ చేశారు.వారి వెంట కౌన్సిలర్ షఫీ ఉల్లా, వెలుగు ఎంకన్న, గట్టు శ్రీనివాస్, ఆమనగల్లు గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ కోల సైదులు, వేములపల్లి మండల ఓబిసి సెల్ అధ్యక్షులు కోల పెద్ద సైదులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# రాష్ట్రస్థాయి ప్రదర్శనకు నిజాంపూర్ (కె )పాఠశాల ఉపాధ్యాయులు



సదాశివపేట,జూన్ 1, ( తెలంగాణ పత్రిక)రాష్ట్రస్థాయి విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాల అభివృద్ధిలో వివిధ అభ్యసనా పద్ధతులు ( బెస్ట్ ప్రాక్టీస్) లలో ఉత్తమ ప్రదర్శనకు సదాశివపేట మండలంలోని నిజాంపూర్ కె ప్రాథమిక పాఠశాలలోని ప్ర ధా నో పా ధ్యా య ు లు రామకృష్ణ మరియు ఉపాధ్యాయులు సునీతలు ఎంపిక కాబడ్డారని మండల విద్యాధికారి శంకర్ తెలియజేశారు. రాష్ట్రం లోని అన్ని జిల్లాల నుంచి నూతన అభ్యసన ప్రక్రియ ప్రదర్శనలకు సంబంధించి జిల్లా స్థాయిలో నిర్వహించి, అందులో ఉత్తమ ప్రదర్శనకు ఎంపికైన వాటిని రాష్ట్రస్థాయికి పంపించాలని ప్రభుత్వం ఆయా జిల్లా విద్యాశాఖలకు సూచించింది. సంగారెడ్డి జిల్లా స్థాయిలో 29 మంది ప్రదర్శనలో పాల్గొనగా జిల్లా కలెక్టర్ చైర్ పర్సన్ గా ఉన్న కమిటీ నలుగురిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసిందన్నారు. ఆ నలుగురిలో నిజాంపూర్ కె ప్రాథమిక పాఠశాలకు చెందినరామకృష్ణ మరియు సునీత లు ఎంపిక కాబడ్డారని మండల విద్యాధికారి శంకర్ తెలియజేశారు.వీరిని మండల విద్యాధికారి శంకర్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సిఆర్పిలు అభినందించారు.

# ప్రజా వాణి రద్దు



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 1జగిత్యాల కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ఆవిర్భావ అవతరణ దినోత్సవ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా మరియు జిల్లా వ్యాప్తంగా నిర్వహించుటకు ప్రభుత్వ ఆదేశంలో ఉన్నందునప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన యుఫ్ టీవీ సీఈఓ ఉదయ నందన్ రెడ్డి..



వీణవంక ప్రతినిధి, జూన్ 1( తెలంగాణ పత్రిక).వీణవంక మండల కేంద్రంలో శనివారం బొమ్మ సరోజన – అశోక్ గౌడ్ కుమార్తె శిరీష – మహేష్ వివాహనికి,యుఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ నందన్ రెడ్డి హాజరై,నూతన వధూవరులనుఆశీర్వాదించారు.ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభాకర్, సమ్మిరెడ్డి, అమృత ప్రభాకర్,చిట్టీ,మర్రి రవి, అప్పని కొమురయ్య,దసారపు లోకేష్, చెందు, వంశీకృష్ణ, తోట్ల రాకేష్, నాగరాజు, తాళ్లపెల్లి కుమారస్వామి,కోరే రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య



మల్లాపూర్ జూన్ 1 2025 (తెలంగాణ పత్రిక) జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలో విషాదం చోటుచేసుకున్నది. మల్లాపూర్ మండల కేంద్రంలోని ఒడ్డెర కాలనీకి చెందిన దండుగుల శ్రీనివాస్ (22) అనే యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సమస్యల కారణంగా గత కొంతకాలంగా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాడని, దీంతో జీవితంపైన విరక్తి చెంది ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని స్వాదీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. బంధువుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అక్రమ వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

**- వడ్డీ వ్యాపారులపై కొరడా**
**- జిల్లా వ్యాప్తంగా 11 మండలాలలో 20 బృందాలచే ఆకస్మిక దాడులు.**
**- ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– జూన్ 01 :– ఆదిలాబాద్ జిల్లాలో 11 కేసుల నమోదు, పలు నిందితుల అరెస్టువడ్డీ వ్యాపారుల వద్ద నుండి ప్రామిసరీ నోట్లు, స్టాంప్ పేపర్లు, చెక్కులు, రిజిస్టర్లు, స్థలాల డాక్యుమెంట్స్ స్వాధీనం.ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల, రూరల్, బోథ్, భీంపూర్, తాంసి, బేల, ఉట్నూర్, ఇంద్రవెల్లి, గుడిహత్నూర్ మండలాలలో ఏకకాలంలో ఆకస్మిక దాడులు.

## లైసెన్సు లేని వడ్డీ వ్యాపారస్తులపై కఠిన చర్యలు....

రైతులు, అమాయక ప్రజల నడ్డి విరుస్తూ వారి రక్తాన్ని పిండి పీడిస్తున్న వడ్డీ వ్యాపారులపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ కఠినంగా వ్యవహరిస్తున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రెండవసారి ఏకకాలంలో 11 మండలాలలో 20 బృందాలచే ఆకస్మిక దాడి నిర్వహించడం జరిగింది. ప్రజల వద్ద వడ్డీ పేరుతో వారి నడ్డి విరుస్తూ ప్రజల రక్తాన్ని పిండి పీలుస్తున్న అక్రమ వ్యాపారస్తుల గుండెల్లో ప్రశాంతత లేకుండా జిల్లా ప్రజలకు న్యాయం చేసే విధంగా జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ వ్యాపారాలు నిర్వహించకుండా కఠినమైన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేస్తూ వారి ఆటలను కట్టడి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఆసాంఘిక కార్యకలాపాలను రూపుమాపడమే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రధమ లక్ష్యం అని తెలిపారు. వారి ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లాలో శనివారం ఏకకాలంలో 11 మండలాలలో 20 బృందాలచే దాడులు నిర్వహించగా 11 కేసుల నమోదు అయినట్లు వివరించారు. వడ్డీ వ్యాపారుల వద్ద నుండి ప్రామిసరీ నోట్లు, బ్యాంకు చెక్కులు, రిజిస్టార్లు, స్థలాల ఇళ్ళ డాక్యుమెంట్లు, వంటి వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అమాయక ప్రజలను మోసం చేస్తూ ప్రజల అవసరాలకు అధిక వడ్డీలను వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారం నిర్వహించడం చట్టరీత్యా నేరం అని తెలియజేస్తూ, వడ్డీకి డబ్బులు ఇచ్చి దానికి బదులుగా భూమిని తమ పేర్లపై సేల్ డీడ్లను చేసుకోవడం మోసం, చట్టరీత్యా నేరం, అమానుషమని పేర్కొన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో 4 కేసులు నమోదు.ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో 1 కేసు నమోదు.మావల పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులు నమోదు. ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో 2 కేసులు నమోదు. బీమ్పూర్ పోలీస్ స్టేషన్ నందు ఒక కేసు నమోదు. తాంసి పోలీస్ స్టేషన్ నందు ఒక కేసు నమోదు. కేసులు నమోదు అయిన వారిపై ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలో సెక్షన్ 3 (5)(బి) తెలంగాణ ఏరియా మనీ లెండర్స్ ఆక్ట్ 1349 కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వారి వివరాలు ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితురాలు ఫిర్యాదు మేరకు నిందితుడు అదేమల్ల నారాయణరెడ్డి అక్రమంగా తన ఇల్లుని వడ్డీ చెల్లించలేరని కారణంగా సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని ఫిర్యాదుతో అతనిపై కేసు తెలంగాణ మనీ లెండర్స్ ఆక్ట్ తో నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.వడ్డీ నిర్వహిస్తున్నారు అనే విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణంలో ఉండే మోహన్ ఇంట్లో తనిఖీ చేయగా అతని వద్ద వివిధ వ్యక్తులకు పేపర్లు, మరికొన్ని పత్రాలు లభించినట్లు, వాటిని స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అధిక వడ్డీలతో ప్రజల రక్తాన్ని పిండిస్తునాడనే సమాచారాన్ని అందుకున్న జిల్లా పోలీస్ యంత్రాంగం రవీంద్ర నగర్ కు చెందిన ఉత్తూర్వార్ ఆనంద్ ఎస్ /ఓ రామచంద్ర ఇంటిని దుకాణాన్ని తనిఖీ చేయగా అతని వద్ద వివిధ వ్యక్తుల పేరు పై ఉన్న చెక్కులు – ఐదు ప్రామిసరీ నోట్లు రెండు, నాన్ జ్యూడీషరీ బాండ్ పేపర్లు రెండు, లభ్యమైనట్లు అతనిపై తెలంగాణ మనీ లీడర్స్ చట్టం కింద కేసు నమోదు చేయబడినట్లు తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు అప్పుగా తీసుకున్న బియ్యానికి మూడు శాతం వడ్డీతో నాలుగు సంవత్సరాలు వడ్డీ చెల్లించిన తర్వాత ఆర్థిక ఇబ్బందులు కారణంగా చెల్లించలేకపోయిన ఫిర్యాదు గారు ఈ యొక్క స్థలాన్ని అక్రమంగా సేల్ డీడ్ చేసుకొని బాధితుని అన్యాయం చేసిన నిందితురాలు నార్లవర్ రాధిక , భర్త సాంబశివు లపై తెలంగాణ మనీ లెండర్స్ ఆక్ట్ తో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఆదిలాబాద్ టు టౌన్ పరిధిలోఅధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం వరలక్ష్మి నగర్ కు చెందిన మేరకు మరాటే హేమంత్ కుమార్ ఎస్/ఓ దశరథ్ ఇంటి నందు తనిఖీ చేయగా, దాదాపు 5% కన్నా ఎక్కువ వడ్డీలు వసూలు చేస్తూ ఉండడం జరిగిందని, ఇతని ఇంటి వద్ద 20 చెక్కులు 21 డాక్యుమెంట్లు 27 ప్రామిసరీ నోట్లు ఒక మోడిగేజ్ డాక్యుమెంట్ లభించిందని ఇతనిపై తెలంగాణ మనీ లెండర్స్ ఆక్ట్ తో కేసు నమోదు చేయడం జరిగింది. మావల పోలీస్ స్టేషన్ పరిధిలో అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని సమాచారం ఎంప్లాయిస్ కాలనీకి చెందిన మేరకు ఏనుగు లక్ష్మారెడ్డి ఇంట్లో తనిఖీ చేయగా, ఎలాంటి లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నట్లు అతని వద్ద రెండు డైరీలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అధిక వడ్డీ వ్యాపారం చేస్తున్న టీచర్స్ కాలనీకి చెందిన గోపిడి నవీన్



రెడ్డి ఎస్/ఓ మోహన్ రెడ్డి ఇంటిని తనిఖీ చేయగా అతని వద్ద ఆరు ప్రామిసరీ నోట్లు లభ్యమైనాయని అతనిపై తెలంగాణ మనీ లీడర్స్ ఆక్ట్ తో కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు. అధిక వడ్డీ పేరుతో, ఫైనాన్స్ పేరుతో, ప్రజల నడ్డి విరుస్తున్న సమాచారం మేరకు రాంపూర్ ఆర్ గ్రామం నందు అన్నం ప్రభాకర్ ఎస్/ఓ గంగారెడ్డి ఇంటిని తనిఖీ చేయగా అతని వద్ద అక్రమంగా అనుమతులు లేకుండా ఫైనాన్స్ అధిక ధరలకు నిర్వహిస్తున్నారని అతని వద్ద ఒక ఫైనాన్సు డైరీ ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అధిక వడ్డీ పేరుతో, అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారం నిర్వహిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని సమాచారం మేరకు దాడి చేయగా భీమ్సరి గ్రామం నందు గౌరు రమేష్ ఎస్/ఓ మల్లయ్య అనే వ్యక్తి వద్ద రెండు ప్రామిసరీ నోట్లు రెండు చెక్కులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని అతనిపై తెలంగాణ మనీ లెండర్స్ ఆక్ట్ పై కేసు నమోదు చేయడం జరిగింది . తాంసి పోలీస్ స్టేషన్ పరిధిలోఅక్రమంగా రైతుల వద్ద అధిక వడ్డీలు వసూలు చేసే కపర్ల గ్రామానికి చెందిన గంద్రత్ అశోక్ ఎస్/ఓ చిన్నబాబు అనే వ్యక్తి ఇంటిని తనిఖీ చేయగా అతని వద్ద గిఫ్ట్ డీడ్లు, సేల్ డీడ్లు మూడు, 5 కాళీ బ్యాంకు చెక్కులు , ఒక ప్రామిసరీ నోటు, ఒక నాన్ జుడిషియరీ స్టాంపు పేపరు, ఖాళీ సంతకం చేసిన వైట్ పేపర్లు లభించాయని అతనిపై తెలంగాణ మనీ లెండర్స్ ఆక్ట్ తో కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు.బీంపూర్ మండలంలో అక్రమ వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న నిపాని గ్రామం లోని జిట్ట సుదర్శన్ రెడ్డి ఎస్/ఓ కిష్టారెడ్డి, ఇంటిని తనిఖీ చేయగా అతని వద్ద 7 స్టాంప్ పేపర్లు,ఒక పట్టా పాస్ బుక్ పేపర్లు లభించాయని అతనిపై తెలంగాణ మనీ లెండర్స్ ఆక్ట్ తో కేసు నమోదు చేయడం జరిగింది.

# భాధ్యత గల పదవిలో ఉన్నప్పుడు చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి

**- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి మాటలను ఖండించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి**

కరీంనగర్ టౌన్, జూన్1(తెలంగాణ పత్రికకేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ మాటలు అర్థరహితంగా ఉన్నాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యుద్ధంపై వాస్తవాలు మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దేశద్రోహి అనడాన్ని ఇందిరాగాంధీని విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఆనాడు పాకిస్థాన్ అరాచకాలు చూసి బంగ్లాదేశ్ ప్రజలకు విముక్తి కల్పించిన ఘనత ఉక్కు మహిళ ఇందిరాగాంధీకే దక్కుతుందని ఇప్పటిలాగా అమెరికా జోక్యం చేసుకుని యుద్ధం ఆపాలని చూస్తే ఇందిరాగాంధీ వినలేదని ఇందిరా గాంధీ పోరాటపటిమను మెచ్చుకొని బిజెపి వ్యవస్థాపకులు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి దుర్గా మాతాగా అభివర్ణించారని బండి సంజయ్ కుమార్ కు చరిత్ర తెలువకపోతే తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. పది సంవత్సరాలు బిఆర్ఎస్ తో అంటగాగి పార్లమెంటులో అన్ని బిల్లులకు బిఆర్ఎస్ ఎంపిల మద్దతు తీసుకొని బిఆర్ఎస్ అవినీతిలో భాగస్వాములైన మీరు ఇప్పుడు బిఆర్ఎస్ కు కాంగ్రెస్ కు ముడి పెట్టడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.ల్ వర్షాలు పదిహేనురోజులు ముందు వచ్చినప్పటికి రైతుకు ఎటువంటి నష్టం జరుగకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని సకాలంలో ధాన్యం కొనుగోలు పూర్తి చేసినందుకు ప్రశంసించాల్సింది పోయి విమర్శించడమేంటని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.పది సంవత్సరాలుబిఆర్ఎస్,బిజెపి కలిసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినప్పటికి చిత్తశుద్ధితో ఆరు గ్యారంటీలను అమలు పరస్తున్నామని అన్నారు.రాజీవ్ యువవికాసం ద్వారా స్వయంఉపాధి కల్పన కల్పించడాన్ని మరియు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు



చేయడాన్ని చూసి తట్టుకోలేక ఉనికి కోసం విమర్శిస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,శ్రవణ్ నాయక్,గుండాటిశ్రీనివాస్ రెడ్డి,కుర్రపోచయ్య,మ్యాకలనర్సయ్య,ఎట్టం వేణు, మేరాజ్,మాసుం ఖాన్,అంజయ్య,నదీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రచకార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలి

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన రి కార్యదర్శి బోగే ఉపేందర్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక):కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కొడులను వెంటనే రద్దు చేయాలని ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారము రోజున తిర్యాణి మండలా కేంద్రంలోని కుమురం భీం కమ్యూనిటీ హాల్ లో భవన నిర్మాణ కార్మిక సంఘం–ఏఐటియుసి మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన వారికి కనీస పెన్షన్ 5000 రూపాయలు చెల్లించాలని,అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అన్నారు,పిల్లల పెళ్లిలకు రూ.2 లక్షల, మెటర్నేటి 1లక్ష ఇవ్వాలని,ప్రమాదంలో మరణిస్తే 25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, ఆన్లైన్ థంబ్ ను వెంటనే తొలగించాలని,పాత పద్ధతిలోనే క్లయిమ్స్ కొనసాగించాలని డిమాండ్ చేసారు,రాష్టంలో ఖాళీగా ఉన్న లేబర్ ఆఫీసర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయి కేంద్ర ప్రభుత్వం కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మికుల చట్టాల నుంచి 29 కార్మిక చట్టాలను విడదీసి నాలుగు లేబర్ కోడులుగాతయారుచేశారని ,వీటిని వెంటనే రద్దుచేసి 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.జులై 5న జరిగే దేశ వ్యాపిత సమ్మెను కార్మికులందరు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్మికులు అధ్యక్షుడు జంగు, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగం మోగిలి




గౌడ్,సీనియర్ నాయకులు వెంకన్న, సంతోస్, రవి,భీం రావు,లక్ష్మణ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# యువత చెడు వ్యసనాలకు అలవాటు పడవద్దు

మునగాల – ప్రతినిధి, జూన్ 1, (తెలంగాణ పత్రిక)యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా భవిష్యత్‌పై దృష్టి సారించాలని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు కేంద్ర బిందువు వంటివారు యువత, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయిలో నిలిచి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలన్నారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడిచి తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు. యువకులు గంజాయి, మద్యం, జూదం వంటి చెడు వ్యసనాలకు, ఇతర చెడు మార్గాల వైపు మరల కుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఉద్యోగాలు సంపాదించి, తమ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, గ్రామానికి, జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఎస్సై సూచించారు. గ్రామంలో ఒక్కరికి ఉద్యోగం వస్తే గ్రామంలో పది మంది తన వెంట వస్తారని అన్నారు. అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని సంఘవిద్రోహ శక్తులు వీరిని ప్రలోభాలకు గురిచేసి వీరిని చెడు మార్గం వైపు నడిచేలా ప్రోత్సహిస్తారు. వారి ప్రలోభాలకు లొంగకుండా మంచిని ఎంచుకుని సమాజ శ్రేయస్సుకు యువత పాటు పడాలని ఎస్సై సూచించారు.



# భూ భారతి సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల పట్టణం(తెలంగాణ పత్రిక) జూన్ 1కలెక్టరేట్ ఐ డి ఓ సి మీటింగ్ హాల్లో భూ భారతి సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ప్రసాద్.భూ భారతి గ్రామ సభల్లో రెవెన్యూ సమస్యలని పరిష్కరించాలని - జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో సమావేశ మందిరంలో తహసిల్దార్ లతో జరిగిన సమీక్ష సమావేశంలో వచ్చే నెల జూన్ మూడు నుండి ఇరవై వరకి జగిత్యాల అన్ని మండలాల్లో ఊరూరా జరిగే భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో అన్ని రకాల భూ సమస్యలని పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశానికి ముందే రెండు రోజులు గ్రామాల్లో ప్రచారం చేసి,దరఖాస్తు ఫారం లను అందుబాటులో ఉంచాలని చెప్పారు.తహసిల్దార్,నాయబ్ తహసీల్దారు రెండు టీములు లుగా ఏర్పడి ఎప్పటికప్పుడు అన్ని రకాల భూసమస్యలను పరిశీలించి విచారణ చేసి తగు ఉత్తర్వులు జారీ కోసం నిర్దేశిత సమయంలో నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశం లో అడిషనల్ కలెక్టరు బీ.ఎస్.




లత,జగిత్యాల,కోరుట్ల,మెట్పల్లి ఆర్డీవో లు, జగిత్యాల జిల్లా,మండలాల తహసీల్దార్లు,నాయబ్ తహసీల్దార్లు,గిర్దావర్లు పాల్గొన్నారు.

# గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ చేయూత

**- 4 నెలల సరుకుల పంపిణీ .**

నిర్మల్ జిల్లా// మామడ మండల్ రిపోర్టర్ జూన్ 1( తెలంగాణ పత్రిక)మామడ మండలంలోని పోతారం గ్రామానికి చెందిన రేణి భీమేష్ 2022 ,ఆగస్టులో విదేశానికి ఉపాధి నిమిత్తం వెళ్ళడానికి వీసా కొరకు నిర్మల్ వెళుతుండగా మార్గమధ్యంలో బైక్ అదుపు తప్పి పడిపోవడంతో వెన్నుముక కు బలమైన గాయం తగలడంతో మంచానికే పరిమితమయ్యాడు. ఈ విషయం మామడ నాయబ్ తహసీల్దార్ సంతోష్ రెడ్డి ద్వారా తెలుసుకున్న గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ డైరెక్టర్ కాదరి నరేష్ తన సిబ్బంది ద్వారా ఆదివారం ప్రస్తుతానికి 4 నెలకు సరిపడ నిత్యావసర సరుకులను బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, నరేందర్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కాలుష్యంతో మానవ మనుగడకు ముప్పు






తల్లాడ (తెలంగాణ పత్రిక) జూన్- 1 తల్లాడలో మండల వ్యాప్తంగా పెరుగుతున్న ప్లాస్టిక్ కాలుష్యం.కిరాణా దుకాణాలు అలాగే ఆటోమొబైల్స్, చిరు వ్యాపారులు అధిక మొత్తంలో ప్లాస్టిక్ కవర్లు అతిగా వినియోగించడం జరుగుతుంది. అధిక సంఖ్యలో ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించటం వల్ల భూ కాలుష్యం మరియు వాతావరణ కాలుష్యం. గాలి కాలుష్యం జరుగుతుంది.వాడి పడేసిన ప్లాస్టిక్, బాటిల్లు ,కవర్లు రైతుల యొక్క పంట పొలాల్లో చేరుకొని భూ కాలుష్యం జరుగుతుంది .మరియు ప్లాస్టిక్ బాటిల్ చెరువుల కుంటలలో ఉండటం వలన నీటి కాలుష్యం విపరీతంగా జరుగుతుంది. ఇలా ప్లాస్టిక్ కాలుష్యం జరగడం .వల్ల అనేక రకాల చర్మ వ్యాధులు మరియు వివిధ రకాలైన క్యాన్సర్లు దారితీస్తుంది .వాడివదేసిన ప్లాస్టిక్ కవర్లను మూగజీవులు తినడం వలన మృత్యువాత పడుతున్నాయి ప్లాస్టిక్ నిషేధించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ప్రజలకు అందించేలా సంబంధిత సిబ్బంది పరిశీలించి మండలంలో ప్లాస్టిక్ కవర్లు నిలిపివేయాలని ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు.

# గౌరవ డాక్టరేట్ పొందిన కొండగుర్ల కమలాకర్

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ వ(త్రిక): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన కొండగుర్ల కమలాకర్ గౌరవ డాక్టరేట్ ను పొందారు. గత కొన్ని సంవత్సరాల నుండి




Doctorate in Social Work

This is to Certify that DR KONDAGURLA KAMALAKAR has fulfilled all the requirements to the Honoris causa of

Doctorate in SOCIAL WORK

NAL NIMBLE HUMAN RIGHTS FOUNDATION has awarded an honorary degree ... 2025 for his commendable recognition in his/her praise worthy work on ... passionate skill by the and mission of our Global academy. With all its Rights and Privileges in witness whereof the Managing Directors of NNHRF - National Nimble Human Rights Foundation signature is affixed.

సమాచార హక్కు చట్టం పై, మానవ హక్కులపై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల సోషల్ ఆడిట్ లో లబ్ధిదారులకు వారి హక్కులపై చైతన్య పరచడం మరియు ఇతర సామాజిక కార్యక్రమాల ద్వారా సమాజా అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించిన నేషనల్ నింబల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ (ఎన్.ఎన్.హెచ్.ఆర్.ఎఫ్) సామాజిక రంగంలో కమలాకర్ కు గౌరవ డాక్టరేట్ అందజేశారు. ఈ సందర్భంగా కొండగుర్ల కమలాకర్ మాట్లాడుతూ సామాజిక బాధ్యత మరింత పెరిగిందన్నారు.

# సంపన్న రైతు దేశానికి గర్వకారణం..





**- మండల వ్యవసాయ అధికారి ఎండి సలావుద్దీన్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 1 కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యంతో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమం ను మే 29 నుం డి జూన్ 12 వరకు అనగా 15 రోజులు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 4 వ రోజు వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరుగుతుంది. దీనిలో భాగంగా నాలుగవ రోజున మండలంలోని దమ్మన్నపేట,లింగన్నపేట్ గ్రామ రైతు వేదికలతో పాటు గ్రామ పంచాయతీలో కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట వ్యవసాయ శాఖ,ఉద్యాన శాఖ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్తలు డాక్టర్ సోమ శేఖర్ తోపాటు డాక్టర్ శ్రీకాంత్ కేవికే శాస్త్రవేత్తలు,వేణు గోపాల్ ఉద్యాన శాస్త్రవేత్త తోపాటు శ్రీనివాస్ రెడ్డి సస్యరక్షణ శాస్త్రవేత్త మండల వ్యవసాయ అధికారి ఎండి సలావుద్దీన్ తో పాటు ప్రజా ప్రతినిధులు రైతులు హాజరయ్యారు

# మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

**- ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేస్తున్న మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన**

**- మండల కార్యదర్శి అల్వాల ధర్మయ్య**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 01)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ కార్యదర్శి అల్వాల ధర్మయ్య, ఆధ్వర్యంలో ఈరోజు మంత్రుల కు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతపల్లి గ్రామంలో ఈరోజు అనగా తేదీ 01/06/2025 రోజున ఉదయం 8:30 కి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి %ఐ% బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది ఇందిరమ్మ ఇండ్ల పథకాలు ,మహిళలకు ఫ్రీ బస్సు ,ఉచిత బిల్లు, కళ్యాణ లక్ష్మి ,500 కు గ్యాస్ సిలిండర్ ,రుణమాఫీ రెండు లక్షలు ,రైతు భరోసా, రేషన్ కార్డ్ ,ఇప్పుడు బీడీ కార్మికులకు పింఛన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల కార్యదర్శి అల్వాల ధర్మయ్య, నేరెళ్ల పద్మ ,జాగిరి వెంకటేష్ ,జాగిరి రమేష్ ,వేముల రమేష్ ,అల్వాల వెంకటేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పోచమ్మ తల్లి పున ప్రతిష్టలో భాగంగా ప్రత్యేక పూజలు





**- హెూమ కార్యక్రమాలు**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,జూన్, 01)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజలు హెూమ కార్యక్రమాలు నిర్వహించారు. పోచమ్మ తల్లి పున ప్రతిష్ట లో భాగంగా రెండవ రోజు ఆదివారము గణపతి పూజ, స్థాపితమంటపదేవారాధన , హవనము, సామూహిక హెూమాలు, స్థాపిత హెూమాలు ,అంకురారోపణ, కలశ స్థాపన , మహాస్థాపనము, సాయంత్రము ధన ధాన్య ఫల పుష్ప సయ్యాది లివాసములు ,ఆదివారంగా పూజ ,హారతి ,మంత్రం పుష్పము పూజారులు అత్యంత వైభవంగా నిర్వహించారు. మూడవరోజు సోమవారం దేవత యంత్ర స్థాపన విగ్రహ ప్రతిష్ఠాపనము , కళన్యాసము ,ప్రాణ ప్రతిష్ట, బలిహరము, దిష్టి కుంభము,పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రణవ్ బాబు..

వీణవంక ప్రతినిధి, జూన్ 1( తెలంగాణ పత్రిక)వీణవంక మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన గోటే రాజయ్య కుమారుని వివాహం శుక్రవారం జరగగా, హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల బాబు శనివారంనూతన దంపతులను కలుసుకొని శాలువ కప్పి, శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు. అనంతరం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగాడి తిరుపతిరెడ్డి, కర్లకుంట కమలమ్మ లు కాలు నొప్పి తో ఉండగా వారిని పరామర్శించారు .వారి వెంట మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,గంగాడి రాజి రెడ్డి, డైరెక్టర్లు కామిడి శ్రీపాల్ రెడ్డి, ఎండీ రఫీద్, కొమ్మిడి రాకేష్ రెడ్డి,మ్యాక వీరయ్య,బండారి లక్ష్మణ్, అప్పని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





# గ్రామపంచాయతీ కార్మికులకు ఘనంగా సన్మానం

**- గ్రామ సమస్యల పరిష్కారం కోసమే ప్రజాహితం మా అభిమతం**

**- గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ(రాజు పంతులు)**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 1 ఉదయం లేచిన నుండి మొదలుకొని గ్రామంలోని అన్ని పనులు చేసే గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి ఆదివారం రోజున ఘనంగా సన్మానించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని సమస్యల పరిష్కారానికై ప్రజాహితం మా అభిమతం అనే గ్రూపు ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తయినందున గ్రూపు వ్యవస్థాపకులు రాచర్ల పార్థసారథి శర్మ రాజు పంతులు పారిశుద్ధ సిబ్బందితో పాటు గ్రామపంచాయతీ సిబ్బందినీ ఘనంగా సన్మానించారు. పంచాయతీకి చెందిన పలువురు పారిశుద్ధ సిబ్బంది, వాటర్ సప్లై నిర్వాహకులు. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసే సిబ్బందినీ శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయి అందించారు ఈ సందర్భంగా ప్రజాహితం మా అభిమతం గ్రూప్ వ్యవస్థాపకులు రాచర్ల పార్థసారథి శర్మ మాట్లాడుతూ అనుదినం నిత్యం గ్రామంలోని సమస్యలపై శ్రమించి ప్రజల ఆయురారోగ్యాలు కాపాడే గ్రామపంచాయతీ కార్మికులు పారిశుద్ధ్య సిబ్బందియే అంటూ వారు గ్రామానికి సిపాయిలని కొనియాడారు. పారిశుద్ధ సిబ్బంది సేవలు భర్తీ చేయలేని వని కొనియాడారు ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కి చెందిన పలువురు పారిశుద్ధ కార్మికులు వాటర్ సప్లై వీధిలైట్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందరినీ అలరించనున్న బద్మాషులు

**- ఆరవ తేదీన విడుదల కానున్న సినిమా**

**- సిరిసిల్లలో వివరాలు తెలిపిన డైరెక్టర్ శంకర్ చేకూరి**

సిరిసిల్ల టౌన్ జూన్ 1(తెలంగాణ పత్రిక)గ్రామీణ నేపథ్యంలో జరిగే హాస్య భరిత చిత్రంగా బద్మాషులు సినిమా జూన్ 6న తెలుగు రాష్ట్రాలలో నే థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తారా స్టోరీ టెల్లర్స్ బ్యానర్ పై శంకర్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన బద్మాషులు చిత్రం ఫస్ట్ లుక్ టీజర్ కు మంచి స్పందన వచ్చిన సందర్భంలో సినిమా ప్రమోషన్ లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి ఆదివారం చిత్ర యూనిట్ వచ్చింది. ఈ సందర్భంగా సిరిసిల్లలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను నిర్మాత దర్శకులు శంకర్ చేగూరి వెల్లడించారు. బద్మాషులు డైరెక్టర్ శంకర్ చేకూరి, ప్రధాన తారాగణం మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ తో కలిసి మాట్లాడారు. బలగం లాంటి హిట్ చిత్రంలో నటించిన సిరిసిల్ల వాస్తవ్యుడు విద్యాసాగర్ కారం పూరి అలాగే మురళీధర్ గౌడ్ సుధాకర్ రెడ్డి వంటి ప్రధాన తారాగణంతో బద్మాషులు చిత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లో 6న విడుదల కానుండగా ఈ చిత్రాన్ని ఆదరించి విజయవంతం చేయాలని నిర్మాత దర్శకుడు శంకర్ చేకూరి పిలుపునిచ్చారు. సెంటిమెంటుతో వచ్చిన బలగం చిత్రాన్ని ఎలాగైతే హిట్ చేశారో అలాగే బద్మాషులు చిత్రాన్ని అంతకంటే ఎక్కువ వినోదంతో చూస్తారని అన్నారు. ప్రేక్షకులు చిన్న చిత్రాలను ఆదరించి కొత్తవారికి అవకాశం ఉండేలా చూడాలని కోరారు. ఈ సినిమా చిన్న పెద్ద అందరికీ నచ్చుతుందని, ఈ చిత్రంలో ఎలాంటి బూతు పదజాలం లేకుండా కుటుంబ సమేతంగా చూసి ఆనందించేలా ఈ చిత్రం ఉంటుందని పేర్కొన్నారు.



# డ్రైవర్స్ యూనియన్ లో ఉన్న ఉన్నప్రతి సమస్యను పరిష్కరిస్తా





### - కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 01 తెలంగాణ పత్రిక : కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ లో డ్రైవర్స్ యూనియన్ కార్యాలయంలో ఉన్న ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యాలయం ఏర్పాటు లో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సహకారంతో గత కొన్ని రోజుల క్రితం కే.టి రామారావు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి,ఎమ్మెల్యే చేతుల మీదుగా డ్రైవర్స్ యూనియన్ కార్యాలయం ప్రారంభోంచిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రతి నెల డ్రైవర్స్ సమావేశం నిర్వహిస్తూ వారి ఉన్న సమస్యలు చర్చించుకుంటారు. ఆదివారం యూనియన్ నాయకులు ప్రత్యేకంగా ఈ మేరకు 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నీ పూల బొకే అందజేసి,శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా వారికి ఉన్న సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ స్పందించి త్వరలోనే మీకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని తెలియ జేశారు. ఈ కార్యక్రమం లోడ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏ.స్వామి,ఉపాధ్యక్షులు వెంకటయ్య,రాము, సెక్రటరీ ఎన్.రాజేష్, క్యాషియర్ జూకంటి రాజేష్, జి.ఎస్.నాగరాజ్, జాయింట్ సెక్రెటరీ జే.ప్రశాంత్,ఎం.శంకర్, సోషల్ మీడియా మిత్రులు రితీష్,నవీన్, విజయ్,శ్రీకాంత్ బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు..

# సువిశాలమైన రాజన్న ఆలయా నూతన గోశాల నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి సూచించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**
**- ఖతార్ పర్యటన ముగించుకొని హైదారాబాద్ వచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**
**- వేములవాడ రాజన్నఆలయంలో జరగబోవు అభివృద్ధి,గోశాలలో జరిగిన పలు అంశాలపై అరా తీసిన ముఖ్యమంత్రి.**



వేములవాడ, జూన్, 1, తెలంగాణ పత్రిక.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ఎంతో ప్రీతికరమైన రాజన్న కోడెల సంరక్షణ కోసం అత్యాధునిక వసతులతో,సువిశాలమైన నూతన గోశాల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ చేపట్టాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి,అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇటీవల ఖతార్ పర్యటనలో భాగంగా తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని రాష్ట్రనికి తిరిగి వచ్చిన నేపథ్యంలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నివాసంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల 200 కోట్లతో వేములవాడ నియోజకవర్గనికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరి చేయడం పట్ల, ఇటీవల ఏఐసీసీ ప్రకటించిన కమిటీల్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ,డీలిమిటేషన్ కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృత్ఞతలు తెలపడం జరిగింది. ఖతార్ పర్యటన వివరాలను ముఖ్యమంత్రి కి వివరించడం జరిగింది. రాజన్న ఆలయంలో జరగబోవు అభివృద్ధి,గోశాలలో జరుగుతున్న పలు అంశాలపై ముఖ్యమంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోశాలలోని కోడెలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని, అత్యాధునిక వసతులతో సువిశాలమైన స్థలంలో నూతన గోశాల నిర్మాణం కోసం స్థల సేకరణ చేయాలని వారు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా,కోడెలు అనారోగ్య బారిన పడకుండా ప్రభుత్వం తరుపున,ఆలయం తరుపున తగు జాగ్రత్తలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులు రైతులు పాటించాలి



నేరేడుచర్ల :-జూన్ 1 తెలంగాణ పత్రికనేరుడుచెర్ల మండలంలోని మేడారం గ్రామంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాబోయే వానకాలం పంటల సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రైతులు పంటలు సాగు చేసుకోవాలని భారత వరి పరిశోధన ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ సి. హెచ్ పద్మావతి %డ% డాక్టర్ మానస తెలిపారు. శాస్త్రవేత్తలు %డ% వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో ఉంచుకుని పంటల సాగులో సుస్థిరమైన పద్ధతులు, శాస్త్రీయతపై రైతు లకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పంట ఉత్పత్తి, నేల ఆరోగ్యం, వనరుల నిర్వహణను మెరుగుపరచడంపై రైతులు దృష్టి సారించాలన్నారు. భూసార పరీక్షల ఆధారంగా సరైన మోతాదులో మాత్రమే ఎరువులు, మందులు వినియోగించాలని సూచించారు. నేరుగా విత్తే వరి సాగులోయాజమాన్య పద్ధతుపై వివరించారు. ఈ కార్యక్రమంలోభారత వరి పరిశోధన ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ సి. హెచ్ పద్మావతి %డ% డాక్టర్ మానస తెలిపారు. కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్, మండల వ్యవసాయ అధికారి డాక్టర్ షేక్ జావేద్, వ్యవసాయ పరిశోధకుడు డా!! కవి రాజు, కార్యక్రమంలో షరీత్ ఇఫ్కోఫీల్డ్ ఆఫీసర్, కట్ట రామారావు, పి. సత్యనారాయణ, కే. మధు బాబు, నే. కృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు. ఫోటో: ఆధునిక వ్యవసాయం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో వివరిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

# ఇటికేపల్లి లో గౌతమ బుద్ధుని పంచ సూత్రాలు పాటించాలి





### - సహజ కవి రామ్ చందర్ భీమ్ వంశీ

తెలంగాణ పత్రిక జూన్ 01 రాయికోడ్ గౌతమ బుద్ధుడు బోధించిన పంచ శిల సూత్రాలను పాటించాలని ఉపాధ్యాయులు సహజ కవి రామచందర్ భీమ్ వంశీ ,జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రామారావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఇటికేపల్లి గ్రామంలో ముందుగా బౌద్ధ బిక్షులు భిక్షు సంఘపాల్ బంతే గారిచే గౌతమ బుద్ధుని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు ప్రబోధించినటువంటి ఐదు పంచ సూత్రాలను మానవ జీవితంలో తప్పనిసరిగా పాటించాలన్నారు. మనుషులు అబద్దాలు ఆడకూడదు, నేరాలకు పాల్పడకూడదు,వ్యభిచారం చేయకూడదు ,మద్యపానాన్ని సేవించకూడదు, ఇతరుల పట్ల దయాగుణం కలిగి ఉండాలని అన్నారు. మనుషులలో పై లక్షణాలు ఆలంబించకపోవడం వలన సమాజంలో అత్యాచారాలు, మానభంగాలు ,దొంగతనాలు, దోపిడీలు ,మోసాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్క మనిషిలో మార్పు రావాలి అన్నారు .మానవులు ప్రేమ బావా సంబంధాలు కలిగినప్పుడు సమాజంలో మార్పు వస్తుందన్నారు. రాబోయే భావితరాలకు ధనము, భూములు , డబ్బులుసంపాదించి ఇచ్చిన వారికి జ్ఞానము లేకపోతే వారి వద్ద ఎలాంటి ధనము నిలవకుండా పోతుంది అని అన్నారు. కుటుంబంలో వారి పిల్లలకు బుద్ధుడు బోధించిన పంచశీల సూత్రాలు తెలియజేసి సన్మార్గంలో నడిపించాలని అన్నారు. బుద్ధుడు స్థాపించిన బౌద్ధమతం ప్రపంచంలో ఎన్నో దేశాల్లో విస్తరించిది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, మాజీ సర్పంచ్ రవీందర్, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ ఇమ్మయ్య, బౌద్ధ బిక్షు అనిల్, మాజీ ఎంపిటిసి పందరి, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి,. మాజీ సర్పంచ్ గౌని పెంటయ్య ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రాజు, మచ్చేందర్, తదితరులు పాల్గొన్నారు

# మునురుకాపు అధ్యక్షునిగా గజ్జి నరేష్





మల్లాపూర్ జూన్ 1 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలంలోని పాత దామరాజు పల్లి కాపు సంఘం అధ్యక్షులుగా గజ్జి నరేష్ గాజుల నడిపి రాజారెడ్డిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. మాజీ అధ్యక్షులు కంటే హనుమాన్లు బండారి రాజిరెడ్డి ఆధ్వర్యంలో సంఘ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకొని వారికి ఘన సన్మానం చేశారు అనంతరం సంఘ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. వి డి సి సభ్యులుగా గాజుల రాజారెడ్డి సంఘ సభ్యులు సుతారి రాజేందర్ గజ్జి రమేష్ నల్ల చిన్న మల్లయ్య గజ్జి రాజారెడ్డి సభ్యులు 38 మంది సభ్యులు పాల్గొన్నారు.

# సభ విజయవంతం



సత్తుపల్లి, జూన్ 01 (తెలంగాణ పత్రిక)ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లా నూజివీడు టౌన్ లో బ్రహ్మం గుడి ఆవరణంలో ఆదివారం జరిగిన విశ్వ హిందూ మహాసంఘ్ ఆధ్వర్యంలో జరిగిన సభ విజయవంతం అయినట్లు విశ్వ హిందూ మహాసంఘ్ దక్షిణ భారత ఇంచార్జ్ మద్దిశెట్టి స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి స్వామి పాల్గొని ప్రసంగించారు.

# తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

### - మాజీ ఎంపీ అమరులు, ఉద్యమకారుల పోరాటాలు, త్యాగాలను స్మరించుకుందాం - మాజీ ఎంపీ నామ

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 1తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహెూన్నత ఉద్యమంలో అమరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలను ఈ సందర్భంగా మనమందరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. కేసీఆర్, గాంధీజీ చూపిన అహింసా మార్గంలో శాంతియుత ఉద్యమాన్ని నడిపించి ప్రజల చిరకాల కోరికను నెరవేర్చారని నామ చెప్పారు. తాను 15వ లోక్‌సభలో పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్న సమయంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందని, దానికి అనుకూలంగా తానే మొట్ట మొదటి ఓటు వేశానని నామ వివరించారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని, రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణలక్ష్మీ, ఆసరా పెన్షన్లు పెంపు, కేసీఆర్ కిట్టు, కంటి వెలుగు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం వంటి పథకాల ద్వారా పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతగానో మేలు జరిగిందని తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం గురుకుల పాఠశాలలను పెద్ద సంఖ్యలో నెలకొల్పారని నామ పేర్కొన్నారు. కేసీఆర్ విజయవంతంగా అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచాయన్నారు. తెలంగాణ సమాజంలో ప్రతి వర్గానికి ప్రాతినిథ్యం కల్పిస్తూ, అభివృద్ధికి దోహదపడే విధంగా కేసీఆర్ పాలన సాగిందని తన ప్రకటనలో నామ పేర్కొన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరలు, బస్తీ దవాఖానాలు, ఆర్టీసీ ద్వారా మెరుగైన రవాణా సేవలు అందిస్తూ తెలంగాణ రాష్ట్రం కొత్త ప్రస్థానానికి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నాంది పలికిందన్నారు. తెలంగాణ ఆవిర్భావ



దినోత్సవాన్ని కేవలం ఉత్సవంగా కాక, అమరుల త్యాగాల గొప్పతనాన్ని స్మరించుకునే పర్వదినంగా, ఉద్యమ సంకల్పాన్ని నిలబెట్టే స్ఫూర్తిదాయక రోజుగా జరుపుకోవాలని మాజీ ఎంపీ నామ బీఆర్ఎస్ శ్రేణులు,అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. యువత ఈ ఉద్యమ చరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు, రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి పాలకులు బాధ్యతగా పని చేయాలని సూచించారు.

# స్నేహితుడు కుటుంబాన్ని ఆర్థిక సహాయం అందించిన పూర్వ విద్యార్థులు...

(తెలంగాణ పత్రిక ) జూన్ 1కూసుమంచిభగవన్ తండా అజ్మీరా సురేష్ హార్ట్ స్ట్రోక్ తో పరామదించినారు 2004-2005 మల్లేపల్లి 10%ష్త్ర% బ్యాచ్ అతనికి భార్య, కూతురు కి ఈరోజు వారి స్వగృహం లో స్నేహితులు, స్నేహితురాలు, గురువులు మొత్తం రూపాయలు 22000అందించటం జరిగినదిఈ కార్యక్రమం లో %ణ= దీ% మల్సూర్(%వీణ%), బానోతు రవి నాయక్, వాడిత్య వీరన్న నాయక్, అజ్మీరా ప్రసాద్ నాయక్ పాల్గొన్నారు స్నేహితులంతా కలిసి ఎప్పుడు మల్సూర్ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు మీరు చేసిన సహాయానికి మీకు ఎప్పుడు రుణపడి ఉంటామని వాళ్ళ కుటుంబ సభ్యులు వ్యక్తం చేశారు



# రేపు కూసుమంచి, ఖమ్మం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో రాష్ట అవతరణ వేడుకలు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 1)ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు పాలేరు నియోజకవర్గం కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని (జూన్ 2 ) పురస్కరించుకుని సోమవారం ఉదయం 9గంటలకు కూసుమంచి క్యాంపు కార్యాలయంలో, ఉదయం 10గంటలకు ఖమ్మం క్యాంపు



కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరణ వేడుకలను నిర్వహించనున్నాం. కావున ఈ వేడుకలకు పాలేరు, ఖమ్మం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పాలేరు నియోజవకర్గ ఆత్మ, మార్కెట్, సీడీసీ కమిటీల చైర్మన్లు, డైరెక్టర్లు, ఇతర ముఖ్యులు సకాలంలో హాజరై వేడుకలను విజయవంతం చేయవల్సిందిగా కోరుతున్నాంఇట్లు తుంబూరు దయాకర్ రెడ్డిమంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్

# దేశంలో ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వ దాడులు హత్యాకాండను తక్షణమే ఆపాలి

- అడవులను, అటవీ ఖనిజ సంపదలను బడా కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని ఉపసంహరించుకోవాలి,
- మావోయిస్టు పార్టీని నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగారును ఆపాలి,
- ఆదివాసీలపై మావోయిస్టులపైజరుగుతున్న హత్యాకాండలపైన సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీజే విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలి,
- కేంద్ర ప్రభుత్వం సీజ్ ఫైరింగ్ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాల,
- 1/70, పెసా, అటవీ హక్కుల చట్టం 2006 ను అమలు చేయాలి,
- ఆదివాసీల భూమి హక్కును ప్రశ్నించే హక్కును, జీవించే హక్కును పోరాడే హక్కును కేంద్ర ప్రభుత్వం కాలరాయడాన్ని నిరసిస్తూ, ఈ సదస్సును నిర్వహించడం జరిగినది.
- ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా సిపిఐ ఎంఎల్ కేంద్రకమిటి నాయకులు కామ్రేడ్ గుర్రం విజయ్ కుమార్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆరెల్లి కృష్ణ







ఉమ్మడి వరంగల్ జిల్లా జూన్ 01 (తెలంగాణపత్రిక)నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో బుర్ర ఆనంద్ మొగిలి ప్రతాపరెడ్డి మండల యుగంధర్ ల అధ్యక్షతన( ఆల్ ఇండియా కేత్ మజ్దూర్ కిసాన్ సభ) తెలంగాణ రైతు కూలీ సంఘం అనుబంధం అఖిల భారత రైతు కూలి సంఘం, రైతు కూలీ సంఘం (ఆర్ సి ఎస్) సంఘాల సదస్సును నిర్వహించడం జరిగినది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరై న సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ నాయకులు కామ్రేడ్ గుర్రం విజయ్ కుమార్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ. రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆరెల్లి కృష్ణ లు సభను ఉద్దేశించి మాట్లాడుతూ నాడు బ్రిటిష్ తెల్లదొరలు అటవీ ఖనిజ సంపదలను దోచుకొని వెళుతుంటే ఆదివాసీలు, గిరిజనులు ఎదురు తిరిగారు. భారతదేశంలోని అటవీ ఖనిజ సంపదను వజ్రాలను, బంగారుగనులను సైతం బ్రిటిష్ వారు కొల్లగొట్టారు. నాడు బ్రిటిష్ వారి దాష్టికాన్ని కొమురం భీం, బిర్సా ముండా, రాంజీ గోండు, అల్లూరి, ఆజాద్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ తదితరులు ప్రశ్నించారు. ఎదిరించారు. వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ తుపాకి గుళ్ళకు గుండెలోడ్డారు. ఉరిత్రాళ్లను గేలి చేశారు. మర తుపాకుల్ని మట్టి కరిపించారు. వారి అమరత్వం ఆదివాసులను గిరిజనులను చైతన్యపరిచింది. పోరుబాటల్లో ప్రజలు ఉవ్వెత్తున దుమీకేలా వారి రక్తాన్ని మరిగించింది. పోరాడనిదే దాస్య సుంకలాలను ఛేదించలేమని ప్రజలంతా ఉద్యమించేలా ప్రేరేపించింది. దోపిడి, పీడనలను తుద ముట్టించనిదే బానిస సంకెళ్లు తెంచలేమని ఉక్కు పిడికిళ్ళు బిగించి అక్రమ నిర్బంధాలను, అక్రమ కేసులను, జైలు గోడలను బద్దలు గావించింది. ఫలితంగా తెల్లదొరల నుండి నల్ల దొరల చేతుల్లోకి అధికారం బదిలీ అయింది. దానినే ఈ నల్ల దొరలు స్వాతంత్రం సిద్ధించిందని ప్రతి ఒక్కరికి కష్టాలు తీరాయని, దోపిడీ పోయిందని, స్వేచ్ఛగా జీవించవచ్చని, ప్రజాస్వామ్యం పరిడవిల్లపోతుందని గొప్పలు పలికారు. అవన్నీ నీటి మీది మూటలుగానే మారాయి. బడా బూర్జువా, బడా భూస్వామ్య, బడా బడా నిరంకుశ పాలకులు, కార్పొరేట్లకు ఈ దేశాన్ని కుళ్ళు గుత్తగా అమ్మడం మొదలుపెట్టారు. పీడితులను, తాడితులను నిరంతరం దోపిడీ చేస్తున్నారు. ఒక మనిషిని వేరొక మనిషి, ఒక తెగను మరొక తెగ, ఒక జాతిని వేరొక జాతి, ఒక సమూహం మరొక సమూహాన్ని తుదముట్టించే చర్యలకు తెగబడుతున్నారు. కులం, మతం వికృత రూపం దాల్చింది. దేశంలోని కులాల మధ్య కుంపట్లను రగిలించాయి. మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఫాసిజం రూపంలో విజృంభిస్తుంది. నేడు దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దేశాన్ని మొత్తం కుళ్ళు గుత్తగా దొంగిలిస్తున్నారు. స్వదేశీ పేరుతో విదేశీ సంస్థలతో చేతులు కలిపి దేశ సంపదను మొత్తం స్వాహా చేస్తున్నారు. నాడు బ్రిటిష్ వారు చేసిన దోపిడీ పద్ధతులను, ఎత్తుగడలనే నేడు బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి. విభజించు పాలించు ద్వందనీతిని అవలంబిస్తున్నాయి. దేశంలోని ఆదివాసీల పైన, గిరిజనుల పైన, ఇతర నిరుపేదల పైన ముఖ్యంగా మధ్యభారతంలోని ఆదివాసీల పైన మారణకాండను మోడీ - షా ప్రభుత్వం కొనసాగిస్తున్నది. ముఖ్యంగా ఆదివాసీలను అడవుల నుండి కాళీ చేయించేందుకు పూనుకుంటున్నాయి. అక్కడ జీవిస్తున్న ఆదివాసి, గిరిజన గ్రామాలను తగులబెడుతున్నాయి. వారందరినీ బేస్ క్యాంపులలో బందీలుగా నిర్బంధిస్తున్నాయి. సాల్వాజుడుం, ఆపరేషన్ కాగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయి. క్రూరమైన హత్యాకాండకు తెగబడుతున్నాయి. చత్తీస్గడ్ రాష్ట్రంలో ఆదివాసీలను ఎన్కౌంటర్ల పేరిట హత్యగావిస్తున్నాయి. ఆదివాసి జాతిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమార్చున్నాయి. 2025 మే 21వ తేదీన జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రెటరీ నంబాల కేశవరావు మరొక 26 మందినీ పట్టుకొని చిత్రహింసల గురిచేసి క్రూరమైన హత్యాకాండకు చివరకు వారి భౌతిక గాయాలను కూడా శవాలను బంధుమిత్రులకు అప్పచెప్పకుండా బూడిద కనీస పాటి మానవత్వాన్ని పాటించకుండా ఇలాంటి దారుణ సంఘటనలకు పాలకులు కొనసాగిస్తున్న ఇలాంటి నరమేధాన్ని భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మేధావులు, ఉద్యమకారులు, ఆలోచనపరులు తీవ్రంగా ఖండిస్తూ ముందుకు రావటమ్ జరిగింది. అలాగే దీనిని ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని మానవ హక్కుల ఉల్లంఘన కింద మరియు పౌర హక్కుల ఖననం కింద ప్రత్యేక విచారణ చేపట్టి మోడీ-షా లను దోశులుగా విచారించి, శాంతిని నెలకొల్పే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. వేల సంవత్సరాలుగా అక్కడే పుట్టి అక్కడే జీవనం సాగిస్తున్న ఆదివాసీలను హత్య చేయడాన్ని సుప్రీంకోర్టు సుమోటో కేసుగా చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విచారించి ఈ మారణకాండను ఆపాలని కూడా డిమాండ్ చేస్తున్నాం. ఆదివాసి ప్రజలు జల్, జంగిల్, జమీన్ కోసం ఉద్యమిస్తున్నారు. వారు ఈ దేశ సంపదను కాపాడుతున్నారు. కానీ బ్రిటిష్ వారు బదలాయించిన అధికారాన్ని చేతబట్టిన బడా బూర్జువా, బడా భూస్వామ్య, బడా నిరంకుశ పాలకులు కార్పొరేట్లతో, మల్టీ నేషనల్ కంపెనీలతో, ఆధాని, అంబానీలతో చేతులు కలిపి ఈ మూలవాసులైన ఆదివాసీలను, గిరిజనులను నిరుపేదలను చంపుతున్నది ఖనిజ సంపదలను దోచుకుంటున్నది దీనిని ప్రశ్నించే గొంతులను కలలను నలిపివేస్తున్నది. వారిపై ఉక్కు పాదం మోపుతున్నది. మేధావులను, ఉద్యమకారులను, ప్రగతిశీల శక్తులను తమ కిరాయి గుండాల చేత చంపుతున్నది. మణిపూర్ అస్సాం, పంజాబ్ ,కాశ్మీర్ తదితర రాష్ట్రాలలో మతాలను రెచ్చగొట్టి అంతులేని హత్యాకాండ కు పోనుకుంటున్నది. దేశాన్ని కొల్లగొడుతున్నది. అడవిని, అడవిలోని సహజ సంపదలను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీలకు, ఉద్యమాలకు ప్రతి ఒక్క పౌరుడు బాసటగా నిలబడాల్సిన తరునం ఆసన్నం అయింది. మొత్తం మధ్య భారతంలోని ఖనిజాలను మైనింగ్ పేరుతో, ఓపెన్ కాస్ట్ పేరుతో , విమానాశ్రమాల పేరుతో, పర్యాటక కేంద్రాల పేరుతో, ఆదివాసీ సమూహాలను అడవుల నుండి, గూడాల నుండి గెంటివేసే విధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయి. బడా కార్పొరేట్ సంస్థల నుండి అడవులలోని అపారమైన సహజ సంపదలను, ఖనిజ నిక్షేపాలను, వనరులను ఈ దేశ ప్రజలే అనుభవించే హక్కు ఉందని పోరాడుతున్న అడవి బిడ్డలపై ఉక్కు పాదం మోపుతున్నాయి.ఆదివాసీల పోరాటాల మూలంగా షెడ్యూల్ 5 షెడ్యూల్ 6 లో వారి రక్షణ కోసం ఎన్నో చట్టాలను అవకాశాలను కల్పించిన రాజ్యాంగం హక్కులను కూడా కాలరాస్తున్నది. ఆదివాసీల హక్కులకు విఘాతం కలిగించేలా నిర్ణయాలు తీసుకుంటున్నాయి. 1/70 చట్టం, పేసా, అటవీ హక్కుల చట్టం 2006, ఆదివాసుల గూడాలలో ఆదివాసులదే అధికారం అమలుకై రెండు వందల సంవత్సరాల పైగా ఆదివాసులు ఉద్యమిస్తున్నారు. ఆదివాసులు జీవిస్తున్న అటవీ ప్రాంతాలలో చట్టాలకు పూర్తి విరుద్ధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్బంధాన్ని అమలు చేస్తున్నాయి. ఆదివాసులను నిర్వాసితులను చేస్తున్నాయి. అలాగే పంజాబ్, ఢిల్లీ, రాజస్థాన్ తదితర రైతులపై నిర్బంధాన్ని మోపి రైతు వ్యతిరేక చట్టాలను ముందుకు తెచ్చాయి. ఇటు కార్మికుల ఐక్యతను చీల్చి నీరుగార్చేందుకు వారి శ్రమను దోపిడీ చేసేందుకు 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడు లుగా తెచ్చింది. రైతులు కార్మికులు ప్రజలు ఆదివాసీలు జీవించే సాధారణ సైతం కాలరాస్తున్నాయి.పాలకులు అధికారం చేపట్టి ముందు ప్రమాణం చేసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారు. రాజ్యాంగాన్ని పూర్తి ఉల్లంఘిస్తూ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారు. దేశాన్ని వల్లకాడుగా చేసేందుకు పూనుకుంటున్నారు. అందువల్లనే నేడు మద్యభారతంలో ప్రత్యేకించి చత్తీస్గడ్ రాష్ట్రంలో ఆదివాసుల మీద పెద్ద ఎత్తున అణచివేత, నిర్బంధం హత్యాకాండలకు తెగబడుతున్నారు. ఆపరేషన్ కగారు పేరిట సాగుతున్న ఆదివాసి జాతి హననానికి పూనుకుంటున్నారు. ఇలాంటి పాలకవర్గాల నీతి బాహ్యమైన, దుర్మార్గమైన చర్యలను కుట్రలను ప్రతి ఒక్క పౌరుడు ఖండించాలని కోరుతున్నాము. అలాగే మధ్యభారతంలో స్వేచ్ఛ సౌభ్రాతుత్వం, లౌకికవాదం, దోపిడీ, పీడనలు లేకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు రాజకీయ పార్టీలు ప్రగతిశీల శక్తులు ముక్తకంఠంతో ఖండించాలని కోరుతున్నాం. నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల మూలంగా ఆదివాసులకు, పేదలకు లక్షలాది ఎకరాల భూమిని సాధించిపెట్టిన ఘనత విప్లవకారులదే, దున్నేవాడికే భూమి నినాదంగా కర్తవ్యాన్ని చేపట్టి వ్యవసాయక విప్లవాన్ని నిర్సుగా చేసుకుని ఈ దేశం నూతన ప్రజాస్వామ్య విప్లవాన్ని విజయవంతం చేసేందుకు విప్లవ పార్టీ నడుము కట్టింది. దేశంలో విప్లవకార్లు, నక్సలైట్ అన్న పదం లేకుండా చేస్తానని మోడీ- షాలు ప్రతినబూనుతున్నారు. నాడు బ్రిటిష్ దొరల పోకడను, నేటి మతఛాందసవాదులైన మోడీ- షాలు అనుసరిస్తున్నారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు. సర్వమత సమ్మేళనం జీవించే హక్కును, ప్రశ్నించే హక్కును అణచివేస్తున్నారు. ఈ విధానాలను మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, యువజనులు, రైతులు, కార్మికులు ప్రతిఘటించాలని కోరుతున్నాం. నాడు బ్రిటిష్ వారు సైన్యాన్ని దించి ఆదివాసులను, గిరిజనులను తుద ముట్టించినట్లుగా నేడు మోడీ- షాలు స్వాతంత్ర దేశంలో ఆదివాసి గూడాల సమీపంలో లక్షలాదిమంది పోలీసులను, సరిహద్దు భద్రతా దళాలను దింపింది. అక్కడ క్యాంపులు పెట్టి ఆదివాసుల మనుగడను వారి జీవితాన్ని అల్లకల్లోలం చేస్తున్నది. అడుగడుగున సోదాలు, హత్యలు, దాడులు, వేధింపులు అక్రమ అరెస్టులు ఎన్కౌంటర్ల పేరిట ఆదివాసులను చంపుతున్నది. గత సంవత్సర కాలంగా వందలాది మంది ఆదివాసీలను సైనిక బలగాల చేత హత్యగావిస్తుంది. ఆదివాసి జాతి హననానికి పూనుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే తమ వైఖరిని మార్చుకోవాలని, లేనియెడల దేశంలోని ప్రజాస్వామిక మేధావి, విద్యార్థి, ఉద్యోగుల నిరసనను ఎదుర్కోక తప్పదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. అలాగే కర్రెగుట్టలపై, మరియు మధ్య భారతంలో మోహరించిన కేంద్ర బలగాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తు తన ఉపన్యాసాన్ని ముగించారు.ఈ సదస్సును ఉద్దేశించి సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ చిన్న చంద్రన్న ప్రజా కవి గొట్టిముక్కుల యోచన, టి టి ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఎండి మహబూబ్ అలీ, ఏఐఎఫ్ టి యు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం, వెల్తురు సదానందం రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్ జనగాం కుమారస్వామి టీపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు, కామ్రేడ్ మద్దెల సరళ పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు, కామ్రేడ్ ఈర్ల పైడి తెలంగాణ రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు, సదస్సు అనంతరం సిటిజన్ క్లబ్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు ప్రదర్శన నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మూడు రైతుకూలీ సంఘాల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు అరుణోదయ కళాకారులు టి సునీల్,రాజేందర్, పాపన్న ,రామచందర్ విక్రమ్ ఎలన్న, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.విప్లవాభి వందనాలతో...కామ్రేడ్ మోడెమ్ మల్లేశం ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు.

## కేంద్ర కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ మంత్రి జేపీ నడ్డా కి లేఖ రాసిన మద్దిశెట్టి సామేలు



సత్తుపల్లి, జూన్ 01 (తెలంగాణ పత్రిక)అనధికారిక, లైసెన్స్ లేని విత్తనాలు, ఎరువుల దుకాణాలు రైతులలో బాధ, ఆత్మహత్యలకు కారణమవుతున్నాయని, ఈ కీలక సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎన్సీపీ పార్టీ (ఎన్డీఏ కూటమి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా కి లేఖ రాశారు. ఈ సందర్భంగా మద్దిశెట్టి మాట్లాడుతూ నకిలీ, నాణ్యత లేని విత్తనాలు, ఎరువులను అమ్మడం ద్వారా రైతులను దోపిడీ చేసే దుకాణాల సంఖ్య వేగంగా పెరగడాన్ని ఈ లేఖ హైలైట్ చేస్తుందన్నారు. ఇది పంట వైఫల్యాలు, దిగుబడి తగ్గడం, గణనీయమైన ఆర్థిక నష్టాలకు దారితీస్తుందన్నారు. రైతులను అప్పులు, నిరాశలోకి నెట్టివేస్తుంది, చివరికి ఆత్మహత్యల సంఖ్య పెరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖల ప్రయత్నాలను అంగీకరిస్తున్నాను కానీ బలమైన జాతీయ ప్రతిస్పందన చాలా అవసరం అన్నారు. విత్తనాల చట్టం, 1966, విత్తనాల నియమాలు, 1968, విత్తనాల (నియంత్రణ) ఆదేశం, 1983, అవసరమైన వస్తువుల చట్టం, 1955 మరియు పురుగుమందుల చట్టం, 1964తో సహా ప్రస్తుత చట్టపరమైన నిబంధనలకు కఠినమైన అమలు మరియు సంభావ్య బలోపేతం అవసరం అన్నారు. కేంద్ర మంత్రి తక్షణం మరియు నిర్ణయాత్మక చర్య తీసుకోవాలని లేఖలో కోరారు. అనధికార దుకాణాలను గుర్తించి మూసివేయడానికి దేశవ్యాప్తంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ ఇన్‌పుట్‌ల నాణ్యతను నిర్ధారించడానికి తనిఖీ యంత్రాంగాలను బలోపేతం చేయడం అవసరం అన్నారు. నకిలీ ఉత్పత్తులను అమ్మడంలో పాల్గొన్న వారికి భారీ జరిమానాలు మరియు జైలు శిక్షతో సహా కఠినమైన శిక్షలను అమలు చేయడం జరుగుతుందన్నారు. నిజమైన ఉత్పత్తులను గుర్తించడం మరియు మోసపూరిత కార్యకలాపాలను నివేదించడం గురించి రైతు అవగాహనను పెంచడం అవసరం అన్నారు. రైతులకు సులభంగా అందుబాటులో ఉండే ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలను ఏర్పాటు చేయడం అవసరం అన్నారు. నకిలీ ఉత్పత్తుల తరలింపును అరికట్టడానికి అంతర్-రాష్ట్ర సమన్వయాన్ని ప్రోత్సహించడం అవసరం అన్నారు. రైతులు దేశానికి వెన్నెముక అని, వ్యవసాయ శ్రేయస్సు మరియు ఆహార భద్రతకు వారి సంక్షేమం అత్యంత ముఖ్యమైనదని తెలియజేస్తున్నట్లు మద్దిశెట్టి తెలిపారు.

## వేమూరి సత్యనారాయణ చారి భౌతిక గాయాన్ని నివాళులు అర్పించిన విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం అధ్యక్షురాలు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 1)ఖమ్మం జిల్లాకామేపల్లి మండలం సాతాను గూడెం గ్రామంలో వేమూరి సత్యనారాయణ చారి 85 సంవత్సరాలు ఆ విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం అధ్యక్షురాలు గందోజు గోవిందమ్మ రాష్ట్ర నాయకులు తుమ్మోజు రామమూర్తి మరియు ఖమ్మం 59వ డివిజన్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు తాటికొండ వెంకటాచారి, సత్యనారాయణ చారి వారి స్వగృహముకి వెళ్లి నివాళులర్పించి సంతాపం తెలియజేశారు.



## చిన్నారులను ఆశీర్వదించిన మట్టా దయానంద్

తల్లాడ, జూన్ 01 (తెలంగాణ పత్రిక)తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామానికి చెందిన గోగుల రాఘవ - ఉపేంద్ర కుమార్తెలు ఓణిల వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని చి. హేమశ్రీ - చి. శిరీష , కుమారుడి పంచల వేడుకలో చి. ధనుష్ కుమార్ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



## ఆసిఫాబాద్ ఎంఈఓ కు ఘన సన్మానం

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక):ఆసిఫాబాద్ మండల విద్యాధికారి రాథోడ్ సుభాష్ ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన సమావేశంలో మల్టిజోన్ 1లో ఉత్తమ ఎంఈఓ గా ఎంపికై ప్రముఖులచే ప్రశంసలు పొందిన నేపథ్యంలో ఆదివారం టిఎస యూటీఎఫ్ కోమరంభీం ఆసిఫాబాద్



జిల్లా శాఖ .ఆధ్వర్యంలో శాలువా పూలమాలలతో ఎంఈఓ సుభాష్ ను సన్మానించారు ఈ సందర్భంగా ఆసిఫాబాద్ టీఎస్ యుటిఎఫ్ నాయకులు ఎంఈఓ జిల్లాకు చేసిన సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ యూ టీఎఫ్ నాయకులు పాల్గొన్నారు

# వైద్య రంగంలో సరికొత్త చరిత్ర



## బ్రెయిన్ డెడ్ వ్యక్తికి పంది లివర్ మార్పిడి
## చైనా వైద్యుల సర్జరీ సక్సెస్
## అద్భుతంగా పని చేస్తున్న లివర్

వైద్యరంగ చరిత్రలోనే సరికొత్త అధ్యయం లిఖించారు చైనా డాక్టర్లు. లివర్ మార్పిడి ఆపరేషన్‌ను సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసి.. మనిషికి పంది లివర్‌ను అమర్చారు. మరోవిశేషం ఏంటంటే.. మనిషికి అమర్చిన ఆలివర్ ఎంతో బాగా పనిచేస్తోంది. పంది లివర్‌ను మనిషికి పెట్టడం అనేది ప్రపంచంలోనే ఇదే తొలిసారి. గతంలో అమెరికాలో పంది గుండె, కిడ్నీలను మనుషులకు అమర్చారు కానీ, లివర్‌ను మార్పిడి చేయడం ఇదే ఫస్ట్ టైమ్‌ను. ఈ ఘనతను చైనా వైద్యులు సాధించారు.అయితే.. ఈ ప్రయోగాన్ని ఒక బ్రెయిన్ డెడ్ పేషెంట్‌పై చేశారు. అలాగే లివర్‌ను దానం చేసిన పంది సాధారణ పంది కాదు.దానిలో ముందుగానే జన్యుపర ంగా కొన్ని మార్పులు చేశారు. ఆ తర్వాత దాని నుంచి లివర్ తీసి.. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తికి అమర్చారు. పది రోజుల పర్యవేక్షణ తర్వాత ఆ లివర్ బాగానే పనిచేస్తోంది అంటూ వైద్యులు ప్రకటించారు.చైనా లోని ఫోర్త్ మిలిటరీ మెడికల్ యూనివర్సిటీకి చెందిన కై-షాన్ టావో, జావో-జు యాంగ్, జువాన్ జాంగ్, హాంగ్-టావో జాంగ్ నేతృత్వంలోని వైద్యుల బృందం ఈ ఆపరేషన్ చేశారు. "జీన్-మోడిఫైడ్ పిగ్-టు-హ్యూమన్ లివర్ జెనోట్రాన్స్ప్లాంటేషన్" అనే శీర్షికతో ఈ అధ్యయనం నేచర్ జర్నల్‌లో ప్రచురితమైంది. "ఈ అధ్యయనంలో కఠినమైన పర్యవేక్షణలో, మేము ఆరు జన్యువులు సవరించిన పంది నుండి బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తికి కాలేయాన్ని జెనోట్రాన్స్ప్లాంట్ చేశాం" అని వైద్యులు ఆ జర్నల్‌లో పేర్కొన్నారు. అయితే ఈ శస్త్రచికిత్స అధికారికంగా మార్చి 10, 2024న జరిగింది. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి కుటుంబ సభ్యుల అంగీకారం తో వైద్యులు ఈ ఆపరేషన్ చేపట్టారు. ఆపరేషన్ పూర్తి అయిన తర్వాత ఓపది రోజుల పాటు మనిషిలో ఆ లివర్ ఎలా పనిచేస్తోం ది,రక్తం ప్రవాహం,పిత్త ఉత్పత్తి, రోగనిరోధక ప్రతిస్పందన, ఇతర కీలక విధులను పర్యవేక్షించారు. కొన్ని సార్లు మనిషిశరీరం ఇలాం టి ఇతర జీవాల అవయవాలను తిరస్కరించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం పంది లివర్ అద్భుతంగా పనిచేస్తో ందని, పది రోజులు పర్యవేక్షణ తర్వాత వైద్యులు ధృవీకరించారు. అలాగే కీలకమైన ప్రోటీన్ అల్బుమిన్‌ను ఉత్పత్తి చేసిందని జియాన్ వైద్యులు వెల్లడించారు. ఈ ప్రయోగం ఎన్నో ఆశలు రేపుతోంది. వ్యాప్తంగా కాలేయ సమస్యతో బాధపడుతున్న వారికి ఇదిభారీ ఊరటను ఇచ్చే అంశమని వైద్యులు అంటున్నారు. లివర్ మార్పిడి ఆపరేషన్ కోసం ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది ఎదురుచూస్తు న్నారని,కానీ, వారికి దాతలు దొరకడం లేదని, ఒక వేళఈ ప్రయో గం పూర్తి స్థాయిలో సక్సెస్ అయితే.. భవిష్యత్తులో జన్యుపరంగా కొన్ని మార్పులు చేసిన పంది లివర్‌ను మనుషులకు అమర్చే అవకాశం ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు.

# జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు అర్హత సాధించిన కోరుట్ల మరియు మెట్పల్లికి చెందిన మాస్టర్ తైక్వాండో క్లబ్ ప్లేయర్స్..




**తెలంగాణ దినపత్రిక ప్రతినిధి :**
శనివారము మరియు ఆదివారం రోజున మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ పట్టణంలోనీ ఆర్యవైశ్య భవన్లో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో కోరుట్ల మరియు మెట్పల్లి పట్టణాలకి చెందిన మాస్టర్ తైక్వాండో క్లబ్ ప్లేయర్స్ 15 మంది పాల్గొని వరుసగా రెండు గోల్డ్ మెడల్, ఒక సిల్వర్ మెడల్ ,నాలుగు బ్రాంజ్ మెడల్ ,తొమ్మిది పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ సాధించడం జరిగింది.
ఈ సర్టిఫికెట్స్ ని మరియు మెడల్స్ ని తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మాస్టర్ కురువ శ్రీహరి చేతుల మీదుగా ప్లేయర్స్ స్వీకరించడం జరిగినదని మాస్టర్ తైక్వాం డో క్లబ్ వ్యవస్థాపకులు మరియు నేషనల్ కోచ్ అయినటు వంటి నావనంది రమేష్ ఈ సందర్భంగా తెలిపారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ ముఠా శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియే షన్ ట్రెజరర్ గాందే సంతోష్ కుమార్, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ కోల ల గంగారావు ,మాస్టర్లు రాజేందర్ , సతీష్,సంతోష్ ,గజం దీక్షిత లు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్టులలో కాఫీ, సమోసా ఏటీఎంలు



విమాన ప్రయాణీకులకు మోడీ సర్కార్ భారీ కానుక ఇవ్వనుంది. ఎయిర్‌పోర్టులో విమాన ప్రయాణికులకు తక్కువ ధరకే ఆహారం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయనుంది. ప్రయాణికుల బడ్జెట్‌కు తగ్గట్టుగాస్నాక్స్,టీ, కాఫీ, నీరు విమానాశ్రయంలో అందుబా టులో ఉంటాయి. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వర్గాల నుండి అందిన సమాచారం ప్రకారం.. విమానాశ్రయంలో 'కియోస్క్'లను ప్రారంభించేందుకు మోదీ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఇప్పుడు ప్రయాణికులు దేశంలోని విమానాశ్రయాల్లో టీ, సమోసా, అల్పాహారం, ఇతర ఆహార పదార్థాలను తక్కవ ధరలకు పొందగలుగుతారు. విమా నాశ్రయాలలో ఆహారం,పానీయాల ధరలు సాధారణంగా చాలా ఎక్కువ గా ఉంటాయి.. అయితే ప్రభుత్వం ఇప్పుడు దానిని అందుబాటు లోకి తీసుకురావడానికి కొత్త పథకాన్ని రూపొందించింది. ఈ పథకం కింద ప్రయాణీకులకు 60-70 శాతం తక్కువ ధరలకు ఆహారం, పానీయాలు లభిస్తాయి. దీని లక్ష్యం ప్రయాణీకులకు ఖరీదైన ఆహారం నుండి ఉపశమనం కలిగించడమని ప్రభుత్వ ప్రతినిధులు చెబుతున్నారు. ఎకానమీ జోన్ పరిధిలోని విమానాశ్రయాలలో తక్కువ రేట్లకు టీ, నీరు, అల్పాహారం, సమోసా, ఇతర ఆహార పదార్థాలను పొందుతారు. ఉదాహరణకు, ప్రస్తుతం విమానాశ్రయాల్లో టీ ధర రూ. 125 నుంచి రూ. 200 వరకుఉండగా, ఎకానమీ జోన్‌లో అదే టీ రూ. 50 నుంచి 60కి మాత్రమే అందుబాటులో ఉంటుంది. అదేవిధంగా సమోసాలు, బిస్కెట్లు, ఇతర చిరుతిళ్లు కూడా 60-70శాతం తక్కువ ధరకే లభిస్తాయి. ఈ పథకం కింద విమానాశ్రయంలో కౌంటర్ సిస్టమ్ ఉ ంటుంది. ఇక్కడ ప్రయాణికులు తమకు ఇష్టమైన వస్తువులను స్వయంగాఎంచుకోవచ్చు. అయితే, విమానాశ్రయంలో సీటింగ్ ఏర్పాటు ఉండదు, అంటే ప్రయాణీకులు ఇక్కడ నుండి కొనుగోలు చేసిన వస్తువులను ప్యాక్ చేసి "ఆన్ ది గో" తీసుకోవచ్చు.

# బెదిరింపులను ఉపేక్షిస్తే ప్రమాదమే..!

గుర్తు తెలియని ఆగంతకుల నుండి మన విమా నాలకు ఒక్కసారిగా బాంబులున్నాయని బెదిరింపుకాల్స్ అదేపనిగా వస్తూ ఉండటంతో ప్రయా ణికులూ,వారి బంధుమిత్రులు, విమానయాన సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ బెదిరింపు కాల్స్‌నుఫేక్ కాల్స్‌గా భావించి నిర్లక్ష్యమూ చేయలేం అదే విధంగా పట్టించుకోకుండా ఉండలేం. ఇది ప్రయాణికు లభద్రతకూ,ప్రాణాలకు సంబంధించినది. ఇలా మన విమాన వ్యవస్థల కు సవాల్ విసురుతున్న శక్తులను మన పోలీసులు పసిగట్టి త్వరగా వారి ఆచూకీ కనుక్కోవాలి. ఇవి కేవలం ఆకతాయి చేష్టలుగా కనిపిం చడం లేదు. మన ప్రభుత్వాన్ని అస్థిరపరిచే, చికాకు పరిచే దుశ్చర్యలే.
ఈ దుండగులు స్వదేశీయులైనా, విదేశీయులైనా ఈ విషయం లో ఉపేక్ష కూడదు. ఈ సవాల్ మన పాలనా యంత్రాంగం చురుకుతనానికి, రక్షణ సిబ్బంది సామర్థ్యానికి అగ్ని పరీక్షగా భావించాలి. ఒకటి రెండు బెదిరింపు కాల్స్ కావు... వందలాదిగా ఫేక్ బెదిరింపు కాల్స్ రావటం అందర్నీ కలవరపాటుకు గురి చేస్తోంది. పౌర విమానయానరంగం ఇప్పటికే వణికిపోతుండగా, ఒక్కరోజే యాభై బెదిరింపు కాల్స్ రావడం తో పరిస్థితి మరింత తీవ్రమైంది. బాంబు బెదిరింపు కాల్స్ చేసినవారిని వదిలేది లేదని, వారికి జీవిత ఖైదు విధించేలా కఠిన చట్టాలు చేస్తామని, మన ప్రభుత్వం తరపున కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు గట్టిగా చెప్పారు. ఒకపక్కన మన పోలీసులు కేసులు బుక్ చేస్తున్నా వారు బెదరడం లేదు. అంటే, బహుశా వారు శిక్షణ పొందిన తీవ్రవాదులై ఉంటారు. ఏది ఏమైనా వారి బెదిరింపులను తేలికగా తీ సుకోలేం.







శ్రీకాకుళం జిల్లా పాతపట్నానికి చెందిన రామారావు అనే వ్యక్తిని హనీ ట్రాప్ చేసి, నగదు దోచేసిన ఘటనలో ఐదుగురిని భీమిలి పోలీసులు అరెస్ట్ చేశారు. అమ్మాయిలపేరుతో వలవేయడం, బెదిరిం పులకు పాల్పడడం, దాడి చేయడం హనీ ట్రాప్ కేసుల్లో ఇరికించడం వీరి అసలు లక్ష్యం. కొన్ని రోజుల క్రితమే వైజాగ్‌లో హనీ ట్రాప్ కేసులో పలువురిని అరెస్ట్ చేశారు. ఇటీవల శ్రీకాకుళం జిల్లాకు చెందిన బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు తాజాగా నిందితుల ను అరెస్ట్ చేశారు. ఈమధ్య కాలంలో హనీ ట్రాప్ కేసులు మళ్లీ వె లుగు లోకి వస్తున్నాయి. మొదట ఓమహిళతో ఫోన్ చేయించి.. మాయ మాటలు చెప్పి తమ వైపుకు తిప్పుకుంటారు. ఆ తర్వాత తమను ఓ చోటుకి రమ్మని, వారిపై దాడి చేసి,ఉన్నదంతా కాజేస్తారు. అదే తరహాలో శ్రీకాకుళం జిల్లాలోనూ ఈ మధ్య ఓ కేసు బయటపడింది.

**తీయటి మాటలతో వివాహిత వల..:** కంచరపాలేనికి చెందినఓ వివాహిత, సురేశ్, చక్రధర్, వెంకటేశ్,విజయనగరానికి చెందిన లక్ష్మణ్‌తో పాటుమరో ఇద్దరు కలిసి ఓ ముఠాగా ఏర్పడి హనీ ట్రాప్ చేయడం ఆరంభించారు. అలాపక్కా ప్లాన్ చేసి పాతపట్నానికి చెందిన రామారావును లక్ష్యంగా చేసుకున్నారు.
అలా జనవరి 18వతేదీన ఆ యువతి రామారావుకు ఫోన్ చేసి, ఆకట్టుకునే మాటలతో తనవైపుకు తిప్పుకుంది. తాను జనవరి 19వ తేదీన విశాఖకు వస్తానని, ఆ రోజు ఇద్దరం కలుసుకుందామని చెప్పడంతో..అప్పటికే ఆమె మాయ మాటలు నమ్మి మత్తులో ఉ న్న రామారావు ఓకే చెప్పేశాడు.

**అమ్మాయి పిలిచిందని వెళ్తే..:** చెప్పినట్టుగానే ఆ యువతి ఆ రోజు రామారావుకు ఫోన్ చేసింది. అప్పుడే తన కుమార్తెను బోయిపాలెం వద్ద హాస్టల్‌లో దింపేసి వెళ్లిపోతున్న రామారావు.. యువతి చెప్పిన తగరపువలస సమీపంలోనిసంగివలస మూడుగుళ్ల అమ్మవారి ఆల యం వద్దకు వెళ్లాడు.అంతలోనే అక్కడికి వచ్చిన నలుగురు వ్యక్తులు అతన్ని కిడ్నాప్ చేసి దాకమర్రిలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి దాదాపు 50వేలు, ఏటీఎం కార్డులు లాక్కున్నారు.
ఆతర్వాత రోజువారు అతని బ్యాంకు ఖాతా నుంచి 7వేలు కాజేశారు. దీంతోతన నగదు మాయంపై బాధితుడైన రామారావు భీమిలి పో లీసులకు ఫిర్యాదు చేశాడు. తనకు జరిగిన విషయాన్ని మొత్తం తెలియజేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేపట్టారు. అలాఈకేసులో పోలీసులు ఎట్టకేలకు అయిదుగురిని అరెస్టు చేశారు. ఈ కేసులో నిందిలైన మరో ఇద్దరి కోసం గాలిస్తున్నట్టు సమాచారం. అయితే ఇంతకీ ఆయువతి ఇప్పటివరకు ఎంత మందిని మోసం చేసింది అన్నపలు విషయాలపై త్వరలోనే క్లారిటీ రానుంది.



# అంతరిక్షంలోకి చైనా మహిళా వ్యోమగామిని

చైనాతమ దేశం తరపున ఓమహిళా వ్యోమగామిని తొలిసారి అంత రిక్షంలోకి పంపింది. తాజాగా గన్స్‌ప్రావిన్స్‌లోని జియూక్వియాన్ స్పేస్ సెంటర్‌నుంచి షెంఝూ-19 మిషిన్‌లోభాగంగా నేడు ముగ్గురు యువ వ్యోమగాములను అంతరిక్ష కేంద్రం తియాంగాంగ్‌కు తరలించింది. ఇందుకోసం లాంగ్‌మార్చ్-2ఎఫ్ అనే భారీరాకెట్‌ను వాడారు.
వ్యోమ గాముల్లో 34ఏళ్ల మహిళా స్పేస్ ఫ్లైట్ ఇంజినీర్ వాంగ్ హవూజె కూడా ఉన్నారు. దాదాపు ఆరు గంటల పాటు ప్రయాణించిన వారు స్పేస్ స్టేషన్‌కు చేరుకొన్నారు. వీరు ప్రయాణించిన స్పేస్‌షిప్ అంతరిక్ష కేంద్రం కోర్‌మాడ్యూల్ తియాన్హేతో అనుసంధా నమైంది. ఈ ముగ్గురు వ్యోమగాములు ఆరు నెలలపాటు అక్కడే ఉండి వివిధ ప్రయోగాలను, స్పేస్‌వాక్‌ను నిర్వహిస్తారు. దీనినుంచి వచ్చిన అనుభవంతో 2030 నాటికి చంద్రుడి పైకి యాత్రను చేపడ తారు.

# వడ్డీరేట్లు తగ్గితేనే వృద్ధి..!

ముంబై, : వచ్చే నెలలో జరిగే ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రెపోరేటును పావు శాతమైనా (25బేసిస్ పాయింట్లు) తగ్గించాల్సిన అవసరం ఉన్నదని డ్యూషే బ్యాంక్ విశ్లేషకులు చెప్తున్నారు. వడ్డీరేట్ల కోతల్ని ఆలస్యం చేసినకొద్దీ దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టమేనని వారు అభిప్రాయపడ్డారు.
ఈ క్రమంలోనే ఇప్పటికైనా రెపోరేటును తగ్గించకపోతే మున్ముందు జీడీపీ వృద్ధిరేటును మరింతగా త్యాగం చేసినట్టవుతుందని వ్యాఖ్యానిం చడం గమనార్హం. 'రాబోయే ఫిబ్రవరి, ఏప్రిల్ ద్రవ్యసమీక్షల్లో రెపోరేటును 0. 25 శాతం చొప్పున ఆర్బీఐ తగ్గిస్తుందని మేము భావిస్తున్నాం. ఈ ఏడాది ప్రథమార్ధంలో రెపోరేటు 6 శాతానికి దిగొస్తుందని ఆశిస్తున్నాం' అన్నారు. వడ్డీరేట్ల కోతలు ప్రభావం చూపాలంటే భారత్‌లో 9 నెలలు పడుతుందని, ఫిబ్రవరి సమీక్షలో కోతలకు శ్రీకారం చుడితే ఆర్బీఐ సరైన నిర్ణయం తీసుకున్నట్టవుతుందని పేర్కొన్నారు.

**దాదాపు రెండేండ్లుగా..:** 'గత ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృ త్వంలో వరుసగా గడిచిన 11ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లు ఎక్కడి వక్కడే ఉన్నాయి. దీంతో దేశ జీడీపీ వృద్ధిరేటు చాలాచాలా క్షీణించిం ది. దీంతో ఇప్పుడు కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా నాయకత్వంలో జ




రిగే తొలి ద్రవ్యసమీక్షలోనైనా వడ్డీరేట్లు తగ్గుతాయని అంతా ఎదురు చూస్తున్నారు' అని డ్యూషే బ్యాంక్ అనలిస్టులు చెప్పారు. రెండేండ్లపాటు వడ్డీరేట్లనుయథాతథంగానే ఉంచడం చిన్న విషయమేమీ కాదని తాజా నివేదికలో వ్యాఖ్యానించారు. కాబట్టి రెపోరేటు అరశాతం (50 బేసిస్ పాయింట్లు) తగ్గడం అవసరమ న్నారు. గత ఏడాది అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ 1 శాతం మేర వడ్డీరేట్లను తగ్గించిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. కాగా, గత నెల డిసెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 5. 22 శాతానికి తగ్గింది. అంతకుముందు నెలలో ఇది 5. 48 శాతంగా ఉ న్నది. ఇక ఈ ఏడాది జనవరి-జూన్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం గణాంకాలు ఇంకా తగ్గి 4. 30 శాతానికి రావచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి.

**రూపీ పతనం దెబ్బ:** ఆర్బీఐవడ్డీరేట్లను తగ్గించడానికి రూపాయి క్షీణత ఇప్పుడు ప్రధాన అడ్డంకిగా మారుతున్నది. సోమవారం దాదాపు రెండేం డ్లలో ఎన్నడూలేనంతగా దేశీయ కరెన్సీ పతనమైన విషయం తెలిసిందే. డాలర్‌తో పోల్చితే రూపీ మారకం విలువ ఏకంగా ఆ ఒక్కరోజే 66 పైసలు పడిపోయి 86. 70 వద్ద స్థిరపడింది. ఈ క్రమంలో దిగజారుతున్న రూపాయి విలువ.. దిగుమతుల్ని భారం చేసి దేశంలో ద్రవ్యోల్బణాన్ని ఎగదోసే ప్రమాదం కనిపిస్తున్నది. ఇదే జరిగితే ఆర్బీఐ వడ్డీరేట్ల కోతలకు బ్రేకులు పడ్డట్లేనంటున్నారు. ఇక గత ఏడాది సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధిరేటు 5. 4శాతానికి పరిమితమైంది. ఇ ది దాదాపు రెండేండ్లలో కనిష్ఠ స్థాయి. మొత్తానికి ఆర్బీఐ ద్రవ్యసమీక్షలో ఎలాంటి నిర్ణయం ఉంటుందన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. ముఖ్యంగాఆటో,రియల్టీ, బ్యాంకింగ్ రంగాల వృద్ధి వడ్డీరేట్లపైనే ఉ ండటంతో ఆయా రంగాల నుంచి వడ్డీతగ్గింపుల డిమా ండ్ జోరుగా వినిపిస్తున్నది. 2023లో చివరిసారిగా రెపోరేటును ఆర్బీఐ 6. 50 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. అప్పట్నుంచి ద్రవ్యోల్బణం అదుపు పేరుతో దాన్ని అక్కడే ఉంచింది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143